స్వరచింతామణి

లేక

స్వరశాస్త్రము.

శ్వేతుకేతు ప్రణీతము

(ఆంధ్రతాత్పర్యసహితము)

ప్రకాశకులు

కొండపల్లి వీరవెంకయ్య అండ్ సన్సు

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో

రాజమంద్రి

[వెల రు 1—8—0

కాపీరైటు]

సాముద్రిక రత్నాకరము

గ్రంథకర్త: పోలాబత్తుల సూర్యనారాయణగారు

సోదరా! లోకంలో ప్రతిజీవికి తన భావిజీవితంలోని కష్టసుఖాలు, ఉచ్ఛనీచాలు, మానావమానాలు, భాగ్యాభాగ్యాలు తెలుసుకోవాలనే ఉంటుంది. అంతేగాక ధనయోగ ముందా, లేదా? లాటరీవేస్తే వస్తుందా, రాదా? మంచి అందగత్తెయైన అర్థాంగి దొరుకుతుందా, దొరకదా? నేను నిరుపేదజీవితం గడుపుతానా? నాది పూర్ణాయువా? అర్థాయువా? సంతానం కలుగుతుందా? కలుగదా? అనే ఆందోళన, ఆదుర్దా ఉండటం నైజమంటావా? కాదంటావా? ఊ! అంటావేమిటి? [illegible]. ఎవరిదాకానో ఎందుకు నామట్టుకు నాకే ఉందని అనుకుంటున్నావా? అయితే నా సలహా విను.

కలియుగమహాత్మ్యమో యేమోకాని, చెట్టుక్రింద సాముద్రికం. నల్లమందుకొట్టుప్రక్కన సాముద్రికం. ఏటిఒడ్డున సాముద్రికం. రైలుస్టేషనులో సాముద్రికం. కల్లుకొట్టుదగ్గర సాముద్రికం. తెల్లకాగితాలబొత్తులు చూసి, పత్రికల్లో [illegible] చూసి, కళ్ళద్దాలు చూసి, [illegible] చూసి, మోసపోకు. ముఖ్యముంది. [illegible]ముంది. నీయుంగరంలి నీవే నీ చేతిరేఖలు చూచుకొని సుఖజీవనం గడపాలనుంటే ముద్దులుమూటల్లాంటి మూడు వెండి బిళ్ళలు విసిరి [illegible] వారంరోజుల్లో పోస్టుబట్వాడు మొదలైన [illegible] సుమారు 90 పేజీలు ప్రకరణాంకములలో 305 చిత్ర[illegible] [illegible] మనోహరమైన [illegible] పాదాలదగ్గిర వాలుతుంది. [illegible] చూడు.

వెల రు 3—0—0

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో, రాజమండ్రి.

స్వర చింతామణి

లేక

స్వర శాస్త్రము

శ్వేతకేతుప్రణీతము

(ఆంధ్ర తాత్పర్య సహితము)

వ్యాఖ్యాత:

యస్. యన్. శాస్త్రిగారు

పబ్లిషర్సు:

కొండపల్లి వీరవెంకయ్య అండ్ సన్సు

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో

రాజమండ్రి

1955

[కాపీరైటు రిజిష్టర్డు]

[వెల 1—8—0]

మొదటి కూర్పు : 1000 ప్రతులు.

రాజమహేంద్రవరమున
శ్రీ కొండపల్లి ముద్రాశాలయందు
ముద్రింపఁబడియె.

విషయ సూచిక

ప్రథమాధ్యాయము
శరీరజ్ఞానము
ద్వితీయాధ్యాయము
పిండోత్పత్తి విధానము
నరులక్షణము
తృతీయాధ్యాయము
స్వరోత్పత్తిక్రమము
చతుర్థాధ్యాయము
కాలప్రమాణము
పంచమాధ్యాయము
నాడీశుద్ధి - అజపాలక్షణము
షష్ఠాధ్యాయము
స్వరకర్మము
సప్తమాధ్యాయము
స్వరాకస్మిక లక్షణము
అష్టమాధ్యాయము
వారస్వరము
స్వరశూల
వారశూల
కాలరాహువు
కాలరేఖ
తిథిశూల
నక్షత్రశూల
లగ్నశూల
నవమాధ్యాయము
పక్షమాసఫలము
సంవత్సరఫలములు
స్వరవిభేదఫలములు
తిథిఫలము
నక్షత్రఫలము
దశమాధ్యాయము
తత్త్వజ్ఞానము
తత్త్వవిభేదము
ఏకాదశాధ్యాయము
యోగస్వరములు
మూత్రధారాపతన ఫలములు
పురీషపతనఫలములు
ద్వాదశాధ్యాయము
ధాతుమూలజీవిత చింత
త్రయోదశాధ్యాయము
జలక్రీడ
అభిషేకము
చతుర్దశాధ్యాయము
భోజనము
పంచదశాధ్యాయము
తాంబూలము
షోడశాధ్యాయము
సంభోగము
స్త్రీపురుషలక్షణములు
సప్తదశాధ్యాయము
గర్భము
అష్టాదశాధ్యాయము
శివనాడి
ఏకోనవింశాధ్యాయము
యుద్ధము

ద్వంద్వయుద్ధము
సంక్రాంతి
ముష్టియుద్ధము
ద్యూతము
వింశాధ్యాయము
వర్షము
సస్యోత్పత్తిక్రమము
ఏకవింశాధ్యాయము
అర్ఘవృద్ధి
ద్వావింశాధ్యాయము
వేట
త్రయోవింశాధ్యాయము
కాలము
చతుర్వింశాధ్యాయము
స్వప్నఫలములు
పంచవింశాధ్యాయము
దుశ్శకునములు
శుభశకునములు
పిల్లిశకునము
కాకిశకునము
కుక్కశకునము
శారీరము
శుద్ధశుక్రార్తవము
దుష్టశుక్రార్తవము
దుష్టశుక్రచికిత్స
దుష్టార్తవచికిత్స
స్త్రీపురుషోద్భవప్రకారము
పురుషుని మనుగడ
దుష్టురాలగు స్త్రీ
పతివ్రత
స్త్రీయొక్క మనుగడ
రజస్వలాలక్షణము
ఋతుమతిధర్మములు
గర్భాధానము
గర్భిణీస్త్రీలక్షణములు
గర్భిణి యుండవలసినవిధము
గర్భిణికి మనస్సంతుష్టి ముఖ్యము
స్త్రీపుంస నపుంసక యమళ గర్భ లక్షణము
గర్భిణీస్త్రీ యాహారము
గర్భస్రావము - చికిత్స
శిశువును పెంచువిధము
దాదిలక్షణము
పరిశుద్ధస్తన్యము
బాలరోగమును తెలిసికొనుట
బాలుర ఔషధప్రమాణము
బాలుర ఔషధములు
వశ్యయోగములు
పురుష సాముద్రికము
స్త్రీసాముద్రికము

శ్రీ

శ్రీరామా

స్వర చింతామణి

ప్రథమోఽధ్యాయః

సర్వేశం సర్వగం సర్వం సర్వభూత హృదిస్థితమ్ ।
సర్వం కార్యకరం నత్వా సర్వజ్ఞానముదీర్యతే ।
ఉమాయై యచ్ఛివేనోక్తం యోగినా శ్వేతకేతునా॥ 1

తా. సర్వేశ్వరుఁడు, సర్వవ్యాపకుఁడు, సర్వాంతర్యామి, సర్వకార్యకరుఁడు, నగు భగవంతునకు వందన మాచరించి, పరమశివుఁడు పార్వతీదేవికి చెప్పిన సర్వజ్ఞానమును, శ్వేతకేతు వను పేరఁ బరగుచున్న నేను చెప్పుచున్నాఁడను.

(విశేషాంశములు :— సర్వజ్ఞాన మనఁగా సర్వవిషయములకు సంబంధించిన జ్ఞానము; స్వరచింతామణి యనఁబడు నీగ్రంథము, ఉమామహేశ్వర సంవాదములోనిది. దీనిని ఉమాదేవికి శంకరుఁడు వచించి యున్నాఁడు. ఈ గ్రంథమునకు "శ్వేతకేతు" వను నతఁడు కర్త. తన కృతి నిర్విఘ్నముగను, మంగళప్రదముగను సాగుట కతఁడు గ్రంథాదిని భగవంతుని స్తుతించు చున్నాఁడు)

శ్లో. యస్మాదుత్పద్యతే విశ్వం పునర్యస్మిన్ విలీయతే ।
తమహం శాశ్వతం వందే సమీరణపదానుగమ్॥ 2

తా. ప్రపంచ మెవరివలన నుత్పత్తి నొందెను, ఎవరివలన లయమును చున్నదో, ఎవఁడు శాశ్వతుఁడో, ఎవఁడు వాయుమార్గసంచారుఁడో, అట్టివానికి ప్రణమిల్లుచున్నాను.

శ్లో. అవ్యక్త మవ్యయం శాంతం నితాంతం యోగినాం ప్రియం।
సర్వానంద స్వరూపంచ తద్వందే బ్రహ్మసర్వగమ్॥ 3

తా. వ్యక్తముగానివాఁడును, అవ్యయుఁడును, (నాశనము లేనివాఁడును, శాంతుఁడును, అంతము లేనివాఁడును, యోగిజనులకుఁ బ్రియుఁడును, సాధ్యవాఁడును, ఆనంద మయస్వరూపుఁడును, అను పరబ్రహ్మస్వరూపునకు మ్రొక్కెదను.

శ్లో. ప్రథమం దేవదేవేశం లోకనాథం జగత్పతిమ్।
సర్వజ్ఞేశం నమస్కృత్వా దేవీ వచనమబ్రవీత్॥ 4

తా. సృష్టికర్తయు, దేవతలకు దేవుఁడును, పదునాల్గు లోకములకుఁ బ్రభుండును, సర్వజ్ఞుఁడును నగు శంకరునకు నమస్కరించి పార్వతి యిట్లనెను.

శ్లో. కరణస్య సవారస్య కాలస్య గుళికస్యచ।
ఆకారం పాత విధృతి హోరాణాం చ విశేషతః॥ 5

శ్లో. యంత్రమంత్ర గ్రహైశ్చైవ సర్వైర్దైవబలం వినా
సర్వసిద్ధికరం జ్ఞానం కథయస్వ మమప్రభో॥ 6

తా. ఓ ప్రభూ! కరణ మనఁగా నేమి? వార మన నేమి? కాల మన నేమి? గుళికకాలము, వైధృతి, వ్యతీపాతము, హోరలు—వీని గురించి నా కెఱింగింపుఁడు. యంత్రములు, తంత్రములు, గ్రహములు, అదృష్టము— అను వీని సహాయము పొందకయే, కార్యసాఫల్యమును గాంచు జ్ఞానమును బోధింపుఁడు.

శ్లో. సాధుసాధు మహాభాగే సర్వజ్ఞే చారుభాషిణి!
అతస్త్వాం కథయిష్యామి హే పార్వతి తవ ప్రియం। 7

తా. ఓ పార్వతీ! చక్కని సంగతి నడిగితివి. మహాపవిత్రవతవు, సమస్తవిషయములు తెలిసినదానవు, ఇంపుగ మాటలాడుదానవు నగుటచేత నీకుఁ బ్రియమైయున్న విషయము నెఱింగింతును.

శ్లో. చింతామణీతి విఖ్యాతం చింతితం భువనత్రయం।
యస్యవిజ్ఞానమాత్రేణ కిం తపేచ్ఛసురాసురైః॥ 8

తా. "చింతామణి" యనునది ముల్లోకములయందును ప్రసిద్ధికెక్కినది. దానివలననే సమస్త విషయము తెలియఁబడుచున్నవి. దాని నెఱింగిన వాఁడు దేవతలకు గాని, రాక్షసులకు గాని లొంగఁడు.

శ్లో. సవారకరణ హోరా సకాల గుళికస్యచ।
పాతస్య విధృతే జ్ఞానం యేన సంబుధ్యతే స్వతః॥ 9

తా. వారము, కరణము, హోర, కాలము, గుళికకాలము— అను వీనికి సంబంధించిన జ్ఞానము చింతామణివలన గలుగును. ఆ చింతామణిని గురించి నీ కెఱింగింతును.

శ్లో. యంత్రమంత్ర సమృద్ధిశ్చ గ్రహాంశకలయస్తథా।
భిద్యతే రిపుసంఘాతే స్వస్వరేణ యథా సుఖమ్॥ 10

తా. యంత్రములు, మంత్రములు, గ్రహమార్గములు, వీనికి ప్రతికూలఫలములు నున్నగునవి స్వరజ్ఞానమువలననే సుభిక్షముగఁ జెలియుచుండి యున్నవి.

శ్లో. స్వరే భవే ద్వేదశాస్త్రం స్వరే గాంధర్వ ముత్తమమ్।
స్వరే చ వర్తతే లోక స్స్వరం మాత్మానురూపకమ్॥ 11

తా. వేదములు, శాస్త్రములు, గాంధర్వకళ, పదునాల్గు భువనములుకూడ స్వరమువలన పుట్టినవి. స్వరమాత్మస్వరూపము నెఱిఁగించుచున్నవి.

శ్లో. ప్రశంసనంచ ప్రథమే వింశోత్పత్తి ర్ద్వితీయకే।
తృతీయేతు స్వరోత్పత్తిం రధ్యాయే కథయిష్యతే॥ 12

తా. ప్రథమాధ్యాయమున ప్రశంసనము, ద్వితీయాధ్యాయమున పిండోత్పత్తి క్రమము, తృతీయాధ్యాయమున స్వరోత్పత్తి క్రమమును, తెలుపఁబడును.

శ్లో. కాలప్రమాణ సంఖ్యాతు చతుర్థే కథయిష్యతే ।
నాడీసంధిః పంచమేతు అజపాలక్షణం తథా ॥ 13

తా. చతుర్థాధ్యాయమున కాలప్రమాణము, పంచమాధ్యాయమున నాడీసంధియు, అజపాలక్షణమును తెలుపఁబడును.

శ్లో. స్వరకర్మస్వరూపంచ షష్ఠే వక్ష్యామహే క్రమాత్ ।
స్వరాకస్మికవిజ్ఞానం సప్తమే వక్ష్యతే స్ఫుటమ్ ॥ 14

తా. షష్ఠాధ్యాయమున స్వరకర్మరూపము, ఏడవ యధ్యాయమున ఆకస్మికస్వరజ్ఞానమును తెలుపఁబడును.

శ్లో. వారస్వరస్య విజ్ఞానం పక్ష స్యాప్యయనస్య చ ।
సంవత్సరస్య విజ్ఞాన మష్టమే నవమే క్రమాత్ ॥ 15

తా. ఎనిమిదితొమ్మిది యధ్యాయములయందు, వారస్వరము, పక్షస్వరము, అయనస్వరము, అనువానికి సంబంధించిన విషయములు తెలుపఁబడును.

శ్లో. తత్త్వ స్వత్వ పరిజ్ఞానం దశమే కథయిష్యతే ।
మూలస్వరస్య విజ్ఞానం వక్ష్యతే రుద్రసంజ్ఞకే ॥ 16

తా. పదియవ యధ్యాయమున వయిదు తత్త్వములను గురించియుఁ బదునొకండవ యధ్యాయమున మూలస్వరూపమును గురించి తెలియింపఁబడును.

శ్లో. ధాతోర్మూలస్య జీవస్య చింతనం ద్వాదశే తథా ।
త్రయోదశే జలక్రీడా అభిషేకస్తు కథ్యతే ॥ 17

తా. పండ్రెండవ యధ్యాయమున ధాతుమూలజీవచింతను గురించియు, పదుమూఁడవ యధ్యాయమున జలక్రీడను గురించియు, అభిషేకమును గురించియుఁ జెప్పఁబడును.

శ్లో. చతుర్దశే భోజనం చ నిర్వ్యేకీకరణం తథా ।
త్రిపంచకేతు తాంబూలం సంభోగం షోడశే తథా ॥ 18

తా. పదునాల్గవ యధ్యాయమున భోజనము, నిర్వ్యేకీకరణము అను వానినిగురించియుఁ బదునైదవయధ్యాయమున తాంబూలమునుగురించియు బదునాఱవ యధ్యాయమున సంభోగమునుగురించియుఁ దెలుపఁబడును.

శ్లో. గర్భజ్ఞానం సప్తదశే తదూర్ధ్వం జీవనాడికా ।
ఏకోనవింశాధ్యాయేతు యుద్ధం ద్యూతంచ కథ్యతే ॥ 19

తా. పదునేడవ యధ్యాయమున గర్భమునుగురించియుఁ, బదునెనిమిదవ యధ్యాయమున గర్భోత్పత్తిభాగమును గురించియు, జీవనాడిని గురించియు, పందొమ్మిదవయధ్యాయమున యుద్ధమునుగురించియు, ద్యూతమును గురించియు తెలుపఁబడును.

శ్లో. వింశాధ్యాయే వక్ష్యతే చ వృష్టిలక్షణ ముత్తమమ్ ।
సస్యోత్పత్తేశ్చ విజ్ఞానం తస్మిన్నేవ ప్రకథ్యతే ॥ 20

తా. ఇరువదియవ యధ్యాయమున వర్షమును గురించియు, సస్యోత్పత్తిక్రమమును గురించియు, తెప్పగా చెప్పఁబడును.

శ్లో. క్రయవిక్రయకం చైవ ఏకవింశేతు కథ్యతే ।
ద్వావింశేతు జలాఖేటో వనాఖేటశ్చ కథ్యతే ॥ 21

తా. ఇరువదియొకటవ యధ్యాయమున క్రయవిక్రయములను గురించియు, ఇరువదిరెండవ యధ్యాయమున జలాఖేటవనాఖేటములను గురించియుఁ జెప్పఁబడును.

శ్లో. త్రయోవింశే పాపయోగం సూర్యచంద్రాది చారకం
చతుర్వింశేతు స్వప్నస్య విజ్ఞానం శాకునం తతః. 22

తా. ఇరువదిమూడవ యధ్యాయమున పాపయోగము సూర్యచంద్రుల అతిచారములు, అనువానిని గురించియు, యిరువదినాల్గవ యధ్యాయమున స్వప్నమును గురించియుఁ దెలుపఁబడెను.

శ్లో. పంచవింశేతు శారీరం వశ్యయోగా స్త్రథైవచ ।
పుంస్త్రీసాముద్రికం చైవ స్వరచింతామణేఃతమ్.
వితత్వాత్ర్పంతుయోవేత్తి సయోగీత్యుచ్యతేబుధైః ॥ 23

తా. ఇరువదియైదవ యధ్యాయమున శరీరవిషయములను, వశ్యయోగములను, స్త్రీపురుష సాముద్రికాంశములను, చెప్పఁబడును. ఈప్రకారము స్వరచింతామణి యిరువదియైదు యధ్యాయములలోఁ జెప్పఁబడును. ఈ స్వరచింతామణి తెలిసినవాఁడే పండితుఁ డగును.

వ. ఇత్యుమామహేశ్వరసంవాదే స్వరచింతామణౌ ప్రశంసనం నామ ప్రథమోఽధ్యాయః. 24

తా. ఇది ఉమామహేశ్వర సంవాద మయిన స్వరచింతామణి యందలి ప్రశంసన మనఁబడు ప్రథమాధ్యాయము.

ద్వితీయోఽధ్యాయః

పిండోత్పత్తిం ప్రవక్ష్యామి స్వరస్యోదయకారణమ్।
స్వరఏకస్త్రిధాచైవ పునస్స్యాత్పంచధాస్ఫుటమ్।
పంచధాపునరేకస్స్యాత్పంచవింశతిరః పునః॥ 1

తా. ఓ పార్వతీ! పిండోత్పత్తిక్రమమును చెప్పుచున్నాను— స్వరోత్పత్తికి పిండోత్పత్తియే హేతువు. స్వరము మూడువిధములుగను, అయిదు విధములుగను ఉండును. మరల నయిదు విధములైన స్వరము ఒక్కటి యగును. ఆ స్వర మొక్కటియే తిరిగి యిరువదియైదు విధములుగ నగును.

శరీరే స్వరసంభూతి స్స్వరో నాడీసమాశ్రయః।
స్వరనాడీ స్వరూపార్థం శరీరం చాత్ర కథ్యతే। 2

తా. శరీరమున స్వరము— స్వరము నాశ్రయించుకొని నాడియు నుండును. స్వరముయొక్కయు నాడియొక్కయు స్వరూపములు తెలియుటకు శరీరమును గురించి చెప్పుచున్నాను.

శరీరం పిండమిత్యుక్తం తతః పిండేన లభ్యతే।
శుక్లశోణిత సమ్మిశ్రం చైతన్యేన వ్యధిష్ఠితమ్। 3

తా. శరీరమే పిండమనంబడుచున్నది. పిండమనంగ శరీర మిదియే యున్నది. శుక్లము, శోణితము, అను వీనితో గూడిన పిండమునకు చైతన్యము గలదు.

దినేదినే తు కలలం పంచాహాదపి బుద్బుదమ్।
దశాహే చోణితం తస్మాన్మాంసపేశీ తు పక్షతః। 4

తా. ప్రతిదినమును శుక్లశోణితము లొకదానితో నొకటి కలసి నాలుగు దినములవఱకుఁ గలియుచుండును. అయిదవదినమున నీటిబుగ్గవలెఁ దయారగును. పదవ దినమున రక్తరూపము ధరించును. పదునైదవదినమున మాంసపుముద్దగా నగును.

వాసరాణాం తు వింశత్యా ఘనమాంసం భవేత్తతః।
దినానాం పంచవింశత్యా తత్సర్వం తులితం భవేత్ । 5

తా. ఆ మాంసపుముద్దయే యిరువది దినములకు తెల్లగా గట్టిపడును, మరి అయిదు దినములు గడచునటికి, మానవాకృతిని వహించును.

పంచధాతాన్వితం మాసే ద్వితీయే మేదసాన్వితమ్ ।
తృతీయే తు సమజ్జాస్థి చతుర్థే చాంగసంభవః ॥ 6

తా. ఆ సాంద్రమావనుకు ధరించిన మాంసపు ముద్దతో మొదటి నెలలో పంచధాతువులను గూడును. రెండవ నెలలో మేదస్సు గూడును. మూడవ నెలలో ఎముకలు, మజ్జయుఁ గూడును. నాల్గవమాసమున దాని కరచరణము లేర్పడును.

పంచమే మాసి కర్ణాక్షి నాసావక్త్రాది రంధ్రభాక్ ।
కంఠరంధ్రో దరోత్పత్తి ర్మాసే షష్ఠే ప్రజాయతే। 7

తా. అయిదవ నెలలో రంధ్రములతో గూడిన చెవులు, కనులు, ముక్కు అనునవియు నారవ నెలలోఁ గంఠరంధ్రము, ఉదరము అనునవియు నేర్పడును.

సప్తమే మాసి సంప్రాప్తే సముత్పన్నోపి జీవతి ।
అల్పాయు రల్పసత్వ శ్చ క్షీణధాతు శ్చ రోగవాన్ ॥ 8

తా. ఏడవ నెలలో శిశువునకు జీవన ముండును. కాని ఆయువు, బలము, సత్త్వము, ధాతువు అనునవి పటిమ లేక అల్పములై యుండును. బిడ్డకు రోగము లుండును.

అష్టమే మాసి సంజాతః కథం గర్భేన జీవతి ।
మాతర్యపి స్వదేహే చ చలనం తస్య జాయతే । 9

తా. ఎనిమిదవ నెలలోఁ బుట్టినచో, శిశువు జీవింపఁజాలదు. మాతా శిశువులిందుఁ బ్రాణము చలించుచుండును గనుక నిరువురిలో నొకరు మరణింతురు.

నవమే మాసి సంజాతే స్మరణం తస్య జాయతే ।
నవమే దశమే వాపి ప్రాణతో గర్భ ముత్సృజేత్ । 10

తా. తొమ్మిదవ నెలలో గర్భమునకు జ్ఞానోత్పత్తి యగును. అపుడు గాని పదియవ నెలలో గాని, శిశువు ప్రాణముతో నుదయించును.

షోడశ త్వర్ని శాః స్త్రీణాం తస్మి న్యుగ్మాసు సంవిశేత్ ।
యుగ్మాసుపుత్రా జాయంతే స్త్రియోఽయుగ్మాసు రాత్రిషు

తా. స్త్రీలకు ఋతుదినము మొదలుకొని పదియారు దినములవరకు కళలు హెచ్చుచుండును. అప్పట్లో ఏర్పడిన గర్భము, ఫలవంతమగుచుండును. కావున సరిసంఖ్యగల దినములలో స్త్రీతో సంభోగించినయెడల నామెకు గర్భమేర్పడినచో మగబిడ్డ కలుగును. బేసిసంఖ్యగల దినములలో స్త్రీతో సంభోగించినయెడల నామెకు గర్భ మేర్పడినచో నాడుబిడ్డ కలుగును.

తస్మా ద్యుగ్మాసు పుత్రార్థీ సంవిశే దార్తవే స్త్రియమ్ ।
స్త్రియశ్శుక్లాధికా న్నారీ పుంసశ్శుక్లాధికా త్పుమాన్ ।

తా. కనుకఁ బుత్రసంతానమును గోరువారు ఋతుస్నానానంతరము స్త్రీతో సరిసంఖ్యగల దినములలో భోగింపవలయును. స్త్రీయొక్క శుక్లము పురుషునిశుక్లముకంటె నెక్కువున్నచో నాడుబిడ్డయే పుట్టును; స్త్రీయొక్క శుక్లముకంటెఁ బురుషునిశుక్ల మెక్కువున్నపుడు మగబిడ్డ కలుగును.

చతుర్థరాత్రౌ పుత్రస్తు అల్పాయు ర్ధనవర్జితః ।
పంచమ్యాం పుత్రిణీ నారీ షష్ఠ్యాం పుత్రస్తు మధ్యమః

తా. ఋతుమతియైన స్త్రీతో నాల్గవదినమునఁ గూడినయెడల గర్భ మేర్పడిన నల్పకాలము జీవించువాఁడును, నిర్ధనుఁడును నగు పుత్రుఁ డుదయించును. అయిదవదినమున గూడినయెడల గర్భ మేర్పడినఁ గూతురు కలుగును. ఆమె పుత్రసంతానవతి కాఁగలదు. ఆఱవనాటి రాత్రి గూడిన యెడల గర్భ మేర్పడిన మధ్యముఁడగు కుమారుఁడు జనించును.

సప్తమ్యాం పుత్రిణీ నారీ అష్టమ్యాం శ్రీయుతః పుమాన్ ।
పతివ్రతా చ నవమే దశమే శ్రేష్ఠపుత్రికః ॥ 14

తా. ఏడవనాఁటిదినమున నట్టి స్త్రీతోఁ గలియఁగా గర్భమేర్పడిన బుత్రవతియగు కూఁతురు జనించును. ఎనిమిదవదినమునందైనచో శ్రీమంతుఁడగు పుత్రుఁడు కలుగును. తొమ్మిదవ దినమునందైన మహాభాగ్యయగు పుత్రిక ఉద్భవించును. పదవ దినమునందైన సత్పుత్రుఁడు సుగుణసంపన్నుఁడగు కొడుకు పుట్టును.

ఏకాదశ్యా మధర్మస్త్రీ ద్వాదశ్యాం పురుషోత్తమః ।
త్రయోదశ్యాం దుష్టచారీ వర్ణసంకర కారిణీ ॥ 15

తా. పదునొకండవదినమున నట్టి స్త్రీతోఁ గూడఁగా, గర్భమేర్పడిన అవినీతిపరురాలయిన కొమరితె కలుగును. పండ్రెండవదినమునందైన సత్తమ పుత్రోదయ మగును. పదుమూఁడవదినమునందైన దుష్టవర్తనము గలదియుఁ గులమును పాడుచేయునదియు నగు కూఁతురు కలుగును.

ధర్మధ్వజః కృతజ్ఞ శ్చ ఆత్మవేదీ దృఢవ్రతః ।
జాయతే తు చతుర్దశ్యాం గుణౌఘైర్జగతః పతిః ॥ 16

తా. పదునాల్గవదినమున నట్టి స్త్రీతోఁ గూడఁగా, గర్భమేర్పడిన ధర్మమాచరించువాఁడును, చేసిన మేలు మరువనివాఁడును, ఆత్మజ్ఞానముగల వాఁడును, దృఢవ్రతుఁడును అగు కుమారుఁ డుదయించును. ఆతఁడు భూపతి యగును.

రాజపత్నీ మహాభాగా రాజవంశగతాఽథవా ।
జాయతే పంచదశ్యాంతు బహుపుత్రా పతివ్రతా ॥ 17

తా. పదునైదవ దినమున నట్టి స్త్రీతోఁ గూడఁగా, గర్భమేర్పడిన రాజపత్నియు మహాభాగ్యముగలదియుఁ బెక్కుమంది కొమరులను గాంచు నదియు నగు కూఁతురు పుట్టును. ఆమె పతివ్రత యగును.

విద్యాలక్షణసంపూర్ణ స్సత్యవాక్ జితేంద్రియః ।
సమ శ్చ సర్వభూతేషు షోడశే జాయతే పుమాన్ ॥ 18

తా. పదునాఱవ దినమున నయినయెడల విద్యావంతుఁడును, సత్యవాదియు, జితేంద్రియుఁడును, సర్వభూతములను సమభావముతో నరయు వాఁడును నగు పుత్రుఁ డుద్భవించును.

అస్థీని మజ్జా శుక్లం చ పితురంశా అమీ మతాః ।
రక్తరోమాణి మాంసం చ మాతురంశా అమీ మతాః ॥ 19

తా. ఎముకలు, శుక్లము, మెదడు—అనునవి తండ్రి యంశములు. రక్తము, రోమాళి, మాంసము—తల్లి యంశములు.

రోమ చర్మాస్థి మాంసాని పృథివ్యంశాని పార్వతి ।
అబంశం శుక్ల విణ్మూత్ర నిద్రాలస్యాది కథ్యతే ॥ 20

తా. రోమములు, చర్మము ఎముకలు, మాంసము—అనునవి పృథివ్యంశములు. శుక్లము, మూత్రము, మలము, నిద్ర, ఆలస్యము మున్నగునవి జలాంశములు.

క్షుత్తృష్ణా దేహకాంతి శ్చ భవే దంశ శ్చ తేజసః ।
ఆకుంచనం ప్రసరణం ధావనం వల్గనం తథా ॥ 21
నిరోధ శ్చాపి కంప శ్చ వాయోరంశా అమీ మతాః ।
క్రోధో లజ్జా భయం మోహ శ్చాకాశాంశాన తేజసః ॥

తా. ఆకలి, తృష్ణ, (అఁ), శరీరకాంతి యనునవి తేజస్సుయొక్క అంశములు. అంగములు, ముడుచుట, చాచుట, పరుగెత్తుట, కదలుట, బిగుపట నిలుచుట— అనునవి వాయువుయొక్క అంశములు. కోపము, సిగ్గు, భయము, మోహము అనునవి యాకాశాంశములు.

జిహ్వా త్వక్కర్ణ నాసాక్షి స్యాత్ జ్ఞానేంద్రియపంచకమ్।
ఉపస్థ గుద వాక్పాణి పాదం కర్మేంద్రియం మతమ్ ॥ 23

తా. జిహ్వ (నాలుక) చర్మము, చెవులు, ముక్కు, కన్నులు అను ఐదు జ్ఞానేంద్రియములును. ఉపస్థము, గుదము, వాక్కు, హస్తములు, పాదములు అనునవి కర్మేంద్రియము లగును.

చతుర్దళం స్యా దాధారే ఉపస్థేపి చ షడ్దళమ్।
నాభౌ దశదళం పద్మం సూర్యసంఖ్యాదళం హృది ॥ 24

తా. నాలుగు దళములుగల పద్మము మూలాధారమునందును, ఆరు దళములుగల పద్మము యోనియందును, పది దళములుగల పద్మము నాభి యందును, పండ్రెండుదళములుగల పద్మము హృదయమునందును ఉండును.

కంఠే తు షోడశదళం భ్రూమధ్యే ద్విదళం తథా।
సహస్రదళ మాఖ్యాతం బ్రహ్మరంధ్రే తు పంకజమ్ ॥ 25

తా. పదునారు దళములుగల పద్మము కంఠమునందు, రెండు దళములుగల పద్మము కనుబొమలమధ్యను, వేయిదళములుగల పద్మము బ్రహ్మరంధ్రమునందును ఉండును.

ఏతాని సప్తపద్మాని చక్రాఖ్యాని ప్రచక్షతే।
దేహమధ్యే స్థితా నాడ్యో బహురూపా శ్చ విస్తృతాః।
జ్ఞాతవ్యా శ్చ బుధై ర్నిత్యం స్వదేహజ్ఞాన హేతవే ॥ 26

తా. ఈయేడు పద్మములకు "సప్తచక్రము" లని పేరు. శరీరమునందు నాడు లనేకము లుండును. అవి అనేక రూపములతో నుండును. వానినిగూర్చి తన యాత్మజ్ఞానమును బాగుపడఁజేసికొనుటకు పండి[illegible] డియుగుంచి తెలిసికొనవలెను.

సప్తవింశతినక్షత్రం సప్తద్వీపా నవగ్రహాః।
శరీరాభ్యంతరే దేవి యో వీక్షేత భవే ద్గురుః ॥ 27

తా. సప్తద్వీపములను, నవగ్రహములను, ఇరువదియేడు నక్షత్రములను, శరీరాభ్యంతరమునఁ గనుఁగొనఁజాలువాఁడే గురు వగును.

సాగరా స్సప్త వేదా శ్చ చత్వారోఽష్టదిశ స్తథా।
శరీరాభ్యంతరే దేవి యో వీక్షేత భవే ద్గురుః ॥ 28

తా. సప్తసముద్రములను, చతుర్వేదములను, అష్టదిక్కులను, శరీరాభ్యంతరమునఁ గనుఁగొనఁజాలువాఁడే గురువగును.

బ్రహ్మా విష్ణు శ్చ రుద్రశ్చ ఆదిత్య శ్చంద్రదేవతాః।
శరీరాభ్యంతరే దేవి యో వీక్షేత భవే ద్గురుః ॥ 29

తా. బ్రహ్మ, విష్ణుమూర్తి, రుద్రుఁడు అను త్రిమూర్తులను, సూర్య చంద్రాదిదేవతలను, శరీరాభ్యంతరమునఁ గనుఁగొనఁజాలినవాఁడే గురు వగును.

బ్రాహ్మణాః క్షత్రియా వైశ్యా శ్శూద్రా శ్చైవాంత్యజాతయః
శరీరాభ్యంతరే దేవి యో వీక్షేత భవే ద్గురుః ॥ 30

తా. బ్రహ్మ, క్షత్రియ, వైశ్య, శూద్ర చండాలాది జాతుల నన్నిటిని, శరీరాభ్యంతరమునఁ గనుఁగొనఁజాలినవాఁడే గురువగును.

ఏవం విజ్ఞాయ హే దేవి గురుసేవాం చ కారయేత్।
గురు స్తుష్టో భవే ద్యస్య తస్య లాభం పదేపదే ॥ 31

తా. ఓ పార్వతీ! ఈ విషయము తెలిసి, గురుశుశ్రూషచేసి, గురుని దృప్తిగానున్నవాఁడు పలు తెఱంగులయిన లాభములు బడయును.

విద్యా గృహీతా స్సర్వా శ్చ పోదాసీనో భవే ద్యది।
తత్ర తిష్ఠతి నజ్ఞానం యథా శిక్షితపక్షిణః ॥ 32

తా. గురువునొద్ద విద్యను గ్రహించి, పిమ్మట నతనిని లెక్కగొనకుండినవాని జ్ఞానము, మాటలు చెప్పినవానిని విడిచి పక్షి తన జాతియం దుండినపుడు దామాటలు పనికిరానివిధమున వ్యర్థమగును. వాని విద్య ఫలింపదు.

ఇత్యుమామహేశ్వర సంవాదే స్వరచింతామణౌ పిండోత్ప
త్తిర్నామ ద్వితీయోఽధ్యాయః

తా. ఇది ఉమామహేశ్వరసంవాదమగు స్వరచింతామణి యందలి "పిండోత్పత్తి" యనబడు ద్వితీయాధ్యాయము.

తృతీయోఽధ్యాయః

తృతీయాధ్యాయము

స్వరోత్పత్తిం ప్రవక్ష్యామి శృణు దేవి సవిస్తరమ్ ।
సర్వేషాం ప్రాణినా మేవ స్వర ఏవాదికారణమ్ ॥ 1

తా. ఓ పార్వతీ! స్వరోత్పత్తిక్రమమును విస్తరించి నీకు చెప్పుచున్నాను. సర్వప్రాణులకును స్వరమే ముఖ్యహేతువు.

నాభేరధస్తా దూర్ధ్వం చ అంకురా ఇవ నిర్గతాః ।
ద్విసప్తతి సహస్రాణి దేహమధ్యే స్థితాః స్థిరాః ॥ 2

తా. నాభికి క్రిందను, మీఁదను మొలకలవలెఁ బుట్టి, డెబ్బది రెండువేల నాడులు శరీరమునందంతటను వ్యాపించియుండును.

తిర్యగూర్ధ్వ మధశ్చైవ వ్యాప్య దేహం సమంతతః ।
చక్రవత్సంస్థితా దేహే సర్వాః ప్రాణసమాశ్రయాః ॥ 3

తా. అడ్డముగను, మీఁదుగను, మధ్యగను, దేహమునందంతట నల్లుకొని నరలన్నియును చక్రమువలెఁ బ్రాణము నంటిపెట్టుకొని తిరుగుచుండును.

నాభ్యధః కుండలీస్థానే భుజంగాకారనాడికా ।
ఊర్ధ్వగా దశ నాడ్యస్తు దశైవాధస్తు తాః స్థితాః ॥ 4

తా. నాభిక్రింద కుండలిప్రదేశమునందు ఒకనాడి సర్పమువలెను, నాభికి మీఁద పది నాడులును క్రింద పది నాడులును గలవు.

తాసాం సూక్ష్మముఖానాం తు మధ్యే చక్ర మనుత్తమమ్ ।
ఇడా చ పింగళాచైవ సుషుమ్నా చేతి తా స్త్రయః ॥ 5

తా. సూక్ష్మముఖములతోఁ గూడిన ఆనాడులమధ్య నొక ఉత్తమ చక్రముండును. అందు ఇడా, పింగళ, సుషుమ్న నాడులు మూఁడుండును.

తాసాం సూక్ష్మముఖానాం తు మధ్యే స్యుర్దశ నాడికాః ।
ఇడా చ పింగళాచైవ సుషుమ్నా చ తతః పరమ్ ॥ 6

గాంధారీ హస్తిజిహ్వా చ పూషలం భూషితం తథా ।
కుహూకా శంఖినీచాథ శారదేతి సమాసతః ॥ 7

ఏతాని దశనాడీనాం నామాని కథితాని తే ।
ఇడా చ పింగళాచైవ సదా వహతి మారుతమ్ ॥ 8

తా. సూక్ష్మముఖములగు నాడులు ముఖ్యములైనవి. నాడులలో పదియున్నవి. అవి ఇడ, పింగళ, సుషుమ్న, గాంధారి, హస్తిజిహ్వ, పూషలము, భూషితము కుహాకము శంఖిని, శారద, అనునవి వానిలో నిడానాడియు పింగళనాడియు సర్వదా వాయుపూరితములై యుండును.

సుషుమ్నా కాలమార్గేణ బ్రహ్మరంధ్రే వహేత్సదా।
పూషాలం భూషితం చైవ చక్షుః పూర్వం వహేత్సదా॥

తా. సుషుమ్న యను నాడి కాలగతిచేత బ్రహ్మరంధ్రమునందుం డును; పూషలము, భూషితము అను నాడు లెల్లప్పుడును కనులయందుండును.

గాంధారీ హస్తిజిహ్వా చ కర్ణద్వారే వహేత్సదా।
కుహూశ్చా గుదమధ్యే చ శంఖినీ లింగరంధ్రకే। 10

తా. గాంధారి, హస్తిజిహ్వ- అను నాడులు రెండును కర్ణద్వారము నందుండును, కుహూకమను నాడి గుదయందుండును. శంఖినియను నాడి లింగరంధ్రమున నుండును.

ముఖద్వారే శారదా చ వహతీ నాత్రసంశయః।
ఏతాని నాడీస్థానాని కథితాని వరాననే॥

తా. శారదయను నాడి ముఖద్వారము (నోరు) నందుండును; ఈ ప్రకారముగా నాడులు పదియును ఆయాస్థానములలో నుండును.

ప్రాణోఽపాన స్సమానశ్చో దానవ్యానౌ తతఃపరమ్।
నాగః కూర్మః కృకరో దేవదత్తో ధనంజయః। 11

ఏతాని దశ వాయూనాం నామాని కథితాని తే।
వాయూనాం స్థానకర్మాణి కథయామి తవ ప్రియే। 12

తా. ఓ ప్రియురాలా! పార్వతీ! వినుము, ప్రాణము అపానము, సమానము, ఉదానము, వ్యానము, నాగము, కూర్మము, కృకరము దేవదత్తము, ధనంజయము, అనునవి దశవిధవాయువులు వీనిస్థానములను పనుల నీకెఱింగింతును.

తేషాం ముఖ్యతరః ప్రాణో నాభికందసంస్థితః।
చరత్యాననాసికే చ నాభౌ హృదయపంకజే।
శబ్దోచ్చారణనిశ్వాసోచ్ఛ్వాసకాసాదికారణమ్॥ 14

తా. ఆదశవిధ వాయువులలో నెల్లయెడల ముఖ్యమైనయది ప్రాణవాయువు, అది నాభికందమునందుండును; కాని, ముఖము, నాసిక, హృదయము అను ప్రదేశములందు సంచరించుచుండును, నాభియందలి శబ్దమును పుట్టించును; ముఖమునందుచ్చారణమును కలిగించును; ముక్కునందుచ్ఛ్వాస నిశ్వాసములను, హృదయమున దగ్గును జనింపజేయును.

అపానస్తు గుదే లింగే కటిజంఘాంతరే కుక్షే।
నాభికందే వృషణయో రూరుజానౌ చ తిష్ఠతి।
అస్య మూత్రపురీషాది విసర్గః పరికీర్తితః। 15

తా. పిఱుఁదులు, పిక్కలు వీనినడుమనుండు ప్రదేశము, గుదము లింగము, నాభి, వృషణములు, తొడలు, మోకాళ్ళు అను వీనిలో నుండు నపానవాయువుండును; దేహములోని మలమూత్రములను బయటికి వెడలఁగొట్టుచుండును.

వ్యానోఽక్షిశ్రోత్రగుహ్యేషు కట్యాం ఘ్రాణే చ తిష్ఠతి।
ప్రాణాపానపరిత్యాగగ్రహణో యస్య కర్మ చ। 16

తా. కనులు, చెవులు, గుహ్యము, కటిప్రదేశము, నాసిక అను వీనియందు వ్యానవాయువుండును. ఈ వాయువు పనిచేయుటవలననే ప్రాణాపాన వాయువులు లోనికి పోవుచు బయటకు వచ్చుచుండును.

సమానో నాభిదేశే తు స్థిత్వా జాఠరసంయుతః।
ద్విసప్తతిసహస్రేషు నాడీరంధ్రేషు తిష్ఠతి।

తా. శరీరమున సమానవాయువు నాభియందుండి, జఠరాగ్నితో కలసి డెబ్బదిరెండువేల నాడీరంధ్రములయందు సంచరించుచుండును, భోజ్యములను, పానీయములను (అందలి రసములనుమాత్రమే) శరీరమున వ్యాపింపఁజేయును, శరీరమునకుఁ బుష్టినిచ్చును.

ఉదానః కంఠవసతి ర్వ్యానస్సర్వాంగసంధిషు ।
కర్మాస్య దేహ్యావయవో త్క్షేపణాది ప్రకీర్తితమ్ ॥ 18

తా. కంఠమందుదానవాయువుండును; అక్కడనుండి చేతులు కాళ్ళు మొదలయిన యంగముల సంధులయందు (కలయికలయందు) వ్యాపించి, అవి చాచుట, ముడుచుట, కదలుట మున్నగు పనులు చేయుచుండును.

ఘోషే ధనంజయో జ్ఞేయః కథనే నాగనామకః ।
జృంభణే దేవదత్తశ్చ క్షుతే చ కృకర స్తథా ।
ఉన్మీలనే భవేత్కూర్మో ర్నేత్రైవం మారుతా మతాః ॥ 19

తా. ధనంజయవాయువువలన ఘోషించుటయు, నాగవాయువు వలన మాటలాడుటయు, దేవదత్త వాయువు వలన నావులించుటయు, కృకరవాయువు వలన తుమ్ముటయు, కూర్మవాయువు వలనఁ గన్నులు మూయుటయు తెరచుటయు జరుగుచున్నవి.

వ. ఇత్యుమామహేశ్వర సంవాదే స్వరచింతామణౌ స్వరోత్పత్తిర్నామ తృతీయోఽధ్యాయః

తా. ఇది యుమామహేశ్వర సంవాదమయిన స్వరచింతామణియందలి "స్వరోత్పత్తి" యనఁబడు తృతీయాధ్యాయము.

చతుర్థోఽధ్యాయః

చతుర్థాధ్యాయము

అథ వక్ష్యే మహాదేవి కాలస్య మానముత్తమమ్ ।
శ్వాసనిశ్వాస సంభేదేన జ్ఞాతవ్యం చ సదా బుధైః ॥ 1

తా. ఓపార్వతీ! ఇంక నీకు కాలమానము తెలియఁజేసెదను వినుము; కాలమానము శ్వాస నిశ్వాస భేదములవలన బుధులచే గుఱుతింపఁబడెను.

శ్వాసశ్వాసాంత స్థితః ప్రాణ ష్షడ్భిః ప్రాణైః ఫలం స్మృతమ్
ఫలానాం షష్టి రేవ స్యాత్ ఘటికా కాలదుందుభిః ॥ 2

తా. ఒకతూరి లోనికి వెళ్ళి, మరల బయటికివచ్చు శ్వాసమునకు ప్రాణమని పేరు. అట్టిప్రాణములారు కలసిన నొక ఫలమగును. అరువది ఫలములు కలసిన నొక ఘటిక యగును; దీనినే కాలదుందుభి యందురు.

ప్రాణానా మధికం షష్టి ఘటికా చ శతత్రయమ్ ।
భవేద్వై ప్రహర ప్రాణశతానాం సప్తవింశతిః ॥ 3

తా. ఆకాలదుందుభి ఘడియకు మూడువందల అరువదిప్రాణములు; ఒక ఝామునకు రెండువేల ఏడువందల ప్రాణములు.

ఘటికాభి రహోరాత్రం షష్టిభిశ్చ ప్రజాయతే ।
దినం త్రింశద్ఘటీభి స్తు నిశా త్రింశద్భి రుచ్యతే ॥ 4

తా. అరువది గడియలుచేరిన నొకదినము (అహోరాత్రము)అగును. అవి పగటిపూఁట ముప్పదిగను, రాత్రిపూఁట ముప్పదిగను యుండునట్లు విభజింపఁబడినవి.

మాస స్త్రింశదహోరాత్రం ఋతు రేకో ద్విమాసతః ।
ఋతుభి ష్షడ్భి రబ్దః స్యా దయనం ఋతుభి స్త్రిభిః ॥ 5

తా. అట్టిదినములు ముప్పది కలసినచో నొక నెల యగును; అట్టి నెలలు రెండు చేరిన నొక ఋతువగును, ఆ ఋతువులారు కలసి యొక సంవత్సరమగును; మూడు ఋతువులయిన నొక అయనమగును.

అహ్నాం షష్ట్యధికాని స్యాత్ శతాని త్రీణి వత్సరః ।
మాససంక్రాంతయో వాపి ద్వాదశైవ ప్రకీర్తితాః ॥ 6

తా. మూడువందల యరువది దినములొక సంవత్సరమగును; ఒక సంవత్సరమునకు పండ్రెండు మాసములు; పండ్రెండు సంక్రాంతులు.

శతైష్షష్ఠ్యా చ యుక్తాని సహస్రాణ్యేకవింశతిః ।
ఘటికా వత్సరే పూర్ణే వదంతి కాలవేదినః ॥ 7

తా. రెండు వేల పదియారువందల గడియలొక సంవత్సరమని కాలప్రమాణమెఱిగినవారు నుడువుచున్నారు.

మాసో యస్తు మనుష్యాణాం భవే త్పక్షద్వయాత్మకః ।
స పిత్ర్యాణా మహోరాత్రం వేదితవ్యం ప్రయత్నతః ॥ 8

తా. శుక్లపక్షము, కృష్ణము అను పక్షద్వయము కలిసి మనుజులకొక నెలయగును; కాని పితృదేవతలకది యొక దినమగును.

యో వత్సరో మనుష్యాణా మయనద్వయసంయుతః ।
దేవానాం త దహోరాత్రం వేదితవ్యం ప్రయత్నతః ॥ 9

తా. రెండయనములచే యొక సంవత్సరమగును; మనుష్యులకగు సంవత్సరము దేవతలకొక దినమగును.

చతుర్యుగసహస్రాణి దినం సృష్టికృతో భవేత్ ।
తావన్తి చ నిశా స్తస్యాత్ సర్వసంహారకారణమ్ ॥ 10

తా. యుగములు నాలుగు (కృత, త్రేతా, ద్వాపర కలియుగములు) వేయిపర్యాయములు పోయినయెడల సృష్టికర్తయగు బ్రహ్మకొక పగలగును; అవి మరలపోయినయెడల నాతనికొక రాత్రియగును, అదే ప్రళయ సంహారకాలమనబడును.

క్షీయంతే మనవ స్సర్వే సహేంద్రా శ్చతుర్దశ ।
ప్రళయం యాంతి భూతాని బ్రహ్మణో దివసం తథా ॥ 11

తా. పదునల్గురుమనువులును, పదునల్గురింద్రులును ఆ బ్రహ్మదినమున (అది ప్రళయమగుటచేత) నశింతురు.

చతుర్యుగసహస్రాఖ్య మహోరాత్రం భవే త్తథా ।
ఏవం బ్రహ్మ జగత్కర్తా శతవర్షాణి జీవతి ॥ 12

తా. నాలుగు యుగములును రెండువేల పర్యాయములు పోయినంత కాలము బ్రహ్మకొక దినమగును. ఈక్రమముగా జగత్కర్తయగు బ్రహ్మదేవుడు నూరేండ్లు జీవించును.

బ్రహ్మణో జీవితాంతేన వైష్ణవం చ భవే ద్దినమ్ ।
ఏవంవిధం స విష్ణు శ్చ శతవర్షాణి జీవతి ॥ 13
విష్ణో శ్చ జీవితాంతేన రుద్రస్య దివసో భవేత్ ।
ఏవంవిధం మహాదేవ శ్శతవర్షాణి జీవతి ॥ 14

తా. ఇట్టి బ్రహ్మజీవితము విష్ణుమూర్తికొక దినమగును. విష్ణువీప్రకారము శత వత్సరములు జీవించును; ఇట్టి విష్ణు జీవితము రుద్రునకొక దినమగును రుద్రుడీప్రకారము శత సంవత్సరములు జీవించును.

కల్పో బ్రహ్మదినం ప్రోక్తం మహాకల్పో హరేర్దినమ్ ।
ఆదికల్పో మహాశంభో రేవం కాలపరంపరా ॥ 15

తా. బ్రహ్మప్రళయమునకు కల్పమనియు, విష్ణు ప్రళయమునకు మహాకల్పమనియు, రుద్ర ప్రళయమున కాదికల్పమనియుం పేర్లు. ఈరీతిని కాలగతి యుండును.

అథ కిం బహునోక్తేన యావత్సంఖ్యా ప్రవర్తతే ।
తావత్కాలం భయం పుంసా మితి శాస్త్రస్య నిశ్చయమ్ ॥

తా. ఓ పార్వతీ! ఇన్ని మాటలెందుకు? మనుజుల దాజన్మాంతము ఫలము గలిగించే యుండునట శాస్త్రనిశ్చితము.

ఉక్తం బ్రాహ్మ్య మహోరాత్రం యత్ప్రమాణం మనీషిభిః |
శ్వాసప్రశ్వాస మధ్యంతరం వర్షం తత్సమం తత్త్వవేదిభిః ॥ 17

తా. బుద్ధిమంతులు దివారాత్రి ప్రమాణము నెట్లు తెలియజేసిరో తత్త్వవేత్తలు, శరీర శ్వాసముల మధ్యమమట్లే తెలియజేసిరి.

షష్టిస్తు భవేత్ప్రాణా అహోరాత్రం తు షష్టిభిః |
త్రింశద్దినం తు మాస స్స్యాద్ ఋతు ర్మాసద్వయో మతః ।

తా. ఆఱు ఘడియలో ప్రాణము, అరువది ప్రాణములో గడియ, ముప్పది దినములో నెలయు అరువది గడియలో దినమును, రెండు నెలలో ఋతువగును.

వర్ష ష్షడృతవో జ్ఞేయః మాసై ద్వాదశభి స్స్మృతః |
సంక్రాంతయ శ్చాయనే ద్వే ఉత్తరమకరాదితః ॥

తా. ఒక సంవత్సరమునకు ఆఱు ఋతువులును, పండ్రెండు మాస సంక్రాంతులును, అగును; కటకాదిని దక్షిణాయనమును మకరాదిని ఉత్తరాయణము నగును.

చర స్థిర ద్విస్వభావా మేషాద్యా రాశయః స్మృతాః |
కుర్వంతి సర్వకార్యాణి స్వభావసదృశం ఫలమ్ |

తా. మేషాది రాశులు చరములన్నియు స్థిరములనియును ద్విస్వభావము లనియు మూడింగులు, కార్యములన్నియు రాశిస్వభావము ననుసరించి ఆయాఫలములం బొందుచుండును.

ఘటీభిః పంచభి ర్మాసః పంచభి స్సంక్రమం భవేత్ |
ఋతవో దశ విజ్ఞేయా స్త్రింశద్భి రయనం తథా ॥

తా. అయిదు గడియలో నెలయు నయిదే సంక్రాంతియు, పది గడియలో ఋతువగును, ముప్పది గడియలో అయనమగును.

అయనద్వయసంయుక్తో వర్ష స్స్యాత్ షష్టినాడికాః |
చైత్రం మేషాదితః కృత్వా క్రమేణైవం విచింతయేత్ ॥

తా. అయనములు రెండు చేరి యొక సంవత్సరమగును. అది యరువది గడియలు. చైత్రము, మేషమాసము ఈ రీతిని పండ్రెండు సంక్రాంతులు గలది ప్రత్యుదయము నయిదు గడియలవఱకు చైత్రమాసమగును, ఈరీతి గనే గణించుకొనవలెను.

వసంతో గ్రీష్మవర్షాశ్చ శరద్ధేమంత శైశిరాః |
షడృతుష్వేవ మేషాదిరాశయ శ్చైత్రమాసతః ॥ 23

తా. వసంతము, గ్రీష్మము, వర్షము, శరత్తు, హేమంతము, శిశిరము, అను నీయాఱు ఋతువులయందును చైత్రమున్నగు నెలలను క్రమముగా మేషమున్నగు రాసులనుగలుపుకొనవలెను.

పూర్వాహ్ణే చైత్రవైశాఖౌ వసంతో ఘటికా దశ |
జ్యేష్ఠాషాఢౌ తు మధ్యాహ్నే గ్రీష్మకాలో విధీయతే ॥

తా. పూర్వాహ్ణమునందు పదిగడియలవఱకు చైత్ర వైశాఖమాసము లను గనుక నయ్యది వసంతఋతువగును; మధ్యాహ్నమున పదునొకండు ఘడియలవఱకు జ్యేష్ఠాషాఢమాసములు గనుక నయ్యది గ్రీష్మఋతువగును.

నభో భాద్రపదౌ వర్షా పరాహ్ణే ఘటికా దశ |
ఆశ్వినః కార్తికో మాసః పూర్వరాత్రే తు శారదః ॥

తా. అపరాహ్ణకాలమున నిరువది రెండు ఘడియలు మొదలుకొని సాయంసమయముఁవఱకు శ్రావణ భాద్రపద మాసములగును గనుక నయ్యది వర్షఋతువగును. రాత్రి పదిగడియలు మొదలుకొని ఆశ్వయుజకార్తికము లగును గనుక నయ్యది శరదృతువగును.

మార్గశీర్ష స్తథా పుష్యో హేమంతో రాత్రిమధ్యతః |
శిశిరో రాత్రిపర్యంతం మాఘఫాల్గునసంయుతః ॥ 26

తా. మంచి నిశీథమున పదిగడియలకాలము మార్గశిర పుష్యమాసములగుట గనుక నయ్యది హేమంతఋతువగును. అపరరాత్రి పది గడియలకాలము మాఘ ఫాల్గునములగును గనుక నయ్యది శిశిర ఋతువగును.

విషువతి తథా చైత్రే జాయతే మేషసంక్రమః ।
వైశాఖే వృషసంక్రాంతిః జ్యేష్ఠే మిథునసంక్రమః ॥

తా. చైత్రము విషువనఁబడును; ఆ నెలలో మేష సంక్రమణమగును; వైశాఖమున వృషసంక్రాంతియు, జ్యేష్ఠమున మిథున సంక్రాంతియు, కలుగును.

ఆషాఢే కర్కటో జ్ఞేయః ప్రోచ్యతే దక్షిణాయనమ్ ।
శ్రావణే సింహసంక్రాంతి ర్నభస్యే స్యాచ్చ కన్యకా ॥ 28

తా. ఆషాఢమున కర్కాటక సంక్రాంతి కలుగును; దానికే దక్షిణాయనమని పేరు; శ్రావణమున సింహసంక్రాంతియగును; భాద్రపదమున కన్యా సంక్రాంతియగును.

ఆశ్వినే విషువత్త్వేవం తులాసంక్రాంతి రుచ్యతే ।
కార్తికే వృశ్చికః ఖ్యాతః మార్గశీర్షే ధనుః స్మృతమ్ ॥ 29

తా. ఆశ్వయుజమున తులా సంక్రాంతియు, కార్తికమున వృశ్చిక సంక్రాంతియు మార్గశిరమున ధనుస్సంక్రాంతియు, కలుగును.

పుష్యే మకరసంక్రాంతి రుత్తరాయణసంజ్ఞకా ।
మాఘే చ కుంభసంక్రాంతిః ఫాల్గునే మీనసంక్రమః ॥ 30

తా. పుష్యమున మకర సంక్రాంతియగును; దానికే ఉత్తరాయణమని పేరు, మాఘమున కుంభ సంక్రాంతియు, ఫాల్గునమున మీన సంక్రాంతియు, కలుగుచున్నవి.

సంక్రాంతిశిశిరాది శ్చ వష్ఠాధ్యాయే ప్రకీర్తితే । 31
శాఖిః కాలం పరీక్షేత యోగ్యః పంచదినావధి ॥

తా. సంక్రాంతి, శిశిరఋతువు మున్నగు వానిని గురించి, ఆఱవ అధ్యాయమునఁ జెప్పఁబడును, వానివలన నయిదు దినముల ప్రమాణముగల కాలమును గుఱుతింపవలయును.

చైత్రసంక్రాంతి మారభ్య యస్య పంచదినావధి ।
దక్షిణే వహతి ప్రాణ ష్షష్టివర్షాణి జీవతి ॥ 32

తా. చైత్ర సంక్రాంతి ప్రారంభించి, అయిదుదినములు సూర్యస్వరము సంచరించిన యెడల నరువది సంవత్సరములు జీవించును.

జ్యేష్ఠమాసస్య సంక్రాంతౌ పంచరాత్రం దివాకరః ।
దృశ్యతే య ద్యథోక్తం చ నవతివర్షాణి జీవతి ॥ 33

తా. జ్యేష్ఠ సంక్రాంతి ప్రారంభము చేసికొని, అయిదు దినములు సూర్యస్వరము సంచరించినయెడల తొంబదేండ్లు జీవించును.

యథా శ్రావణసంక్రాంతౌ పంచాహం వర్తతే రవిః ।
తథా ద్వాదశవర్షాంతే కాష్ఠశయ్యాం సమాశ్రయేత్ ॥

తా. శ్రావణసంక్రాంతి ప్రారంభముచేసికొని అయిదు దినములు సూర్యస్వరము సంచరించినయెడల నిరువదిరెండు సంవత్సరముల కనంతర మా వ్యక్తి మరణించును.

ఆశ్వినస్య చ సంక్రాంతౌ పంచాహాని చ భాస్కరః ।
వహతే యస్య తస్యాయు స్సమాః పంచదశస్మృతాః ॥

తా. ఆశ్వయుజ సంక్రాంతి ప్రారంభముచేసికొని అయిదు దినములు సూర్యస్వరము సంచరించినయెడల నా వ్యక్తి పదునైదు దినములు జీవించును.

మార్గశీర్షస్య సంక్రాంతౌ పంచాహాని చ భాస్కరః ।
వహతే యస్య తస్యాయు స్సమా స్సప్తదశ స్మృతాః ॥ 36

తా. మార్గశిర సంక్రాంతి ప్రారంభము చేసికొని అయిదు దినములు సూర్యస్వరము సంచరించినయెడల నా వ్యక్తి పదునేడు సంవత్సరములు జీవించును.

మాఘసంక్రాంతి మారభ్య పంచరాత్రం సమీరణః ।
వహతే యస్య తస్యాయు ర్వత్సరత్రయ మీరితమ్ ॥ 37

తా. మాఘ సంక్రాంతి ప్రారంభము మొదలుకొని అయిదుదినములు సూర్యస్వరము సంచరించుచుండెనా వానికి మూఁడేండ్లు బ్రతుకును.

ఏవం తు దైవయోగేన వహతే రోహిణీపతిః ।
తత్రైవ వివిధాః పీడా జాయంతే మరణం వినా ॥ 38

తా. పైవిధముగా చంద్రస్వరము తక్కిన అనుసంక్రాంతుల యందు అయిదు దినములు సంచరించినయెడల అనేకములగు బాధలు కలుగును. కాని చావరాదు.

అనిర్దిష్టేషు మాసేషు సంక్రాంతిషు చరేచ్ఛశీ ।
వహతే తస్య నిర్మాయాయుశ్చంద్రేణ జయ మాత్మనః ।

తా. మాసమునకు నిర్ణయింపఁబడిన యోగము సంక్రాంతులయందున అయిదు దినములు చంద్రస్వరము సంచరించినయెడల ఈవిధముగనే క్రమము తప్పకుండ వాయు అభివృద్ధిపొందును; జయము సంభవించును.

మేషశ్చ మిథునం సింహ స్తులా చ కార్ముకో ఘటః ।
పవనో దక్షిణే మార్గే ప్రవర్తేత యథాక్రమమ్ ॥ 40

తా. మేషము, మిథునము, సింహము, తుల, ధనువు, కుంభము ఈయారు సంక్రాంతులయందును సూర్యస్వరము దక్షిణమార్గమున (కుడి ప్రక్క) వర్తించును.

వృషః కర్కాటకః కన్యా వృశ్చికో మకరో ఝషః ।
ఏతేషా ముదయే నిత్యం వామమార్గేణ జాయతే ॥ 41

తా. వృషభము, కర్కాటకము, కన్య వృశ్చికము, మకరము, మీనము ఈయారు సంక్రాంతులయందును చంద్రస్వరము వామమార్గమున (ఎడమప్రక్క) సంచరించును.

యస్మి న్నాస్తేతు యారాశి స్తద్రాశ్యాం చోదితస్వరః ।
అన్యథా దుఃఖదః పుంసా మితి శాస్త్రస్య నిశ్చయమ్ ॥ 42

తా. ఏరాశి సంక్రాంతి కేస్వరము చెప్పఁబడినదో, ఆరాశి సంక్రాంతియందు నాస్వరమున్నయెడల శుభముకలుగును, అట్లుకాక అది వ్యత్యస్తముగ వర్తించినయెడల మనుష్యునకు దుఃఖము కలుగుటనిశ్చయము.

ప్రాణో యస్య శరాహాని వామదక్షిణతః క్రమాత్ ।
సంక్రాంతిరహితో నాడీ తస్యాయు స్సంక్రమావధి ॥ 43

తా. సంక్రాంతి నిమిషములేక అయిదుదినములయందును స్వర వ్యక్తికి పరిపరివిధముల సంచరించునో అతఁడా సంక్రాంతి మొదలు మఱల వచ్చు సంక్రాంతివరకు మాత్రమే జీవించును.

త్యక్త్వా సంక్రమణం యస్య మాస మేకం వహేత్స్థగః ।
మధ్యాహ్నే త్ర్యహతో దేహీ స కాలస్య ముఖం విశేత్ ॥

తా. ఎవనికి స్వరము సంక్రమణములేకుండ ఒక నెలదినములు నడచునో అతఁడు నెలపిమ్మట మధ్యాహ్న సమయమున మృతిఁబొందును.

సంక్రాంతౌ షోడశసు చ దశహోరాత్రేషు నిష్ఫలమ్ ।
యదా సంక్రమతే వాయు రధోర్ధ్వం ప్రహరేఽపి చ ॥

తా. సంక్రాంతియందు పదియారు దినములు రాత్రింబవళ్ళుస్వరము సంచరించిన యెడల ఫలితముండదు.

బాహ్య మాభ్యంతరం చైవ కాలమానా ద్వయం మతః ।
చంద్రభాస్కరవారేణ జాయతే ఖలు నాన్యతః ॥ 46

తా. ఈదృశము కాలమానము ననుసరించి బాహ్యరీతిని బ్రహ్మాండము, అభ్యంతరరీతిని పిండము నిర్ణీతమగును. పిండబ్రహ్మాండములు రెండును సూర్యచంద్రుల వలననే జనించుచున్నవి.

వ. ఇత్యుమామహేశ్వరసంవాదే స్వరచింతామణౌ
ప్రమాణ సంఖ్యానామ చతుర్థోఽధ్యాయః.

తా. ఇది ఉమామహేశ్వర సంవాదమయిన స్వరచింతామణియందలి కాలప్రమాణ సంఖ్యానామక చతుర్థాధ్యాయము.

పంచమోఽధ్యాయః

పంచమాధ్యాయము

అథాతః సంప్రవక్ష్యామి నాడీశుద్ధి మతఃపరమ్ ।
అజపాలక్షణం చైవ యోగలక్షణ ముత్తమమ్ ॥ 1

తా. ఇఁక నాడీశుద్ధిని గురించియు నజపాలక్షణమును గురించియు నుత్తమ యోగలక్షణమును గురించియుఁ జెప్పుచున్నాను.

రేచకం పూరకం చైవ కుంభకం చ యథాక్రమమ్ ।
జ్ఞాతవ్యం యోగిభి ర్నిత్యం స్వదేహశుద్ధి కారణమ్ ॥ 2

తా. రేచకము, పూరకము, కుంభకము, అనువానిని యోగులు తమ శరీరశుద్ధికి హేతువులుగాఁ దెలిసికొనవలెను.

రేచయే త్సూర్యమార్గేణ చంద్రమార్గేణ పూరయేత్ ।
ఏవ మభ్యస్య మనసా సంగ్రహే మోచనే క్షమః ॥ 3

తా. సూర్యమార్గమయిన నాసికకుఁ గుడివైపునఁ గల రంధ్రమునుండి వాయువు విడచినది రేచకమనఁబడును; చంద్రమార్గమయిన నాసికకు నెడమవైపునఁగల రంధ్రమునుండి వాయువును బట్టి విడిచినది పూ

రకమనఁబడును; ఈవిధముగా మనసుచే సంగ్రహించి యోగమభ్యసించుట కు క్షమతాకరము.

వామ స్సోమాత్మకః ప్రోక్తో దక్షిణో రవిసంభవః ।
మధ్యమ శ్చ భవే దగ్నిః జ్వలంతి కామరూపిణః ॥ 4

తా. ఎడమముక్కు శ్వాసము చంద్రస్వరమును, కుడిముక్కు శ్వాసము సూర్యస్వరమును అగును. రెంటికిని మధ్యనుండునది అగ్నిస్వరము ఇది కామరూపమును ధరించుచుండును; మీఁదఁ జెప్పఁబడిన రెంటికిని మూలమగును.

తమో రజశ్చ సత్వంచ రుద్రో బ్రహ్మా హరిః క్రమాత్
రేచపూరకయో శ్చాపి కుంభకస్యాధిదేవతాః ॥ 5

తా. తమోగుణప్రధానుఁడగు రుద్రుఁడు రేచకమునకును, రజోగుణప్రధానుఁడగు బ్రహ్మ పూరకమునకు, సత్త్వగుణప్రధానుఁడగు విష్ణువు కుంభకమునకును అధిదేవతలగుదురు.

సంహారో రేచక శ్చైవ ఉత్పత్తిః పూరక స్తతిః ।
కుంభక స్థ్సితి రిత్యుక్త ఇత్యేవం వరవర్ణిని ॥ 6

తా. ఓ శ్రేష్ఠురాలా! పార్వతీ! రేచకముచేత సంహారము, పూరకముచేత నుత్పత్తియు, కుంభకముచేత స్థితియునగునని యీ తెలియుము.

బద్ధపద్మాసన స్స్వస్థో బద్ధముద్యోక్షియోగినః ।
రేచయే త్సహజం వాయుం యథాశక్తి ప్రయత్నతః ॥ 7

తా. నడుము గట్టిగాబిగించి పద్మాసనము వైచి కూర్చుండి, సహజముగ శక్తికొలఁది ప్రయత్నించి వాయువును రేచకము చేయవలెను.

అనామికా కనిష్ఠాభ్యాం వామరంధ్రం పిధాయ చ ।
నాసాయా దక్షిణం రంధ్ర మంగుష్ఠే నైవ రోధయేత్

తా. నాసికావామరంధ్రము ననామికా కనిష్ఠాంగుళముతో నొక్కి మూసి, అంగుష్ఠముతో దక్షిణరంధ్రము నొత్తి వాయుబంధనము చేయవలెను.

తా. ఇట్లభ్యసించు యోగులకు శేషయోగాలు వందల పర్యాయము...
రాత్రియందు జరుగు చేయుచుండెను; అజపజపమును వశింపఁజేయు...

ఊర్ధ్వం చంద్రో హ్యధః సూర్యో మధ్యే చైవ నిరా...
గతే చంద్రే చ సూర్యే చ తదేవ పరమం పదమ్॥

తా. ఊర్ధ్వమందు చంద్రుండును, క్రిందసూర్యుండును, మధ్య...
గాలమునందు; సూర్యచంద్రుల సంసర్గమే పరమ పదమనఁబడు...

చంద్రసూర్యనిరోధజ్ఞో వాయుసంగ్రహణే రతః।
చంద్రే సూర్యం వినిక్షిప్య శోధయే చ్చంద్రమండలమ్...
ఏవ మభ్యస్యమానస్య జరామరణనాశనమ్॥

తా. సూర్యచంద్రస్వరనిరోధజ్ఞానముకలవాఁడు వాయుసం... గ్రహణాసక్తి గలవాఁడై యుండును. చంద్రునియందు సూర్యుని... చంద్రమండలమును పరిశోధించినవానికిని, ఈప్రకారమభ్యసించిన వా... జరామరణములుండవు.

చంద్రాదిత్యౌ జితౌ యేన గురో రభ్యాసయోగతః।
కాలోఽపి వంచిత స్తేన నాస్తి తస్యాన్యథాగతిః॥

తా. గురువు ఉపదేశించినరీతి నభ్యసించుటవలన సూర్య... స్వరగతుల జెయించినవాఁడు కాలముచేత వంచింపఁబడఁడు; అట్టివాని... కంటె శ్రేష్ఠమైన గతివేరొండులేదు.

వ. ఇత్యుమామహేశ్వర సంవాదే స్వరచింతామణౌ
శుద్ధ్యజపాలక్షణం నామ పంచమోఽధ్యాయః॥

తా. ఇది ఉమామహేశ్వరసంవాదమయిన స్వరచింతామణి... యందలి వాశిశుద్ధ్యజపాలక్షణమనఁబడు పంచమాధ్యాయము.

షష్ఠోఽధ్యాయః

షష్ఠాధ్యాయము

స్వరకర్మ ప్రవక్ష్యామి శృణు దేవి సమాహితా।
చంద్రే సూర్యే చ కర్తవ్యే క్రమాద్వక్ష్యామి సాంప్రతమ్॥

తా. ఓ దేవీ! స్వరకర్మములను గురించి చెప్పుచున్నాను; వినుము, సూర్యచంద్రస్వరములందుఁ జేయఁదగిన కర్మములను క్రమముగా వివరింతును.

స్థిరకర్మణ్యామకార్యే దూత్యే యానే చ సంగరే।
శాంతికే పౌష్టికే చోపనయనే చార్థసంగ్రహే॥ 2
గృహప్రవేశే రాజ్ఞాం చ దర్శనే బీజవాపనే।
దేవతాది ప్రతిష్ఠాసు వివాహాదిషు కర్మసు॥ 3
శుభకర్మసు గంధా చ వస్త్రాలంకారభూషణే।
యోగాభ్యాసాది కార్యేషు దివ్యౌషధరసాయనే॥ 4
విషార్తిజ్వర మూర్ఛాసు సజ్జనానాంచ బోధనే।
ఇత్యాది శుభకార్యేషు ప్రశస్తో హి నిశాకరః॥ 5

తా. చంద్రస్వరమునందు శాశ్వతములయిన పనులు, దూరము ప్రయాణము, యుద్ధము, శాంతిక పౌష్టికములు ఉపనయనము, అర్థసంగ్రహము, గృహప్రవేశము, ప్రభుసందర్శనము, విత్తనములుచల్లుట, దేవతా ప్రతిష్ఠ, వివాహాదిశుభకార్యములు, గంధ వస్త్రములు, అలంకారములు యోగాభ్యాసము, ఔషధము, రసాయనపదార్థములు, విషవైద్యము, జ్వరదోషచికిత్స, మూర్ఛాచికిత్స, సుజనబోధనము మున్నగుప్రశస్తకార్యములాచరింపఁదగును.

వ. ఇత్యుమామహేశ్వర సంవాదే స్వరచింతామణౌ
కర్మ త్రైవర్ణ లక్షణం నామ షష్ఠోఽధ్యాయః
తా. ఇది ఉమామహేశ్వర సంవాదమయిన స్వరచింతా
యందలి స్వరకర్మ త్రైవర్ణ లక్షణమనఁబడు షష్ఠాధ్యాయము.

సప్తమోఽధ్యాయః

సప్తమాధ్యాయము

అథ వక్ష్యే మహాదేవి స్వరాకస్మికలక్షణమ్ ।
ఏతి త్సాధారణ ప్రశ్నే మయాప్రోక్తో విశేషతః ।

తా. ఓ పార్వతీ! ఇఁక స్వరాకస్మికలక్షణములను, సామాన్యప్రశ్న
ములను, ప్రశ్నోత్తరములను వచింతు వాలకింపుము.

వృషమాతంగహంసాది వాజికోదండ దుందుభేః ।
ప్రశ్నకాలే శ్రుతే వా దే శుభకృద్దర్శనేఽపివా ।

తా. వృషభము, ఏనుఁగు, హంస, గుఱ్ఱము, ధనస్సు, దుంద
(వాద్యవిశేషము) ఇవి ప్రశ్నసమయమున, గనబడినను, వినఁబడినను
శుభములొసఁగును.

ఇడా చంద్ర స్థిరా వామా పింగళా భానువాహినీ ।
సుషుమ్నా మధ్యమానాడీ శివహాపేణ సంస్థితా ।

తా. ఎడమనాడి చంద్రుఁడు; ఇది స్థిరమయినది, దీనికి "ఇడ" యని
పేరు; కుడినాడి సూర్యుఁడు; ఇది కదలుచుండు స్వభావముగలది. దీని
"పింగళ" యనిపేరు. ఈరెంటికినిమధ్య "సుషుమ్న" యను నాడియుం
డును. దానికి ఉభయమని పేరు.

నచంద్రా దమృతం చాపి సూర్యాదంతః పరం విషమ్ ।
విషం చంద్రేఽమృతం సూర్యేవవిషం చంద్రసూర్యయోః

తా. చంద్ర స్వరమునడుచునపుడమృతముండదు; సూర్యస్వరము
పోవునపుడు విషముండదు. చంద్రునియందు విషమును, సూర్యునియందమృ
తము నుండును. సూర్యచంద్రులిద్దరుఁ గలసినపుడు విషముండదు.

చంద్రే చాంతర్గతే భానూ రవా వంతర్గత శ్శశీ ।
ఆచార్యముఖతో జ్ఞేయం నాన్య శాస్త్రార్థకోటిభిః॥ 5

తా. చంద్రునియందు సూర్యుఁడును, సూర్యునియందు చంద్రుండును
ఉండుట గలదు; ఈరహస్యము గురుముఖమునమాత్రమే గ్రహింపదగినది;
శాస్త్రములెన్ని చదివినను దెలియఁబడదు.

వామో వా దక్షిణో వాథ శీత త్వం ప్రోహ్యతోవహః ।
రవి రుష్ణం వహా త్యార్థ్యం రహస్యం కథితం మయా ।6

తా. వామనాడియయినను, దక్షిణనాడియయినను, శైత్యగుణము
గలిగి క్రిందికి సంచరించినయెడలఁ జంద్రుఁడనఁబడును; ఉష్ణగుణముగలిగించి
మీఁది కెగఁబ్రాకిన యెడల సూర్యుఁడనఁబడును. (జీవరహస్యమును నీకు
జెప్పితిని.

వామదక్షిణయో రేవ శీతలం వహతే మరుత్ ।
తదా సర్వాణి కార్యాణి సాధయే ల్లీలయా వరః॥ 7

తా. చంద్రనాడియయినను సూర్యనాడియయినను మిక్కిలి శీతల
త్వముగలిగించి సంచరించినపుడు, మనుజుఁడు తలపములన్నియు సులభముగా
నెరవేర్చుకొనును.

అథ ఉష్ణం వహే ద్వాయు ర్నైరంతర్యేణ లక్షితః ।
నాశనే త్సకలం విశ్వం కింపున ర్మాన్యతే ఘనమ్॥ 8

తా. వాయులు రెండును అధోముఖముగా సుషుమ్నయందు... యొక్క శిరస్సునందు కొట్టినయెడల లోకములన్నియు నశించును. ... సూచింపబడలేని అంత మేమున్నది?

సూర్యోదయేచ సే చ్చంద్ర సూర్యశ్చంద్రోదయే...
విరుద్ధోదయే మహాహాని మరణసంతాపాదికం భవేత్ ।

తా. సూర్యస్వరోదయమునందు చంద్రస్వరోదయము... చంద్రస్వరోదయ సమయమున సూర్యస్వరోదయమైనను, వి... గము, ఉపద్రవము మనస్సంక్షోభము ఇవి కలుగును.

చంద్ర స్సమాక్షరో ముఖ్య సూర్యోఽథ విషమా...
పూర్ణే ధృతే శుభం విద్యా దగ్ని నిర్గమనేఽపి చ ।

తా. చంద్రస్వర సమాక్షరములు ప్రధానములు; సూర్యస్వర విషమా... క్షరములు ప్రధానములు అగ్నిప్రవేశమునకు పూర్ణనాడి శుభ... శూన్యమయినచో హానికరము.

చంద్ర స్సమస్తు విజ్ఞేయ సూర్యస్తు విషమ స్తథా ।
చంద్ర స్త్రీ పురుష సూర్య శ్చంద్ర కృష్ణో రవి సి...

తా. చంద్రుఁడు సముఁడగును; చంద్రుడు స్త్రీయగును; నల్లని... గలిగియుండును; సూర్యుఁడు పురుషుడగును; తెల్లనిచాయ గలిగియుం...

వామే చైవ సితః పక్షః కృష్ణపక్షస్తు దక్షిణే
నిశా వామగతః ప్రాణా దక్షిణేఽహః ప్రకీర్తితః ।

తా. వామనాడియందు వాయువు సంచరించినయెడల శుక్లప... దక్షిణనాడియందు సంచరించినయెడలఁ గృష్ణపక్షము అగును. ... నాడి రాత్రి యగును సూర్యనాడి పగలగును.

లాభ శ్చంద్రే విజానీయాత్ సూర్యే హానిం వినిర్ది...
మధ్యే చిరాగతం కార్యం నేదితవ్యం ప్రయత్న...

తా. చంద్రనాడియందు ప్రశ్నింపఁగా లాభమును, సూర్యనాడియందుఁ బ్రశ్నింపఁగా నష్టమును, ఉభయ స్వరములందుఁ బ్రశ్నింపఁగా సాధకాలమువిధము తెలిసికొనవలెను.

సూర్యే చ విషమాన్ వర్ణాన్ సమవర్ణా న్నిశాకరే ।
వహే ద్యః పృచ్ఛకే దూతే సదాలాభోఽన్యథా నహి ॥

తా. సూర్యనాడియందలి ప్రశ్న విషమాక్షరములు గలదిగను, చంద్రనాడియందలి ప్రశ్న సమాక్షరములతోఁ గూడినదగును అయియున్నయెడల సర్వదాలాభము కలుగును; అట్లు కాకున్న లాభముండదు.

పక్షే స్వరే చ వారే చ దిక్షు వచ్యా ద్యదా నరః ।
చంద్రేస్యా దథవా సూర్యే తస్య సిద్ధి ర్న సంశయః ॥

తా. రెండుపక్షములందును, వారములందును, స్వరములందును దిశలయందును, ఉండి సూర్యచంద్రులయందు ప్రశ్నింపఁగా కార్యసిద్ధి చేకూరుటకు సంశయముండదు.

క్షణం వామే దక్షిణే చ యదా వహతి మారుతః ।
విషువేన సమో జ్ఞేయ స్సర్వకార్యవినాశనః ॥ 16

తా. క్షణము వామభాగమునను, క్షణము దక్షిణభాగమునను, స్వరము సంచరించినయెడల నది సంక్రమ స్వరమగును; దానివలనఁ గార్యములు నశించును.

క్షణం చంద్రః క్షణం సూర్యః క్షణం వ్యోమ్ని చ వర్తతే ।
అశుభస్య శుభం ప్రోక్తం శుభస్యా ప్యశుభం మతమ్ ॥

తా. క్షణము చంద్రుఁడును క్షణము సూర్యుఁడును, ఆకాశమునను సంచరించినచో నశుభమే శుభముగా మారునని యు శుభమే యశుభముగా మారునని చెప్పఁబడినది.

విషువస్యోదయే యాత్రాం మనసా పి న కారయేత్ ।
యది వా క్రియతే తస్యహాని ర్మృత్యు శ్చ జాయతే ॥ 18

తా. చంద్రము స్వరమున్నపుడు యాత్రను గురించి మనస్సు... యందు తలంపరాదు; ఒకప్పుడు యాత్రార్థమై పయనము చేసినయెడల... వలన నాటి మృత్యుభయము సంభవించును.

యాత్రాయాం ముష్టిహానిస్స్యాత్ కార్యహానిశ్చ...
భ్రష్టనాశో భయత్రాసా సంక్రాంత్యామేవ నిశ్చయః

తా. సంక్రమస్వరమున్నపుడు యాత్రార్థమై పయనము కాగా... కలి ప్రయాణములు బాధయును, కార్యభంగమును వాటిల్లును; హీన... గీమను భయమును గలుగుట నిక్కము.

జీవనే మరణే ప్రశ్నే లాభాలాభే జయాజయే।
విషువే విపరీతం స్యాత్సంస్మరే దీశ్వరం తదా॥

తా. జీవితము, మరణము, లాభనష్టములు జయాపజయములు గురించి సంక్రమస్వరమున ప్రశ్నింపగా విపరీత ఫలితము గలుగును; ఆ... పము నివారించుట కీశ్వర నామ సంస్మరణము చేయుచుండవలయును.

సంక్రమో బహుకాలేస్యాత్సుఖదుఃఖం సమం వదే...
ఉభయాస్తే౽తిచార స్స్యాదపమృత్యు స్సమీపతః

తా. సంక్రమస్వరము బహుకాలము వరకు సంచరించినయెడల... మయినను దుఃఖమయినను సమానముగ చేయుండును కాని ఆయ్యా... యమునందును ఆ స్తమయమునందును విశేషముగా సంచరించినయెడల మృత్యువు సమీపించును.

శ్వాసప్రవేశకాలే తు దూతో జల్పతి వాంఛితమ్।
తస్యార్థసిద్ధి రాయాతి నిర్గమే నాస్తి వల్లభే॥

తా. స్వరప్రవేశ సమయమున దూత ప్రశ్నింపగా వాంఛి... నెరవేరును; అదినిర్గమించు సమయమునఁ బ్రశ్నింపఁగా కార్యసా... గలుగదు.

దక్షిణేన యదా వాయు ర్దూతో రాష్ట్రే జయం భవేత్।
కథం జీవతి జీవో న చంద్రే శుభఫలం లభేత్। 23

తా. సూర్యనాడీ ప్రవేశించునపుడు రాజ్యమునకు సంబంధించిన ప్రశ్న చేయఁగా సారాజ్యమునకు విజయము చెందవచ్చును. చంద్రనాడి ప్రవేశించునపుడు ప్రశ్న చేయఁగా ప్రాణములు నిలుచును శుభప్రదమగు ఫలితము కలుగును.

సంగ్రామే దర్శనే యానే ప్రవేశే క్రూరకర్మణి।
ఆపూర్య కుంభకే వాయుం సర్వకర్మాణి సాధయేత్॥

తా. సంగ్రామమునందును, దర్శనమునందును ప్రయాణమునందును క్రూరకార్యములందును ప్రవేశమునందును కుంభకము చేసినయెడల జయము లభించును.

వాయోరాగమనే పుంసాం కార్యసాధన మేవచ।
గతే ప్రాణే భవేత్పుంసాం సర్వనాశశ్చ సర్వదా॥
ఉభయో రేవ నాడ్యోస్తు అహితః ప్రాణనిర్గమే॥

తా. పురుషులకు వాయువు (శ్వాసము) వచ్చునపుడు ప్రశ్నింపగా కార్యము సాధింపఁబడును; వాయువు పోవునపుడు ప్రశ్నింపగా ద్రవ్యము నష్టమగును. సుషుమ్న అను నాడి నెళ్ళిపోవునపుడడిగిన కార్యములు చెడును.

పూర్ణనాడీగతో దూతో యః పృచ్ఛతి శుభాశుభమ్।
తత్సర్వం సిద్ధిమాయాతి శూన్యే శూన్యం న సంశయః॥

తా. పూర్ణనాడియందుండి దూత యేప్రశ్న చేసినను, కార్యసిద్ధి గలుగును. శూన్యస్థానమునందుండి ప్రశ్నించినయెడలఁ గార్యసిద్ధియు శూన్యమగుట నిక్కము.

స్థితః పృచ్ఛతి సంపూర్ణే పశ్చాచ్ఛూన్యం భవేద్యది।
నిష్ఫలం తద్విజానీయాత్సర్వకార్యేషు సర్వదా॥ 27

తా. పూర్ణస్థానమునందుండి దూత ప్రశ్నింపగా, అ వెంటనే శూన్యస్థానమునందు మొదల వారికి పనులన్నియు వ్యర్థములగును.

ఆదౌ శూన్యం గతః పృచ్ఛే త్పశ్చా త్పూర్ణం భవే[ద్యది]
తదా సర్వార్థ సిద్ధి స్స్యా త్కథితం తు వరాననే।

తా. ప్రథమమున (అనగా దూతప్రశ్న సమయమునందు) శూన్య[స్థాన]మును, అటిమ్మట పూర్ణస్థానముగను మారినయెడల వారికిఁ గార్య[సిద్ధి] కలుగును.

ప్రయోజనం వాంఛతి యస్తు భూపతిస్స్వకాల రేఖా విషువ...
విహాయ దిక్శూల విరుద్ధకాలసంస్థ్య రేమకూలే నుగ...
కుర్యాత్

తా. ప్రయోజనమపేక్షించు రాజా, కార్యార్థియై పోవునపుడు ... రేఖ సంక్రమము, పరిఘ దిక్శూలలు, వారశూలలు, విరుద్ధకాలములు వీనిన్నిటిని విచారించి స్వరము అనుకూలము గానున్నపుడు మాత్రమే ... వలయును.

దూర దేశేహి కర్తవ్యం గమనం తుహినద్యుతౌ।
అభ్యర్ణ దేశే శస్తం చ భాస్కరే చైవ కారయేత్॥

తా. చంద్రస్వరము సంచరించునపుడు దూరదేశములకు గమనము, సూర్యస్వరము సంచరించునపుడు సమీపమునందున్న దేశములకు ... వచ్చును.

పూరకే పూర్ణస్వరః కార్యో రేచకే రేచకస్వరః।
విగ్రహం కలహో ద్వేగే కంటకం చ న విద్యతే।
నివర్తేత సుఖే నైవ సర్వోపద్రవ వర్జితః॥

తా. చంద్రస్వరమునందు పూరకము గావించుకొని ఎడమకాలును ముందుగనిడి నడువవలయును. సూర్యస్వరమునందు రేచకము గావించుకొని కుడికాలును ముందుగనిడి నడువవలయును. అపుడు విరోధము, కలహము, పోట్లుబోటు, ముల్లుగుచ్చుకొనుట మొన్నగు సంకటములు లేవియునుండవు.

సందేహస్థా పృథా మార్గా శూన్యభాగం పరిత్యజేత్।
గమ్యతే పూర్ణభాగేన తన్మార్గం నిశ్చయం భవేత్॥ 32

తా. సరియగునది మార్గమేదియను సందేహము కలిగినపుడు స్వరమును దెలిసికొని, పూర్ణభాగమును బట్టి వెళ్ళగా నదియే గమ్యస్థానమునకుఁ దీసికొనిపోవు బాట యగుట నిశ్చయము.

దిశ శ్చతస్రః పుల్లింగాః స్త్రియ శ్చ విదిశ స్తథా।
దిశ శ్చతస్ర శ్శుభదా విదిశ శ్చాశుభప్రదాః॥ 33

తా. నాలుగుదిక్కులును పురుషులు, నాలుగుమూలలును స్త్రీలు, దిక్కులు శుభంకరములు, మూలలు అశుభంకరములు.

యది బ్రూయా త్తదా దూతః పరచక్ర సమాగతః।
మృగాంకే తు భవే త్సత్య మసత్యం భాస్కరోదయే॥ 34

తా. దూతవచ్చి శత్రుసైన్యము వచ్చినదని చెప్పగా నాసమయమున చంద్రస్వరమున్న నది నమ్మదగినది. సూర్యస్వరమున్న నది నమ్మదగినది కాదు.

పరచక్రం భవే చ్చంద్రే స్వచక్రం దక్షిణోదయే।
పూరకే శుభం విజానీయా దశుభం నిర్గమే తథా॥ 35

తా. ప్రశ్న సమయమున చంద్రనాడియుయున్న నది పరచక్రమగును; సూర్యనాడియుయున్న నది స్వచక్రమగును, స్వరమువచ్చుచున్న శుభమగును, స్వరముపోవుచున్న నశుభమగును.

సుహృద్బంధు నృపాణాంచ హ్యమాత్యసుత దాయినామ్ ।
పూర్ణాంగే ఖలు కర్తవ్యః కార్యసిద్ధి ర్భవే త్తు...

తా. సుహృత్తు, బంధువులు, ప్రభువు, మంత్రి, సుతుండు, శత్రువు ... ప్రశ్నించినపుడు స్వరము పూరకమందున్నచో కార్యసిద్ధియు, సుఖము కలుగును.

అరిచోరా ధమర్ణానా మద్భుతే విగ్రహే తథా ।
కర్తవ్యాః ఖలు శూన్యాంగే జయ లాభ సుఖావహః ॥

తా. విరోధులు, దొంగలు, ఋణదాతలు వీరు అద్భుతము ... గురించియు కలహములను గురించియు శూన్యభాగమునం బ్రశ్నింప జయము, లాభము సుఖముం గలుగును.

పశవ శ్శత్రవో భూపాః ఖలా వా వ్యవహారిణః ।
ఏతే శూన్యగతాస్సౌమ్యాః పూర్ణస్థాస్స్యుర్భయంకరా...

తా. పశువులు, శత్రువులు, రాజులు, దుర్మార్గులు, వ్యవహారము ... వీరి గురించి శూన్యభాగమునందు ప్రశ్నించిన సౌమ్యులగుదురు (స్వరము పోవుచుండు) పూర్ణభాగమునందు ప్రశ్నించిన వీరు భయంకరులగుదురు.

జయే చోరాగమే వైరి భయే స్యా త్పూరకే ద్వయే ।
నిర్గమే స్యాత్తథా సౌమ్యం శూన్యే చైవ శుభావహమ్ ॥

తా. జయము, దొంగలరాక, శత్రుభయము, వీనిని గురించి వాయువు రెండును పూరకమందు ప్రశ్నింపగా, స్వరము పోవునపుడు సౌమ్యము ... శూన్యమందున శుభమును చేకూరును.

చోరో౽సౌ నేతి విజ్ఞానే ద్వయే పూర్ణే చ నిశ్చయః ।
తస్కర స్స్యా న్నిర్గమే చ శూన్యేనై వేతి భాషితమ్ ॥

తా. దొంగను నిర్ణయించుటకు, నాడులు రెండును పూర్ణ ... మున్నను స్వరముపోవుచున్నను, దొంగవాడే యని గ్రహింపవలెను. శూన్యమయినవాడు దొంగకాడు.

చంద్రసూర్యస్వరాభ్యాసం యో వా నిత్యం కరిష్యతి ।
అతీతానాగతం జ్ఞానం తస్య హస్తగతం సదా ॥ 41

తా. చంద్రసూర్యస్వరాభ్యాసమును సర్వదా చేయువాడు, అతీతానాగత జ్ఞానమును హస్తగత మొనరించుకొనును.

వ. ఇత్యుమామహేశ్వర సంవాదే స్వరచింతామణౌ స్వరాకస్మిక సాధారణప్రశ్న ప్రకరణం నామ సప్తమో౽ధ్యాయః.

తా. ఇది ఉమామహేశ్వర సంవాదమయిన స్వరచింతామణి యందలి స్వరాకస్మిక సాధారణప్రశ్న ప్రకరణమనబడు సప్తమాధ్యాయము.

అష్టమో౽ధ్యాయః

అష్టమాధ్యాయము

అథ వక్ష్యే మహాదేవి! వారస్వర మనుత్తమమ్ ।
యస్య విజ్ఞానమాత్రేణ సర్వసిద్ధికరం భవేత్ ॥ 1

తా. ఓ పార్వతీ! నేను నీకు వారస్వరము వివరించుచున్నాను. ఈ యుత్తము విజ్ఞానము కలవానికి సర్వకార్యసిద్ధి కలుగును.

వారే వారబలం ప్రోక్తం పక్షే చైవ దినత్రయమ్ ।
అయనే త్రిదినం ప్రోక్తం మబ్దే చాష్టదినం భవేత్ ॥ 2

తా. వారమునకొక వారమును, పక్షమునకు మూడుదినములును, అయనమున మూడుదినములును, సంవత్సరమునకు ఎనిమిది దినములును బలమని తెలియవలెను.

బలం చతుర్విధం ప్రోక్తం వారపక్షాయనాబ్దకమ్।
ఏవం స్వరబలం దేవి శకునం తదనన్తరమ్॥

తా. ఓ పార్వతీ! బలము, వారబలము, పక్షబలము, ఆయనబల సంవత్సరబలము అని నాలుగువిధములు, ఈ క్రమముననుసరించి, స్వ ముని పిమ్మట శకునబలమును వచింతును.

బాహ్య మాభ్యంతరం చైవ కాలమానం ద్విధామత
చంద్రభాస్కర చారేణ జాయతే ఖలు నాన్యథా।

తా. కాలమానము బాహ్యమనియు నాభ్యంతరమనియు రెం విధములు, ఇవి సూర్యచంద్రగతుల ననుసరించి కలుగుచున్నవి

బాహ్యం బ్రహ్మాండ మిత్యుక్తం పిండ మాభ్యంత
మతమ్

బోధకాలే చ పిండశ్చ బ్రహ్మాండం భాస్కరోదయే।

తా. బాహ్యమునకు బ్రహ్మాండమనియు నాభ్యంతరమునకు డాండమనియు పేర్లు. పిండాండము బోధకాలమగును. బ్రహ్మాం సూర్యోదయమగును.

భానుః కుజో గురుశ్చేతి వారా స్సూర్యస్య కీర్తితాః॥
సోమో బుధో భృగుశ్చేతి వారా శ్చంద్రస్య కీర్తితాః॥

తా. ఆది మంగళ గురువారములు సూర్యస్వరములు, సోమ శుక్రవారములు చంద్రస్వరములు,

నపుంసక శ్శనేర్వార స్సూర్యచంద్రాత్మకో భవేత్।
తస్మా దహని సూర్యస్తు రాత్రౌ శశి రితి స్మృతిః॥

తా. శనివారము నపుంసకము, అది సూర్యచంద్ర స్వరా కనుక పగటిపూట శనివారమున సూర్యుడును, రాత్రియందు చంద్రు ఫలించును.

స్వాపకాలే చ యా నాడీ తస్యాం నాడ్యాం శయీతవా।
బోధకాలే చ యా నాడీ తయోత్తిష్ఠే ద్విచక్షణః॥ 8

తా. నిద్రవచ్చినప్పుడే నాడి నడచుచుండునో, ఆ నాడియందే పరుండవలెను మేల్కొనునప్పుడే నాడి నడచుచుండునో ఆ నాడియందే మేల్కొనవలెను.

సుప్తికాలస్వరో మృత్యుః బోధకాలస్వర శ్శుభమ్।
తస్మా దేకస్వరం త్యక్త్వా భిన్నే సిధ్యతి నాన్యథా॥ 9

తా. సుప్తికాలస్వరము మృత్యువనియు, బోధకాలస్వరము శుభమనియు వ్యవహరింపబడును; కనుక సుప్తిబోధములయందు నొకేస్వరము గాక, భిన్న స్వరమునందే కార్యములు ఫలించును.

భానువారే యథా భాను స్సోమవారే చ చంద్రమాః।
ఉషఃకాలే చోదయే చ భవే చ్ఛ్రీస్సర్వతోముఖీ॥ 10

తా. ఆదివారమున ఉషఃకాలమున సూర్యస్వరమును, సోమవారమున ఉషఃకాలమున చంద్రస్వరమును నడచిన సర్వతోముఖమగు సంపద కలుగును.

భానువారే భానునాడీం సాయం సుప్తే విలక్షయేత్।
సోమవారే సోమనాడీం సాయం సుప్తే విలక్షయేత్॥ 11

తా. సూర్యునివారమున సూర్యస్వరమును, చంద్రునివారమున చంద్రస్వరమును, సాయంకాలమునను నిద్రాసమయమునను రక్షింపవలెను.

ఉషఃకాలశ్చ మధ్యాహ్న స్సాయంకాల ఇతి త్రిధా।
కాలత్రయే స్థితం దృష్ట్వా స్వరం వక్ష్యే ఫలం తథా॥

తా. ఉషామధ్యాహ్న సాయంకాలసమయములందున్న స్వరములకు ఫలమును చెప్పుచున్నాను.

ఏకకాలే స్వరే భిన్నే సా తిథి స్సఫలా భవేత్ ।
ద్వితీయే చ స్వరే భిన్నే సా ఫలార్ధఫలా భవేత్ ।
తృతీయే చ స్వరే భిన్నే మధ్యమం చ ఫలం భవేత్ ।

తా. ఒకసమయమున స్వరము భిన్నమయిన దినమందు ఫ... కలుగును; రెండవసమయమున భిన్నమయిన సగముఫలము ... మూడవసమయమున భిన్నమయిన మధ్యమఫల మగును.

త్రికాలే చ స్వరే భిన్నే పూర్ణం తిథిఫలం భవేత్ ।
యస్మిన్కాలే స్వరో నాస్తి తస్య హాని స్తదా భవే...

తా. మూడు కాలములయందును స్వరము భిన్నమయిన ... ఫలము కలుగును; స్వరము లేని కాలమున ఫలము కలుగదు.

వారే చింతితం కార్యం స్యాత్ స్వస్థే వర్తతే స్వరః ।
అన్యత్ర కార్యసిద్ధి స్స్యాత్ అన్యథా వర్తతే స్వరః ।

తా. వారస్వరము స్థిరముగ నడుచుచున్నయెడల ఆ వార... దంకెట్టిన పనియెల్ల నెఱవేరును; ఇతర స్వరము నడిచిన యెడ... పనులు [illegible].

చంద్రభాస్కరయో ర్వారే జీవా చంద్రే చ భాస్క...
విపరీతే భవే న్మృత్యు స్సత్య మేత ద్వరాననే ।

తా. ఓ పార్వతీ! సోమవారము చంద్రస్వరమును, ఆదివారము ... స్వరమును, ఉన్నయెడల నవి జీవస్వరములనియు; విపరీతములయిన మృ... స్వరములన్నియు, చెలంగబడును.

యస్మిన్కాలే యదా నాడీ అహోరాత్రం వహే త్స...
శుభస్స్యా ద్యశుభం ప్రోక్త మశుభస్య శుభం ...

తా. ఏవారమున నేస్వరమో, అది రాత్రింబవళ్ళున్నచో శుభ... మూలకు శుభమనియు, నశుభకార్యములకు నశుభమనియు దెలియవ...

సోమవారే యదా భానుః భానువారే చ చంద్రమాః ।
అశుభం తద్దినం దేవి రుజా హాని స్తు జాయతే । 18

తా. సోమవారమునందు సూర్యనాడియు, సూర్యవారమునం జంద్రనాడియు నున్నదిన మశుభప్రదము, వ్యాధికరము నగును.

సోమవారస్య రాత్రౌ తు వర్తతే యది భాస్కరః ।
భాస్కరస్య ప్రభాతే తు చంద్రమా మధ్యమం ఫలమ్ ।

తా. సోమవారము నాఁటి రాత్రి సూర్యస్వరమును, సూర్యవారము నాఁటియుదయమున సోమస్వరమున వర్తించినయెడల మధ్యమఫలము కలుగును.

భాస్కరస్య చ రాత్రౌ తు వర్తతే యది చంద్రమాః
చంద్రమసః ప్రభాతే చ భాస్కర స్తు మృతి ర్భవేత్ ।

తా. ఆదివారము నాఁటి రాత్రి నిద్రాసమయమున చంద్రస్వరమును, సోమవారము నాఁటి యుదయమున సూర్యస్వరమును ఉన్నయెడల మరణము కలుగును.

ద్వికాలయో ర్భవే చ్చంద్ర స్సూర్యయో ర్నాతిమాదిశేత్
ద్వయో రేవ భవే త్సూర్య ఆత్మనో న బలం భవేత్ ।

తా. సుప్తికాల బోధకాలములయందుఁ జంద్రస్వరమున్నయెడల కలహించువారిరువురును మరణింతురు; సూర్యస్వరమున్నయెడల వారు బలముండరు.

సుప్తే చ చంద్రసూర్యౌ వా బోధే చ ద్వౌ స్వరౌ తథా
ఉభయో ర్ద్వంద్వయుద్ధే తు జీవితం చ భవే ద్ధ్రువమ్ ।

తా. సుప్తిబోధకాలములందు రెండుస్వరములున్నచో, ద్వంద్వయుద్ధమున నిరువురును జీవించుట నిశ్చయము.

సుప్తౌ బోధే ద్వయోశ్చైవ సూర్యచంద్రప్రవర్తనే।
యుద్ధకాలే ద్వయో రేవ నిస్సందేహో మృతి ర్భవే

తా. సుప్తికాలమున సూర్యస్వరముండి పోరలి చంద్రస్వరమై కాలమున వర్తించుచున్నయెడల యుద్ధమున నిస్సంశయముగ ఇద్దరకును మరణముకలుగును.

సుప్తికాలే స్వరం ద్వంద్వం బోధకాలే నిశాకర।
యుద్ధకాలే ఉభావేవ మహాఘాతేపి జీవితః॥

తా. సుప్తికాలమున నుభయస్వరములుండియు బోధకాలమందు చంద్రస్వరమే యుండుటయు జరిగినయెడల యుద్ధమున గాయములు తగిలినను, ఇరువురు బ్రతుకుదురు.

సుప్తివేళాస్వరం ద్వంద్వం బోధకాలే చ భాస్కరః।
యుద్ధకాలే జయో నాస్తి పరాజితఫలం భవేత్।

తా. సుప్తికాలమునందు రెండు స్వరములుండి, బోధకాలమందు సూర్యస్వరమే యున్నయెడల యుద్ధమున నిరువురకును జయముండదు. ఓడిపోవుదురు.

సుప్తౌ నిశాకరశ్చైవ బోధే సూర్యనిశాకరౌ।
యుద్ధే జిత్వా మృతస్తు స్యాత్కార్యస్యావంతరం తథా।

తా. సుప్తికాలమున చంద్రస్వరమును, బోధకాలమున సూర్యస్వరము పోరలి చంద్రస్వరమును అయినయెడల యుద్ధమున జయమును, తరము మృతియుం గలుగును.

సుప్తౌ దివాకరశ్చైవ బోధే చంద్రదివాకరౌ।
యుద్ధే జిత్వా తదా భంగీ కార్యం భూత్వా లయం భ

తా. సుప్తికాలమందు సూర్యస్వరమును, బోధకాలమందు చం స్వరము పోరలి సూర్యస్వరమును అయినయెడల యుద్ధమునందు జేంచును.

ప్రసుప్తాచైకనాడీ చ నిద్రామధ్యేఽన్యనాడికా।
ప్రబోధయతి వేగేన తదాతి నికటే రిపుః॥

తా. సుప్తికాలమం దొకస్వరముండి, నిద్రించునప్పుడు పోరలి మరి యొక స్వరముగునయెడల స్వరలో మేల్కొనును; అప్పుడు వానికి చెంతనే శత్రువుండుట నిశ్చయము.

సుస్వరా వామనాడీ స్యా ద్దేహో రిపుస్తదా గతః।
బహుధా సూర్యనాడీ స్యా త్తదాతి నికటే రిపుః॥ 29

తా. వామనాడి యొక్కటియే సుస్వరమై నడిచినయెడల శత్రువు సమీపించె ననియు, సూర్యస్వర మనేకవిధములుగా నడిచినయెడల చెంతనే శత్రువున్నాడనియుం దెలిసికొనవలెను.

మరణం త్రాసనంయుక్తం ప్రాణాంతిక మథాపి వా।
ఏవం చంద్రోదయే దృష్టే బంధమోచన మేవ చ॥ 30

తా. మరణమును, భయమును, గలుగును. చంద్రస్వర మిట్లే కనంబడిన యెడల బంధవిముక్తి కలుగును.

యుద్ధయాత్రాదికం వక్ష్యే త్వన్యోర్వ్యాఽజ్ఞాత శ్చరేచ్ఛృతి।
ఏతత్సత్యం మయా దేవి రహస్యం కథితం తవ॥ 31

తా. సూర్యస్వరము తోలుదెలుగక, వర్తించుచుండగా, చంద్రస్వర మెడమప్రక్కను నడచుచున్నయెడల యాత్రాయుద్ధములు వర్తించుచు; ఈ రహస్యమును నీకుం దెలిపితిని.

వర్జయే త్స్వరశూలాం చ వారశూలాం చ నిందితామ్।
కపాలం కాలరాహుం చ కాలరేఖాం చ వర్జయేత్॥
యోగినీం చ పరిత్యజ్య యాత్రా భవతి సిద్ధిదా॥ 32

తా. స్వరశూల, వారశూల, కపాలము, కాలరాహువు, కాలరేఖ, యోగిని యున్నను దోషములువిడిచి యాత్ర పక్రమించిన సిద్ధించును.

వామనాడీప్రవాహే తు న గచ్ఛేత్ పూర్వ ముత్తరే
రాహు స్తిష్ఠతి తత్రైవ జయే భంగః ప్రజాయతే ॥

తా. వామనాడియందు తూర్పు, ఉత్తరదిక్కులు స్వరో... అక్కడ రాహువుండును, ఆ దిక్కులంబట్టి వెళ్ళిన నపజయము కలు...

దక్షిణాయాః ప్రవాహే చ న గచ్ఛే ద్యామ్యపశ్చిమే
పరిఘా తిష్ఠతే తత్ర హాని ర్మృత్యుశ్చ జాయతే ।

తా. సూర్యనాడియందు పశ్చిమ దక్షిణదిశలు స్వరోగాల, అక్క... పరిఘయుండును గనుక, వెళ్ళినయెడల హాని మృత్యువులు గలుగును.

గురౌ చ దక్షిణా శూలా ఉత్తరా బుధభౌమయోః ।
మృగాంకమందయోః పూర్వా పశ్చిమా భానుశుక్రయో...

తా. గురువారమునకు దక్షిణమును, మంగళ బుధవారముల కుత్తర... శని సోమవారములకు తూర్పు, ఆది శుక్రవారములకుఁ బడమరయు ... శూలలగును.

సమ్ముఖం వారశూలాయా వామం హానికరం సదా ।
విముఖం దక్షిణం భాగం సర్వసిద్ధికరం పరమ్ ॥

తా. వారశూల కెదురుగాను, ఎడమప్రక్కగాను పోవుట ... కరము; వెనుకప్రక్కయును, దక్షిణదిశయును మిక్కిలి లాభదాయకము...

స్థిరవారాచ్చ పూర్వాదిగణితం సంస్థిత శ్శనిః ।
శనిస్థితదిశం హిత్వాగత్వా తు సుఖ మాప్నుయాత్ ॥

తా. శనివారమునుండి తూర్పు మొదలుచేసికొని లెక్కిం... వచ్చినవారమునకు, వచ్చినదిక్కున శనియుండును; గనుక నాదిక్కు... తక్కినదిక్కులందుఁ బోవచ్చును.

తిథి ర్భద్రే ముఖం ప్రోక్తం తిథి ర్వేదే కపాలకమ్ ।
తిథిరష్టాదశే ఖడ్గ మాదినాథస్య చాలనమ్ ॥

తా. తిథిని పదునాలుగింటితోఁ జేర్చి దిక్సంఖ్యచే భాగింపఁగా వచ్చిన శేషము ముఖమనఁబడును; తిథిని నాలుగుతోఁ జేర్చి దిక్సంఖ్యచే భాగింపఁగా వచ్చిన శేషము కపాలకమనఁబడును; తిథిని పదునెనిమిదితోఁ జేర్చి దిక్సంఖ్యచే భాగింపఁగా వచ్చిన శేషము ఖడ్గమనఁబడును. దీనినే ఆదినాథుని చలనమందురు.

తస్యైవ సమ్ముఖం వామం గత శ్చే న్మ్రియతే నరః ।
దక్షిణే పృష్ఠభాగే చ జయతే నాత్ర సంశయః । 39

తా. ఆదినాథుని కెదురుగాఁగాని, ఎడమవైపునగాని, ప్రయాణము చేసినవాడు మరణించును. వెనుకవైపునగాని, దక్షిణముగాఁగాని ప్రయాణ మొనరించిన దప్పక జయము గలుగును.

రవౌ గురౌ చ పూర్వస్థ స్సోమే శుక్రే చ దక్షిణే ।
భౌమే చ పశ్చిమే తిష్ఠే చ్ఛనౌ సౌమ్యే చ ఉత్తరే ।
కాలరాహుః ప్రవర్తేత తద్దినం వర్జయే ద్బుధః । 40

తా. కాలరాహువు రవి గురువారములయందు తూర్పునను, సోమ శుక్రవారములయందు దక్షిణమునను, మంగళవారమున పడమటను, శని బుధవారములం దుత్తరమునను ఉండును. కనుక పండితుఁ డాయాదినములయం దాయా దిక్కులకుఁ బోఁగూడదు.

శక్తిరూపీ స్థిత శ్చంద్ర శ్శివరూపీ దివాకరః ।
శశిభాస్కరయోర్మధ్యే కాలరేఖా విధీయతే । 41

తా. చంద్రుఁడు శక్తిరూపుఁడును, సూర్యుఁడు శివరూపుఁడును అగును, చంద్రసూర్యులకు మధ్య కాలరేఖ యుండును.

వామే చ వాయు మగ్నిం చ న కార్యం గమనం బుధైః ॥
గచ్ఛే ద్యది తథా మోహాత్ బ్రహ్మాపి న నివర్తతే ॥

తా. కాలరేఖయందలి చంద్రస్వరము వాయవ్యాగ్నులకు ... యందు వాయవ్యాగ్నేయములను వెళ్ళగూడదు. వెళ్ళినచో ... తప్పక ప్రమాదకరమగును.

ప్రతిపన్నవమీ పూర్వే ద్వితీయాదశమోత్తరే।
తృతీయైకాదశీ చాగ్నౌ చతుర్ద్వాదశి నైరృతే।
పంచత్రయోదశీ యామ్యే పశ్చిమే షట్చతుర్దశీ।
సప్తమీపూర్ణిమా వాయౌ వీశే దర్శోఽష్టమీ శి...

తా. పాడ్యమి నవమి తిథులందు తూర్పును, విదియ దశమి తి... ఉత్తరమును, తదియ ఏకాదశి తిథులు ఆగ్నేయమును, చవితి ద్వా... తిథులకు నిరృతియును, పంచమి, త్రయోదశి తిథులకు దక్షిణ... షష్ఠి, చతుర్దశి తిథులకు పడమటయును, సప్తమి, పౌర్ణమి తిథులకు వా... వ్యమును, అష్టమి, అమావాస్య తిథులకీశాన్యమును శూలలగును.

పూర్వే జ్యేష్ఠాధనిష్ఠా చ యామ్యేఽశ్వి శ్రవణం ...
పశ్చిమే పుష్యరోహిణ్యౌ హస్తా ఫల్గుని కోత్తరే।
ఏతన్నక్షత్రశూలానాం యాత్రాయాం మరణం ధ్రు...

తా. జ్యేష్ఠాధనిష్ఠలు తూర్పునందును, శ్రవణాశ్వినులు ద... నందును, పుష్యమి రోహిణులు పడమరయందును, హస్త పుబ్బ... రినా నందుచు శూలలగును. ఆయా నక్షత్రములయందు దాయా దిక్కు... పోయిన మరణము కలుగుట నిశ్చయము.

మిథునతులకుంభాః ప్రాక్కర్కిమీనాలియామ్యే।
వృషభయువతినక్రా ఉత్తరే శూలమేతత్।
ధనురజమృగరాశ్యః పశ్చిమే నైవ యాత్రా।
సకలమునిమతం స్యాత్ సర్వకార్యేషు నష్టమ్॥

తా. మిథున, తుల, కుంభ లగ్నములు తూర్పునందును, కటక, మీన, వృశ్చికములు దక్షిణమునందును, వృషభ, కన్యా, మకరములు ఉత్తరమునందును, మేష సింహ ధనస్సులు పడమరయందును శూలలు, ఈలగ్నశూలల యందుఁ ప్రయాణముచేసినచో పనులన్నియుఁ జెడగును.

వామజా ఖండితా భూత్వా వర్తతే స్వగృహే స్వరః।
తదా సమపదం కృత్వా స్థిత్వా స్వాన్నిర్గతో జయేత్॥ 47

తా. వామనాడి ఖండితమై వర్తించునపుడు మనుజుడు పూరక మాచరించి అడుగులు సమముగానుంచి, కొంతసేపు కదలకుండ నిలిచి, తన గృహమునుండి బయలుదేరిన జయముపొందును.

అఖండా నిర్గతా ఖండా యామ్యా స్యాత్పూరతః పదమ్।
కృత్వా వినిర్గతో గేహాత్ సర్వాన్ జయతే పుమాన్॥

తా. సూర్యనాడి యఖండముగ వర్తించినయెడల ప్రయాణము చేయఁగోరు మనుజుడు రేచకముచేసి, కుడిపాదము ముందుంచి, గృహము దాటిన శత్రువుల నందఱిని జయించును.

రవౌ వేదాదశపదం సోమే దశపదం స్మృతమ్।
కుజే నవ బుధే చాష్టౌ గురౌ సప్త భృగౌ చ షట్॥
మందే పంచపదం ప్రోక్తం పాదసంఖ్యా ఇతీరితా॥ 49

తా. ఆది సోమ మంగళ బుధ గురు శుక్ర శనివారములందుఁ గ్రమముగా పదునాల్గు, పది, తొమ్మిది, ఎనిమిది, ఏడు, ఆఱు, అయిదు, అడుగులమేర నిలిచి ప్రయాణముచేసిన శుభమగును.

వ ఇత్యుమామహేశ్వర సంవాదే స్వరచింతామణౌ వారస్వరలక్షణం నామాష్టమోఽధ్యాయః

తా. ఇది ఉమామహేశ్వర సంవాదమయిన స్వరచింతామణియందలి వారస్వర లక్షణమనఁబడు అష్టమాధ్యాయము.

నవమో௨ధ్యాయః

నవమాధ్యాయము

అథ వక్ష్యే మహాదేవి పక్షమాసబలం క్రమాత్ ।
పక్షే తు త్రిదినం ప్రోక్తం మాసే పంచదినం మతమ్ ।

తా. ఓ పార్వతీ! ఇక పక్షబలమును, మాసబలమును, క్రమముగా [illegible] తెల్పెదను; పక్షమునకు మూడుదినములును, మాసమునకు అయిదుదినము[illegible] చెప్పబడెను.

ఆదౌ చంద్రస్సితే పక్షే భాస్కరస్తు సితేతరే ।
ఏవం పక్షే సమం జ్ఞేయం త్రిదినేషు స్వరోదయమ్ ।

తా. శుక్లపక్షపాడ్యమి మొదలుకొని మూడుదినములు చంద్రుడును, మూడుదినములు సూర్యుడును, కృష్ణపక్షపాడ్యమి మొదలుకొని మూడు దినములు సూర్యుడును, మూడుదినములు చంద్రుడును ఈరీతిగా క్రమము తప్పకుండ నాసికాస్వరము మూడేసిదినముల చొప్పున సంచరించుచుండును.

ఏకాహ్నస్తు బలం పంచ త్రిదినస్య త్రిపంచకమ్ ।
యస్మిన్ దినే స్వరో నాస్తి తద్దినే పంచ నిష్ఫలమ్ ।

తా. దినమున కయిదుదినముల బలమును, మూడుదినములకు పదునైదు దినముల బలము కలిగియుండును; స్వరములేని దినము అయిదు వ్యర్థము.

సితే ప్రతిపదాద్యాసు పంచసంఖ్యేషు చంద్రమాః ।
దినేషు లక్షిత స్సమ్యక్ మాసే బల ముత్తమమ్ ।

తా. శుక్లపక్షపాడ్యమి మొదలుకొని వరుసగా నయిదుదినములు చంద్రస్వరము లక్షితమయినయెడల మాసమునందు బలముత్తమమై యుండును.

మాసాదిపంచదివసే దినైకస్య బలాని షట్ ।
పక్షస్యైవ బలం తస్య త్రిమాసస్య బలం స్మృతమ్ ॥ 5

తా. నెలమొదట అయిదుదినములకును దినమునకు ఆరుబలములు, పక్షమునకును, నెలకును చెప్పబడెను. ఈ రీతిని మాసబలము తెలియంగవలెను.

దక్షిణాం స్యాత్స్వరమానం వామం స్యాదుత్తరాయణమ్ ।
సుషుమ్నాయాం భవత్యేవం మధ్యే వై షణ్మాసికమ్

తా. దక్షిణాయనమందు కర్కాటక సంక్రాంతియగును; అది సూర్యునికై సూర్యస్వరముగా చెప్పబడెను. ఉత్తరాయణము మకరసంక్రాంతి యగును; అది చంద్రునికై చంద్రస్వరముగా చెప్పబడెను. ఈ రెండు స్వరముల నిట్లు చూచినతరువాత నాలుప్రమాణముల బట్టి సంక్రమస్వరము తెలియంగవలయును.

న స్పందతే చ విషువం యుగపచ్చాయనద్వయే ।
స సద్యో నిధనం యాతి బహుధాపి చ రక్షితః ॥ 7

తా. రెండు ఆయనములయందును సంక్రమస్వరము పరువక నిలిచిన యెడల నా మనుష్యుడు వెంటనే మరణించును కాని బహుధంగుల రక్షించినను బ్రతుకడు.

తులామేషస్థితే భానౌ విషువత్తత్ప్రకీర్తితమ్ ।
పరీక్షేత తదా తత్త్వం కాలం స్వస్య పరస్య చ ॥ 8

తా. తులామేష సంక్రాంతులయందు సూర్యుడున్నపుడు విషువత్ అగును. ఆ సమయమున దినమే గాని, రాత్రియే గాని, కాలనిర్ణయము గావించుకొనకలసినతో తత్త్వశోధన చేయవలెను.

అనేన విధినా యస్య ప్రవాహౌ శశిసూర్యయోః।
స లభే ద్విమలం జ్ఞానం ధనధాన్య పశుప్రజాః॥

తా. మేషసంక్రాంతులయందు చంద్రసూర్య స్వరము... తెలిసినవాడు స్వచ్ఛమయిన జ్ఞానమును; ధనధాన్యములను, పశు... సంతానమును బడయును.

మేషసంక్రాంతి వేళాయాం వాయుతత్త్వం వహే ద్యది।
ఉత్పాతోపద్రవౌ భీతి రల్పవృష్టిః ప్రకీర్తితా॥

తా. మేషసంక్రాంతి సమయమున వాయుతత్త్వము నడిచిన ఉత్పాతములు, ఉపద్రవములు, భయము, అల్పవర్షము గలుగును.

దుర్భిక్షం రాష్ట్రభంగశ్చ రోగోత్పత్తిశ్చ దారుణా
అల్పా వసుంధరా వృష్టి రగ్నితత్త్వం వహే ద్యది।

తా. ఆ మేషసంక్రాంతి సమయమున తేజస్తత్త్వము నడిచిన... కరవు, రాష్ట్రవిచ్ఛిన్నము భయంకరవ్యాధులు, అల్పవృష్టియు గలుగును.

సుభిక్షం రాష్ట్రవృద్ధిశ్చ వసుధాయాం క్రమా ద్యది
బహువృష్టి స్సుసౌఖ్యం చ జలతత్త్వం వహే ద్యది।

తా. పృథ్వీతత్త్వము నడిచినచో, సుభిక్షము, రాష్ట్రాభివృద్ధి... గును, జలతత్త్వము నడిచినయెడల విశేషవర్షమును, సుఖమును...

మేషసంక్రాంతివేళాయాం వ్యోమతత్త్వం వహే ద్యది
తదా సర్వం హి శూన్యం స్యా త్సస్యాదే రసంభవం

తా. మేషసంక్రాంతిసమయమున ఆకాశతత్త్వము నడిచిన సర్వశూన్యమగుటయు పంటలు నశించుటయు జరుగును.

శృణు దేవి ప్రవక్ష్యామి అబ్దస్యైవ మను క్రమమ్
తస్యాస్తా తత్స్వరం తత్త్వం సితం సిద్ధికరం ఫలమ్

తా. ఓ పార్వతీ! వినుము—ఇక సంవత్సరఫలములు తెలియజేయుచున్నాను; సంవత్సరాదియందుండు స్వరతత్త్వఫలములంగూడ వచించుచున్నాను.

సంవత్సరే దివా స్పష్టా వయనే దినపంచకమ్।
పక్షే త్రీణి దినా న్యేవ వారే వారం బలం మతమ్॥ 15

తా. సంవత్సరమున కిరువదిదినములును, అయనమున కయిదుదినములును, పక్షమునకు మూడుదినములును, వారమునకు వారమును స్వరబలమును తెలిసికొనవలెను.

అమాయాశ్చైవ భూతాయా మధ్య స్సంధి రితీర్యతే।
ప్రతిపత్యతి తత్సంధౌ స్వరం నష్టం బలం తథా॥ 16

తా. అమావాస్యారంభమునకును, చతుర్దశియొక్క అంతమునకునుగల మధ్యకాలమునకు సంధియని పేరు; సంధివేళ స్వరము నష్టమయినయెడల ఫలము శుభమయినదికాకుండును.

యథా కాలాదికం నష్ట మభావా చ్చంద్రసూర్యయోః।
తస్మా త్సంధిబలం ముఖ్యం వత్సరాదిబలాదిమమ్॥ 17

తా. సూర్యచంద్రులు లేనియెడల కాలము నష్టమగువిధమున, స్వరములేకున్నచో సంధియు నష్టమగును; కావున సంవత్సరాది బలముకంటె సంధిబలమే ముఖ్యమైనది.

భూతాంతే చంద్రమా లక్ష్యే దమాదౌ భానురేవ చ।
వర్తతే యస్య తస్యాయు స్సంపూర్ణం వత్సరావధి॥
విపరీతం యదా యస్య తస్య హాని ర్మృతి ర్భవేత్॥ 18

తా. చతుర్దశియొక్క అంతమునందు చంద్రుడును, అమావాస్యారంభమునందు సూర్యుడును నడిచినయెడల వారికి ఆ సంవత్సరము వరకు ఆయువుపూర్తిగా నుండును; వారికి తలక్రిందయినయెడల హాని మృత్యుభయములు కలుగును.

సుప్తికాలే భవే ద్భాను ర్బోధకాలే చ చంద్రమాః।
సంవత్సరాదా లక్ష్యాణి త్రిదినాని తతః పరమ్।
దినాని పంచ వారాణా మేవ మష్టసు లక్షయేత్ ।

తా. సంవత్సరాంతము నందలి యమావాస్య మొదలుకొని మూఁడు దినములు, రాత్రి నిద్రాసమయమున సూర్యస్వరమును, ఉదయ దినములు జంద్రస్వరమును జూడవలెను. పిమ్మట ఐదు దినములను ఆపిమ్మట ఎనిమిది దినములను వారస్వరమును గనుంగొనవలయును.

విధూదయే ద్వితీయాయాం పుంసాం సేయది చంద్రమా
తదా జీవతి జీవో౽సౌ యావత్సంవత్సరం ధ్రువమ్।

తా. సంవత్సరాది విదియనాఁడు చంద్రోదయసమయమున మను శరీరమునందు జంద్రస్వరమున్నయెడల వానికి ఆ యేఁడు ఆయుర్భయ ముండకుండుట నిక్కము.

ఇత్యాది సానుకృష్టస్య ఆయు స్సంపూర్ణ మీరితమ్।
ఆదావష్టదినస్యాథ లక్షణం వక్ష్యతే స్ఫుటమ్ ।

తా. సంవత్సరాది క్రమముగఁ జంద్రస్వర మెవనికిఁ గనఁబడునో వానికి పూర్ణాయువుండును. ప్రథమదివసము మొదలుకొని ఎనిమిది దినముల కలుగు ఫలమును జక్కఁగా వివరించెదను. వినుము.

ప్రథమే కలహప్రాప్తి ర్ధననాశో ద్వితీయకే।
తృతీయే చ ప్రయాణ స్తు మిత్రహాని శ్చతుర్థకే।

తా. పాడ్యమినాఁడు స్వరము తప్పినయెడలఁ గలహప్రాప్తి, విదియ నాఁడయిన ధననాశనము, తదియనాఁడయిన ప్రయాణము, యందు స్నేహితుల కాపదయుఁ గలుగును.

పంచమ్యాం దేశవిధ్వంసః షష్ఠ్యాం దేశాధిపక్షయః
సప్తమ్యాంతు మహావ్యాధిరష్టమ్యాంమృత్యురాది

తా. పంచమినాఁడయిన దేశము ధ్వంసమగుటయు, షష్ఠినాఁడయిన రాజు చచ్చుటయు, సప్తమినాఁడయిన మహావ్యాధియు, నష్టమినాఁడయిన మరణమును గలుగును.

ఆదౌ వారస్వరం పశ్యే త్తత్త్వం చ తదనంతరమ్ ।
స్వరహీనదినం తత్త్వం శుభహీనం శుభావహమ్ । 24

తా. ప్రథమమున వారస్వరమును జూచి, పిమ్మట తత్త్వమును జూడవలెను; వారస్వరహీనదివసమున నశుభతత్త్వము శుభప్రదమగును.

తేజ స్తత్త్వే త్వనావృష్టి ర్వాయుతత్త్వే త్వనామయమ్ ।
ఆకాశే సర్వశూన్యాని తోష స్స్యా చ్చ మహీజలే। 25

తా. తేజస్తత్త్వమునం దనావృష్టియు, వాయుతత్త్వమునందు ఆరోగ్యమును, ఆకాశతత్త్వమునందు సర్వశూన్యమును, పృథ్వీజలతత్త్వము లందు సంతోషమును గలుగును.

చంద్రే పృథ్వీ జలం సౌమ్యం సూర్యే ఖం తేజమారుతమ్।
తదా సిద్ధి ర్న సందేహ స్సౌమ్యే చ కర్మణి । 26

తా. చంద్రస్వరమునందు పృథ్వీజలతత్త్వములు శుభకార్యములకు దగినవి; సూర్యస్వరమునందాకాశ తేజోవాయుతత్త్వములు శుభకార్యములకుఁ దగినవి.

వారశ్చైవాథ పక్ష శ్చ మాస శ్చా ప్యయనం తతః ।
వత్సర శ్చేతి పంచానాం కథితో వీక్షణక్రమః । 27

తా. వారపక్షమాసాయన సంవత్సరముల నరయుటకై క్రమము చెప్పితిని.

వత్సరం చాయనం చైవ పక్షం వార మితి క్రమాత్।
బలం చతుర్విధం ప్రోక్తం ఫలం వక్ష్యామి తస్యతు । 28

తా. సంవత్సరము, అయనము, పక్షము, వారము—వీని క్ర(మ)ములు నాలుగువిధములుగఁ జెప్పఁబడెను; ఇఁక ఫలములను దెలిపెద...

అల్పం బలం త్వేకే స్యా ద్ద్వాభ్యాం మధ్యబలం స్మృత(మ్)
ఉత్తమం తు త్రిభిర్జ్ఞేయం చతుర్భి శ్చోత్తమోత్తమ(మ్)

తా. సంవత్సరబలము మాత్రమే కలవాఁడు అల్పబలుఁడగును; సంవ(త్సరా)యనబలములతోఁ గూడినవాఁడు మధ్యమబలుఁడగును. సంవత్సరా(యన)పక్షబలములు మూడును గలవాఁడు ఉత్తమ బలుఁడగును; సంవత్సరా(యన)పక్షబలములు నాలుగును గలవాఁడు మహోత్తమ బలసంపన్నుఁడగు(ను).

చతుర్బలే శుభే తస్మిన్ సుస్వరో ఘటికాం వహేత్ ।
స తు సర్వాణి కార్యాణి పవన స్సాధయిష్యతి ।

తా. పైఁ జెప్పఁబడిన నాలుగు బలములుగల శుభతిథ్యాదు(లందు) ఒక గడియసేపు స్వరము చక్కఁగా నడిచినచో, కార్యములన్ని(యు) సాధింపబడును.

ఏకత్రైవార్థం వ్రజతాం బహూనాం తుల్యేపి జాతే శకునే ఫలా(ని)
నానాప్రకారాణి భవంతి యేషాం స్వరం త్వహాంతిం ప్రవిశ(...)
(...)యా

తా. పెక్కుమంది కలిసి యొకదానినిబట్టి పయనమై పోవుచు(న్న) శకునము ఒక్కటైనను వారికిని మిశ్రితఫలము, అందువలన ఫలమె(ట్లు) కలుగునో చెప్పుటకు, ఎవని కేస్వరము నడుచునో, వానిస్వరమునకు (తగిన) ఫలము సిద్ధించును.

యా నేవ హేతౌ నిధునాసికా చేత్ సుంకరీ వామ(...)
(...)ర్య(...)

ప్రాణే ప్రపూర్ణే ఫలదానులోమే వామాంతరే క్షేమప(...)

తా. ప్రయాణసమయమునఁ జంద్రస్వరము నడుచుచుండఁగా, సూర్యస్వరము వామగతిని పోయినచో శుభముగలుగును. లేక సూర్యస్వరమున్నను శుభమే యగును. స్వరప్రవేశసమయమున సంపూర్ణముగ నుచ్ఛ్వాస గోచరించిన ఫలము అనుకూలమగును. స్వరము నిర్గమించు సమయమున ఫలము విపరీతమగును.

శశాంకనాడ్యామథ వార్కనాడ్యాం యత్నస్సమీరః ప్రవి
శత్యనేన ।
యశస్సమృద్ధం శుభలం జయం చ నిర్గచ్ఛతిస్యాత్ఫలవైపరీ
త్యమ్ ॥

తా. ప్రయాణసమయమున చంద్రస్వరముండగా సూర్యస్వరము ప్రవేశించినను, సూర్యస్వరముండగా చంద్రస్వరము ప్రవేశించినను కీర్తి, క్షేమము, ప్రయాణమందు జయము కలుగును. స్వరము పోవునప్పుడు విపరీత ఫలమిచ్చును.

అయియదా తు మిహిరాంశునాడికా స్వేచ్ఛయా విశతి శోభ
నంఫలం ।
నాసికా వ్రజతి తాపనీయదా స్వేచ్ఛయా హి గమనేఽ
శుభంఫలం ॥

తా. చంద్రస్వరము స్వేచ్ఛగా ప్రదక్షిణము చేయుచు వచ్చుచున్నపుడు ప్రయాణము చేసినఁ గార్యములన్నియు నెఱవేరును. సూర్యస్వరము స్వేచ్ఛగా ప్రదక్షిణము చేయుచుఁ బోవుచున్నపుడు ప్రయాణము చేసినగా నశుభమగును.

మారుతే విశతి దక్షిణే యదా సప్రదక్షిణ మయేఽల్పకం
ఫలమ్ ।
మారుతే విశతి సవ్యకే యదా సప్రదక్షిణమయేఽశుభం
ఫలమ్ ॥ 35

తా. సూర్యస్వరము ప్రదక్షిణము చేయుచు లోనికిపోవుచున్న... ప్రయాణము చేసిన యెడల గొంచెము శుభఫలము గలుగును; చంద్రస్వర... ప్రదక్షిణము చేయుచు లోనికి పోవుచుండగ ప్రయాణము చే... యెడల వల్పముగ నశుభమగును.

ప్రయాణకాలే హ్యుదయేన శాచ్ఛశీ యది ప్రవర్తేత చిరా...
కార్యసి...
తథైవ సూర్యోదయనివర్తతే తదా చిరాయ కార్యం భవ...
చాహుః ॥ ...

తా. ప్రయాణసమయమున ఉదయమున నాకస్మికముగా చం... స్వరముయినయెడల పనులు మెల్లగా నెఱవేరును; సూర్యస్వర మాకస్మి... ముగానయినయెడల పనులు త్వరలో ముగియును.

ఘస్రాదౌ తత్సమనాడ్యాం వహంత్యాం
యాత్రాణాం వైశోధనాః కార్యభాగాః ।
తత్రైవ స్యాత్తాపనీ చా శుభాన్యై
సమ్మిశ్రే స్యాత్తత్ఫలం మిశ్రమేవ ॥ ...

తా. చంద్రస్వరము నడుచుచుండగా నుదయమున పయనము... నచో, శుభకార్యము లీడేరును; సూర్యస్వరము నడుచుచుండగా ను... దయమున పయనము చేసినచో నశుభకార్యములు కానవచ్చును; చంద్ర... సూర్యస్వరములు రెండును కలిసియున్నపుడు, పయనము చేసినచో శుభా... శుభములు కలిసి యుండును.

అనేకస్మిన్నేవ యాతే నిమిత్తం
యాత్ర స్యేషాం ప్రాణచారోఽభ్యుదేతి ।
తాత్ర క్షేమం స్యాత్ఫలం మానవానాం
నైకాకారో హంసచార స్తథాహి ॥

తా. పెక్కు మందికలిసి ప్రయాణమై పోవుచుండగా, శకునము లయినయెడల వానిఫలములు వారిస్వరగతులననుసరించి వారిపట్ల పొడచూపును. అందుచేత హంసచార మనేకవిధములై యుండును.

కస్యాపీందుః కస్య వా భానునాడీ
కస్యాప్యేతే నాడికే ద్వే వహేతే ।
తస్యాప్యూహం తత్ఫలం నైకధా హి
ఘోణాయన్త్రే ప్రేరితో మాతరిశ్వా । 39

తా. కొందఱికి చంద్రస్వరమును, మఱికొందఱికి సూర్యస్వరమును, ఇంకను కొందఱికి ఉభయస్వరమును — ఈ విధముగా వాయువు నాసికారంధ్రములు వెళ్ళుచున్నచో, ఫలములును పలుతెఱంగులయి యుండును.

శ్యామే! చారం హంసచారేణ సార్థం
యస్సంవిద్యా ద్వేత్త్యసౌ కర్మపాకమ్ ।
జానాత్యేకం యో ద్వయస్యా సమర్థ్యే
తస్మిన్నస్యాచ్ఛుభజ్ఞానసంపత్ । 40

తా. స్వరశకునశాస్త్రము మధ్యంచినవారికి శుభాశుభఫలములు చెప్పగా తెలుసుకొనును. స్వరజ్ఞానములేనివాని కెంతచమత్కృతి కలిగియున్నను శకున జ్ఞానము వానికి బోధపడదు.

భానువారే తు రోగశ్చ సోమే చార్థవినాశనమ్।
మహీసుతే మహానాశం రాష్ట్రోపద్రవ మిందుజే ।
గురౌ రాజ్యాధిపక్లేశః శనౌ వన్యత్ర గచ్ఛతి ।
శనౌ చార్థక్షయం యాతి వారాణాం తు యథాక్రమమ్॥

తా. ఆదివారమున స్వరము భేదించినయెడల వ్యాధియును, సోమవారమయిన ధననష్టమును, మంగళవారమయిన గొప్ప ఆపదయును, బుధ

వారమయిన రాష్ట్రపీడనమును, లక్ష్మీవారమయిన రాజాదరణ-
భయమును, శనివారమయిన ధననష్టమును క్రమముగాఁ గలుగును.

ప్రథమే కలహప్రాప్తి ర్ద్వితీయే ద్రవ్యనాశనమ్ ।
తృతీయే చ ప్రవాసస్తు చతుర్థే బంధుపీడనమ్ ।
పంచమ్యాం రాజ్యకలహ ష్షష్ఠ్యాం దేశాధిపక్షయః ।
సప్తమ్యాం రోగ ఆయాతి అష్టమ్యాం మృత్యురాదిశేత్ ।
నవమ్యాం బుద్ధిహాని స్స్యాద్దశమ్యాం బంధునాశనమ్ ।
ఏకాదశ్యాం విరోధ స్స్యా ద్ద్వాదశ్యాం హాని రుచ్యతే ।
త్రయోదశ్యా మర్థనాశ శ్చతుర్దశ్యాం పశుక్షయమ్ ।
పంచదశ్యాం పరిస్యాస్య విరోధో జాయతే ధ్రువమ్ ।

తా. పాడ్యమినాఁడు స్వరము భేదించినయెడల కలహప్రాప్తియు, విదియనాఁడయిన ధననాశనమును, తదియనాఁడయిన ప్రవాసమును, చవితి నాఁడయిన బంధుపీడనమును, పంచమినాఁడయిన రాజ్యమునఁ దంభ[illegible] షష్ఠినాఁడయిన రాజా పరిణీఁ చుట్టయు(?), సప్తమినాఁడయిన వ్యాధి[illegible] అష్టమినాఁడయిన మృత్యువును, నవమినాఁడయిన బుద్ధి నాశనము[illegible] దశమినాఁడయిన బంధునష్టమును, ఏకాదశినాఁడయిన విరోధము[illegible] ద్వాదశినాఁడయిన హానిదయము(?), త్రయోదశినాఁడయిన ధననష్టము[illegible] చతుర్దశినాఁడయిన పశునష్టమును, అమావాస్య (లేక పూర్ణిమ) నాఁ[illegible]యిన విరోధమును గలుగుట నిశ్చయము.

ఫల్గునీ ద్వే కరా చిత్రా స్వాతి ర్వై శాఖ మిత్రభే ।
శక్రామృతా విధిశ్చైవ వారుణం చ విశాముఖమ్(?)
ఏతేషాం ద్వాదశర్క్షాణాం భానునాడీ ప్రకీర్తితా ।
అశ్వీ యమః కృత్తికా చ సోమో రుద్రః పునర్వసు ।

పుష్యాశ్లేష మఘాశ్చైవ పూర్వాషాఢా చ విశ్వకమ్ ।
శ్రవణం చ ధనిష్ఠా చ పూర్వాభాద్రా చ రేవతీ ।
ఏతత్పంచదశర్క్షాణాం సోమనాడీ ప్రకీర్తితా ।

తా. పుబ్బ, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, అనూరాధ, జ్యేష్ఠ, మూల, రోహిణి, శతభిషము, ఉత్తరాభాద్ర:— ఈ నక్షత్రములకు సూర్యనాడియు, అశ్విని, భరణి, మృగశిర, ఆర్ద్ర, పునర్వసు, పుష్యమి, ఆశ్లేష, మఖ, పూర్వాషాఢ ఉత్తరాషాఢ, శ్రవణం, ధనిష్ఠ, పూర్వాభాద్ర, రేవతి, ఈనక్షత్రములకుఁ జంద్రనాడియు నగును. నక్షత్రస్వరము తప్పినయెడల సూర్యనాడియందు వ్యాధియుఁ జంద్రనాడియందు వాపదయుఁ గలుగును.

వ. ఇత్యుమామహేశ్వర సంవాదే స్వరచింతామణౌ వార
పక్షోదయసంవత్సర శకునజ్ఞానం నామ నవమోధ్యాయః.

తా. ఇది ఉమామహేశ్వర సంవాదమయిన స్వరచింతామణియందలి వారపక్షోదయసంవత్సర శకునజ్ఞానమనందు నవమాధ్యాయము.

దశమోఽధ్యాయః

దశమాధ్యాయము

తత్త్వాధ్యాయం ప్రవక్ష్యామి త్రైలోక్యజ్ఞాన ముత్తమమ్ ।
మమ పంచముఖా న్యేవ తత్త్వాహ్వేన సంస్థితా ॥ 1

తా. ఓ పార్వతీ! త్రిలోకజ్ఞానము నిచ్చునదియు నుత్తమమయినదియు నగు పంచతత్త్వజ్ఞానమును నీకు చెప్పుచున్నాను; నాయొక్క ముఖపంచకము తత్త్వపంచకమై యున్నది.

సద్యో వామ మఘోరం చ తత్పురుషే. శాన మేవ చ
మమ పంచముఖానాం హి పంచ మార్గాశ్చ సంస్థితాః
తా. సద్యోజాతము, వామదేవము, అఘోరము, తత్పురుషము, ఈశానమని నాయొక్క ఐదుముఖములు నయిదు మార్గములు గలిగియున్నవి.

పృథి వ్యాపస్తథా తేజో వాయు రాకాశ మేవ చ।
పంచ తత్త్వాత్మకం దేహం జ్ఞాతవ్యం వరవర్ణిని।
తా. ఓపార్వతీ! ఈశరీరము పృథివి, అప్పు, తేజము, వాయువు, ఆకాశము—అను పంచభూతముల స్వరూపమని తెలియవలయును.

తేషాం వర్ణగతీ స్వాదు మండలం స్థానకం ధ్రువమ్।
కార్యాకార్య విచారజ్ఞో నిపుణో విచరే స్సుఖీమ్।
తా. ఆ పంచభూతములయొక్క వర్ణము, గతి, స్వాదుమండలము, స్థానము వీనియొక్క కార్యాకార్యవిచార మెఱింగినవాడే సుఖముగా బ్రతుకఁగలఁడు.

పీతాకారా చతుష్కోణా జగతీ ద్వాదశాంగుళం।
మధ్యే వహతి నాసాయాః కృషికర్మాణి సాధయేత్।
తా. పృథ్వీతత్త్వ, పసుపు తెలుపురంగులు గలిసినచాయగలిగి, నాలుగుమూలలును, పండ్రెండంగుళముల ప్రమాణమును గలిగి, ముక్కు రంధ్రముల మధ్యమున సంచరించుచుండును. ఈతత్త్వమునందు వ్యవసాయ సంబంధించిన పనులన్నియు నెరవేరును.

అర్ధచంద్రాకృతి శ్వేతం కషాయం షోడశాంగుళమ్।
అధోవహతి నాసాయా ఆప శ్శాంతిం చ సాధయేత్।
తా. ఆప్తత్త్వమర్ధచంద్రాకారముగలదిగను, తెలుపురంగుగలదిగను, వగరుగలదిగను, పదునారంగుళముల ప్రమాణముగలదిగను అయి ముక్కుక్రిందుగా సంచరించుచుండును. ఈతత్త్వమునందు శాంతికర్మ

త్రికోణో లోహిత స్తీక్ష్ణో చతూరష్టాంగులో మతః।
ఊర్ధ్వే వహతి నాసాయా క్రూరకర్మాణి కారయేత్ ॥7
తా. అగ్నితత్త్వము మూఁడుమూలలుగలదిగను, రక్తవర్ణముగలదిగను, ఎనిమిదంగుళముల ప్రమాణముగలదిగను అయి ముక్కుమీఁద సంచరించును; ఇందు క్రూరకర్మలు నెరవేరును.

అమ్ల షట్కోణ నీలశ్చ మారుత శ్చతురంగుళః।
తిర్యగ్వహతి నాసాయాః కర్మ చాస్య పలాయనమ్। 8
తా. వాయుతత్త్వము, ఆఱుమూలలుగలదిగను, పులుపుగలదిగను, నాలుగంగుళముల ప్రమాణముగలదిగను, అయి ముక్కులోపల అడ్డముగా నడచును; పలాయనాది చేయవలసిన పనులన్నియు నీతత్త్వమున నెరవేరును.

అప్రమాణ మనాకార మరసం చ భవే త్తతః।
కథ్యతే సర్వథా వ్యోమ ధ్యానం జాపం చ కారయేత్॥
తా. ఆకాశతత్త్వము, ప్రమాణముగాని, ఆకృతిగాని రసముగాని లేనిదై, ముక్కులోపల సంచరించుచుండును. ఆధ్యానము జపతత్త్వమున నిజే యును.

వాయు స్తోయసమాయోగా దతిచారో బహిర్ముఖః।
గాయుః శ్రేతి విజ్ఞేయా సర్వకార్యవినాశిని ॥ 10
తా. వాయువు, అప్పుతోఁగూడి యతిదారమై రెండువాయువులందు బహిర్ముఖముగా సంచరించినయెడల వది వాయువని యెఱుఁగవలెను; అనుకొనుపనులన్నియుఁ జెడిపోవును.

పృథివీతోయసంయోగా దతిచారంగతో ముఖే।
వామదక్షో ద్వయోర్వామః కాలతః స్తుయం కరః ॥ 11
తా. పృథ్వీజలతత్త్వము శరీరమందు, నాసికమండి వెలువడినయెడల దాని రెండురంధ్రములయందు, వామ సూర్య నాడులు, ఏకముగనుండ గలిసియుండిన గాలినుండి ముక్కునుండి గాలియును గలుగఁజేయును.

వహ్నిమారుతయోగాద్వా శృంగనాదో వహేత్ క్వచిత్।
తదోపరాగో విజ్ఞేయ స్తస్మిన్ మృత్యుం వదేత్సుధీః॥

తా. తేజో వాయు తత్త్వములు కూడినయెడల, శృంగనాదము గతిని చరించిన గ్రహణసమయ మనఁబడును. అప్పుడు మృత్యువు రా దించుట నిక్కము.

త్యక్త్వాకాశం వహేద్వాయు రంతస్థోపి న దృశ్యతే
ఉభయో రేవనాడ్యో స్స్యాత్సధూమ్ర స్సర్వనాశనః॥

తా. రెండు నాడులయందును, వాయువాకాశమును విడిచి, కనఁబడకపోయినది ధూమ్రమనఁబడును. దీనివలన సర్వనాశము కలుగును.

అథ వక్ష్యే మహాదేవి తత్త్వానాం దర్శనక్రమమ్।
ఉర స్సంపుటితయో స్త్వైవ పశ్యే దేకాంగుళాంతరమ్॥ 14

తా. ఓపార్వతీ! ఇఁక నీ పంచతత్త్వములను కనుఁగొను విధమెఱిఁగింతు నాలకింపుము; వీనిం జూచుటకు గడ్డమునందును, లోపముండు దృష్టి నొక యంగుళమువఱకు నిగిడింపవలెను.

చుబుకాగ్రే కృతా దృష్టి ర్వామ దక్షిణ సమ్ముఖమ్।
హనుమంతం చుబుకాగ్రే హరనాడిం తు పార్శ్వతః॥ 15

తా. కుడి యెడమముక్కులమధ్యనుండి గడ్డమువఱకు దిన్నగా దృష్టి నిలిపిచూడఁగా నది హనుమంతనాడి యగును; గడ్డమువఱకు దృష్టిని ప్రసరింపఁ జేసినయెడల నది హరనాడి యగును.

మధ్యే పృథ్వీ అధ శ్చాప ఊర్ధ్వే వహతి చానలః।
తిర్యగ్వాయు ర్వహేచ్చైవ నభ స్సంపుటే తదంబరమ్।

తా. నాసికామధ్యమున పృథివియు, నాసికకుఁ గ్రిందను అప్పును, నాసికకు మీఁదఁ దేజమును, నాసికకడ్డముగా వాయువును, నాసికనంటియు నంటని రీతి నాకాశమును దిరుగుచుండును. ఇదియే హనుమంత క్రమము.

పృథివ్యాప స్తథా తేజో వాయు రాకాశ మేవ చ।
అంగుళాని చ చత్వారి నాభ్యాది క్రమశోర్ధ్వగాః॥ 17

తా. నాభి మొదలుకొని నాలుగేసి యంగుళములకు మీఁదఁ గ్రమముగా పృథివ్యాది తత్త్వము లయియుండును.

నాసాదండం సమాశ్రిత్య ధరా వహతి పార్శ్వతః।
ఊర్ధ్వ మగ్ని ర్వహే త్తిర్య క్వాయు రాలంబం తదంబరమ్॥ 18

తా. పృథివి నాసికాదండము నంటుకొనియు, అప్పు క్రిందను, తేజము పైభాగమునను, వాయువడ్డముగను, ఆకాశము లోపల నిరాలంబము గను దిరుగుచుండును. ఇది సంధినాడీక్రమము.

ఏవం విలక్షయే ద్దేవి సంధినాడీ మనుత్తమామ్।
రహస్యం కథ్యతేఽస్మాభి స్తత్త్వసంస్పర్శనక్రమః॥ 19

తా. ఓపార్వతీ! ఈవిధముగా శ్రేష్ఠమయిన సంధినాడిని గుఱుతింపవలెను; ఇఁక రహస్యతత్త్వసంస్పర్శనక్రమమును గూర్చి చెప్పెద నాలకింపుము.

కించిదుష్ణా స్థిరా పృథ్వీ సంపూర్ణోష్ణో హుతాశనః।
కించిచ్ఛీతో భవేద్వాయు స్సంపూర్ణ శీతలం జలమ్॥ 20

తా. పృథివి స్థిరమయినది; కొంచెము వేఁడిగానుండు స్వభావము గలది; అగ్ని అత్యుష్ణమయినది; వాయువు కొంచెము చల్లదనము గలది; జలము మిక్కిలి శీతలమయినది.

ప్రవహే త్తత్త్వమేకం చ ద్వంద్వం నాస్తిహి సర్వదా।
ద్వే ద్వే స్థానే చ చతురో సర్వత్ర హ్యేవ వీక్షయేత్।

తా. నాడి నెలకొనునప్పుడు ఒకతత్త్వమునంటే తిరుగును; రెండు తత్త్వము లెల్లప్పుడునుండవు; రెండు తత్త్వములు పామువాల్కెలచెందినను నొక దానితో నొకటి కలిసియుండంగా జూచుట చేర్పడును.

చంద్రే శూన్యా వ్యోమ తేజో వాయవో భాస్కరే...
అస్యత్ర పూర్ణతత్త్వాని జ్ఞాతవ్యాని క్రమా ద్బుధైః॥

తా. చంద్రస్వరమున నాకాశ తేజో వాయువులు శూన్యత...
ములు; సూర్యస్వరమునందు పృథ్వీజలములు పూర్ణతత్త్వములు, ఆకాశతేజో
వాయువులు పూర్ణతత్త్వములు; ఈ విషయములను పండితులు నిర్ణ...

చంద్రే ధరాయాః ప్రథమా ద్వితీయా వారుణీ మతా
తృతీయా తైజసీ ప్రోక్తా తత్త్వానాం ఘటికా క్రమాత్

తా. చంద్రస్వరమున మొదటిగడియ పృథ్వీతత్త్వమును, రెండవ
గడియ జలతత్త్వమును, మూఁడవగడియ తేజతత్త్వమును, నాల్గవగడియ
వాయుతత్త్వమును, అయిదవగడియ ఆకాశతత్త్వమును అగును.

వాయువ్యాద్యా ఘటీచాగ్నే ర్ద్వితీయా ఘటికా భువః
తృతీయా వారుణీ జ్ఞేయా చతుర్థీ ఘటికా మతా।
ఆకాశం పంచమం ప్రోక్తం భానునాడ్యా మితిక్రమాత్

తా. సూర్యనాడియందు మొదటిగడియ వాయుతత్త్వమును, రెండ
వగడియ తేజస్తత్త్వమును, మూడవగడియ పృథ్వీతత్త్వమును, నాల్గవ
గడియ జలతత్త్వమును అయిదవగడియ ఆకాశతత్త్వమునగును.

చంద్రే పృథివ్యాః స్వామ్యం స్యా దపాం సోమః ప్రకీర్తితః
తేజసో భార్గవః ప్రోక్తో వాయో ర్గురు రితి స్మృతః॥
ఆకాశే కేతు రిత్యుక్తో వామనాడ్యా మితిక్రమాత్।

తా. చంద్రస్వరమునందు పృథ్వీతత్త్వమునకు బుధుఁ డధిపతి; జల
మునకు చంద్రుఁ డధిపతి; తేజమునకు శుక్రుఁ డధిపతి, వాయువునకు
బృహస్పతి అధిపతి, ఆకాశమునకు, కేతు వధిపతి.

సూర్యే పృథివ్యాః స్వామ్యస్తు సలిలే సౌరి రుచ్యతే।
తేజసోఽంగారకః ప్రోక్తో వాయో రాహుః ప్రకీర్తితః॥
ఆకాశే కేతు రిత్యుక్తో దక్షనాడ్యా మిమే గ్రహాః॥ 27

తా. సూర్యస్వరమునందు పృథ్వికి సూర్యుఁ డధిపతి, జలమునకు
శని అధిపతి, తేజమునకు కుజుఁ డధిపతి, వాయువునకు రాహువధిపతి,
ఆకాశమునకు కేతు వధిపతి.

ఇడాయాం వహతే సౌమ్యం మహీ చ వారుణం తథా।
తదా సర్వార్థసిద్ధి స్స్యా త్సూర్యే హానిం వినిర్దిశేత్।

తా. చంద్రనాడియందు పృథ్వ్యప్పులు సౌమ్యముగా నడిచినపుడు
సర్వకార్యములు ఫలించును; ఆ రెండుతత్త్వములును సూర్యనాడియందు
నడిచినపుడు కార్యహాని కలుగును.

సూర్యే త్రయం వినిర్దిష్టం సౌమ్యే హానిం సమాదిశేత్।
అస్మిన్ త్రయం యదా దృష్టం దీప్తసుఖకరం భవేత్॥

తా. సూర్యనాడియందు తేజము, వాయువు ఆకాశము ఈ మూడు
తత్త్వములున్నపుడు శుభకార్యములకుఁ కెలుపును, చెడుపనులకు మేలును
కలుగును.

పృథ్వీ స్యా త్ప్రథమే యామే ద్వితీయే సలిలం శుభమ్।
తృతీయే చానలం సౌమ్యం చతుర్థే వాయు రంబరమ్॥

తా. మొదటిజామునందు పృథివియు, రెండవజామునందు జలమును,
మూఁడవజామున నగ్నియు, నాల్గవజామునందు వాయ్వాకాశమును
ఉన్నయెడల శుభముకలుగును.

పూర్వపశ్చిమయా ర్మధ్యే చ ఉత్తరే చ యథాక్రమమ్।
పృథివ్యాదీని తత్త్వాని బలిష్ఠాని వినిర్దిశేత్॥ 31

తా. పృథ్వి తూర్పునను, అప్పు పడమటను, తేజము దక్షిణమునను,
వాయువు ఉత్తరమునను బలము కలిగియుండును.

పూర్వస్యాభిముఖం తోయం పశ్చిమాభిముఖీ ధరా।
ఉత్తరాభిముఖం తేజో వాయు ర్దక్షిణతో ముఖః।
ఆకాశ మూర్ధ్వభాగస్థం తత్త్వానాం ముఖముచ్యతే॥

తా. జలము తూర్పు ముఖముగను, పృథివి పశ్చిమముఖము, తేజస్సు ఉత్తరముఖమునందును, వాయువు దక్షిణముఖముగను, ఆకా[...] ర్ధ్వముఖముగను ఉండును.

పృథివ్యాం స్థిరకార్యాణి యాని తాని శుభాని చ।
దుర్గా ద్యాలయ హర్మ్యాణి ప్రాసాదోపవనాని చ।

తా. పృథివియందు స్థిరకార్యములు, శుభకార్యములు, గ[...] కట్టుట, మేడలుకట్టుట, తోటలు వేయుట, మున్నగునవి శుభము[...] చేయును.

యుద్ధకాలే నృప స్తత్ర విజయేత న సంశయః।
యాయిన స్తుభయం భంగో విజయః స్థాయినోఽపి[...]

తా. యుద్ధకాలమునందున రాజునకు పృథివీతత్త్వమున్నచో [...] జయము లభించును; అతనిమీదికి దండెత్తువానికి భయమును, [...]టును కలుగును; అతని యందున్నవారికి జయము నొందును.

జలోదయే శుభం విద్యా త్ప్రశ్నకాలే సమాగతే।
సిద్ధ్యంతి సర్వకార్యాణి మనసా చింతితా న్యపి।

తా. జలతత్త్వము నడుచునపుడు ప్రశ్నింపఁగా శుభమగును; [...]ర్యములన్నియు సిద్ధించును.

వివాహే మంగళం యాత్రా పట్టబంధే జయావహా[...]
వాపీ కూప తటాకాశ్చ కూట ముద్యానమందిరే[...]

తా. వివాహమునందు మంగళప్రదము; యాత్రయందును, [...]భమునందును జయావహము; నూతులు, బావులు, చెరువులు, గృహములు నిర్మించుటకు మంచిది. (జలతత్త్వము)

అభిషేకే నరాణాం చ పురగ్రామాధిరోహణే।
సముద్రతరణే యుద్ధే బీజానాం వాపనే తథా॥ 37

తా. అభిషేకమునందును, నగరప్రవేశమునందును, సముద్రయానమునను, యుద్ధమునందును, విత్తులు చల్లుటయందు శుభంకరము.

దేవతాస్థాపనం యజ్ఞం శాంతికం పౌష్టికం తథా।
వనితాసంగమం చైవ కర్తవ్యం తు జలోదయే॥ 38

తా. దేవతాప్రతిష్ఠ, క్రతువు, శాంతిక పౌష్టికకర్మలు, స్త్రీసంభోగము— ఈకార్యములు జలతత్త్వమునందుఁ జేయఁదగినవి.

తేజోగమే భవే ద్ధాని ర్మరణం వ్యాధిసంభవమ్।
కార్యహాని ర్భవే త్తత్ర బీజాని ర్న ప్రరోహతి॥ 39

తా. అగ్నితత్త్వమునందు హానియు; మృతియుఁ రోగములును కలుగును; కార్యములు నశించును; విత్తులుచల్లిన మొలవవు.

వివాహే విధవా చ స్యా త్తథా మృత్యువశం వ్రజేత్।
వాపీకూప తటాకాది సద్య స్సమృత్యతి తేజసి॥ 40

తా. అగ్నితత్త్వమునందు వివాహమొనరించినచో వైధవ్యంబగును; విధవయగును; మరణముపొందును; బావులు, చెరువులు మున్నగునవి నిర్మించినను వ్యర్థమగును.

కలహే మృత్యు మాప్నోతి యాత్రాయాం న నివర్తతే।
శుభకర్మ చ యత్కించి త్తత్సర్వ మశుభం భవేత్॥ 41

తా. అగ్నితత్త్వమునందుఁ గలహించిన మరణమొందును; యాత్ర సలుపఁగా గృహమునకుఁ దిరిగిరాఁడు; శుభకర్మ లశుభములయ్యెఁ జెడిపోవును.

వాయుతత్త్వ సమాయోగే ప్రాణ స్సంచరతే యదా।
చరకార్యాణి సర్వాణి కర్తవ్యాని సదా బుధైః॥ 42

తా. వాయుతత్త్వమునందు ప్రాణము సంచరించుచుండగా చరములగు పనులన్నియును జేయఁదగినదని బుధులు వచింతురు.

నవారోహణ యంత్రాణి చలనం శకటస్య చ।
గోఽశ్వోష్ట్ర గజయానాని సిధ్యంతే తస్య లీలయా॥

తా. నూతనముగా మోటారులు, బండ్లు, ఎద్దులు, గుఱ్ఱములు, ఒంటెలు, ఏనుగులు మున్నగువాని నారోహించుటకు వాయుతత్త్వము మంచిది.

ఉచ్చాటనం తథా మోహో విద్వేషాకర్షణే తథా।
యుద్ధయాత్రా వివాహాది మారుతే పరివర్జయేత్॥

తా. ఉచ్చాటనము, మోహనము, విద్వేషణము, ఆకర్షణము, యుద్ధయాత్ర, వివాహము మున్నగుపనులు ఈతత్త్వమునందు విడువవలెను.

సర్వసాధారణం వ్యోమ నిష్ఫలం పరిమేశ్వరమ్।
శుభాశుభ వినిర్ముక్తం లాభాలాభ వివర్జితమ్॥

తా. తత్త్వములన్నిటికిని పనులకు నాకాశతత్త్వము నిర్వ్యాపారము; ఆకాశ స్వరూపమునందు శుభాశుభములు, లాభనష్టములు లేకుండును.

యోగస్య చలచిత్తానాం యోగినాం యోగదాయకః
సేవార్పణం తథా దానం ప్రతిష్ఠా మంత్ర తర్పణమ్॥

తా. వ్యోమమునకు లయించు యోగుల కాకాశతత్త్వము యోగసిద్ధి దాయకమగును; దానధర్మములకును దేవతాప్రతిష్ఠార్పణములకును, మంత్ర తర్పణములకును, ఇయ్యది తగినది.

మోక్షోపదేశో విజ్ఞానం సిద్ధ్యతే వియతి స్ఫుటమ్।
ఇత్థం తత్త్వస్య కర్మాణి కథితాని వరాననే॥

తా. మఱియు నాకాశతత్త్వమునందు మోక్షమును పొందుటకు విషయము నుపదేశమును బొందినను, శిల్పశాస్త్ర మభ్యసించినను మంచిది. పార్వతీ! ఏయే తత్త్వములందుఁ జేయఁదగిన పనులను తెలియఁజేసితిమి.

పుత్రికం త్వథ నిశ్వాసః కించిల్లక్ష్యం స్పృశేద్యది।
బాలస్వరం తదా జ్ఞేయం మందా స్పందఫలం భవేత్॥

తా. శ్వాసమించుక, లక్ష్యస్థానము నంటినయెడల నపుడది బాల స్వరమనఁబడును; దానివలనఁ గొంత కాలమునకు ఫలము కనఁబడును.

లక్ష్యస్థానం చ సంస్పృష్ట్వా ప్రవిష్టో వహతే మరుత్
స కుమారస్వరో జ్ఞేయః కార్యరూపం ద్విధా భవేత్॥

తా. స్వరము లక్ష్యస్థానమును బాగుగాఁ దాకుచుఁ జరించినయెడల నది కుమారస్వరమని చెప్పఁబడును; దానివలన రెట్టింపుఫలము కలుగును.

వహతే యస్య కేన్ద్రైవ వ్యాపితం ఖండితం తథా।
వృద్ధస్వర స్స విజ్ఞేయః కార్యం సంకలితం భవేత్॥ 50

తా. శ్వాసము లక్ష్యస్థానమును బాగుగానంటి కొట్టుచున్నయెడల వృద్ధస్వరమనఁబడును; దానివలనఁ గార్యమిక జేయఁ జెడిపోవును.

లక్ష్యం న ప్రాప్యతే శ్వాస స్తథా వ్యస్తంగతోఽపి చ।
మృతస్వర స్తథా జ్ఞేయ స్సర్వకార్యవినాశనః॥ 51

తా. శ్వాసము లక్ష్యస్థానమును దగులకుండఁ గనఁబడి లోనికి దిగిపోయినచో మృతస్వర మనఁబడును; అదియున్నపుడు చేసిన పనులన్నియు నశించును.

కించిల్లాభకరో బాలః కుమార స్త్వర్ధలాభదః
రాజ్ఞో రాజ్యప్రదో వృద్ధో మిత్రం మృత్యోర్భయం భవేత్

తా. బాలస్వరమువలనఁ గొంచెము లాభమును, కుమారస్వరమువలన నంతకు రెట్టింపులాభమును, రాజ్యస్వరమువలన రాజ్యలాభమును, వృద్ధస్వరమువలన లాభనష్టములును, మృతస్వరమువలన నష్టమును కలుగును.

ఘ్రాణం పృథివ్యా జిహ్వా చ అపాం గేహం తు లింగకం
తేజసో వేశ్మ నేత్రే చ వాయోర్గేహం తు నాసికా।
వ్యోమస్థానం శ్రుతిద్వంద్వం ఇతి తత్త్వగేహా వ్యవస్థితాః॥

తా. పృథ్వికి ఘ్రాణము, జలమునకు నాలుక, తేజమునకు కన్నులు, వాయువునకు త్వక్కు, ఆకాశమునకు చెవులును స్థానములు.

ఫలితం వక్రితం చైవ స్ఫుటితం స్ఖలితం తథా।
జ్వలితం ధ్వంసమానం చ సుప్తమస్తమయం గతిః॥
ఏతత్సర్వం విజానీయా ద్గదితం శివ సుందరి॥

తా. పార్వతీ! స్వరమునకు ఫలితము, వక్రితము, స్ఫుటితము, స్ఖలితము, జ్వలితము, ధ్వంసమానము, సుప్తము, అస్తమయము—అను ఎనిమిది గతులు.

గంధతోపరి సంస్పృష్టా యదా సంవహతే మరుత్।
ఫలితం తం విజానీయా త్సర్వకార్యవినాశనమ్॥

తా. శ్వాసము నాసికాగ్రమునందే గట్టిగా వచ్చుచున్నచో నది ఫలితమనఁబడును; దానివలనఁ బనులన్నియుఁ జెడును.

వాయుతత్త్వం పరిత్యజ్య బాహుమూలం స్పృశేద్యది
నివర్తతే తిర్యక్పథా వక్రితం సర్వహానిదమ్॥

తా. వాయుతత్త్వమును విడిచి బాహుమూలములను స్వరము మధ్యమున నిలిచి మరలినయెడల నది వక్రితమనఁబడును. దానివలన ...ములు, హైతము వక్రగతినిఁ బొందును.

యుధ్యతే శుభతత్త్వేన స్పృష్టా అస్తే శుభే తథా।
స్ఫుటితం తం విజానీయా ద్విధామార్గే శుభం భవేత్

తా. స్వరము శుభతత్త్వమును రెంటిని స్పృశించుచుఁ జరించినయెడల నది స్ఫుటితమనఁబడును. దానివలన శుభములు రెండువిధముల గలుగును.

పూర్వోక్తేనైవ విధానేన దీప్తతత్త్వం వహేద్యది।
స్ఫుటితం తం విజానీయా త్క్రూరకార్యం ద్విధా భవేత్॥

తా. పూర్వము చెప్పఁబడినట్లు స్వరము శుభతత్త్వములయందుండి దీప్తతత్త్వములయందు పాఱినను అది స్ఫుటితమేయనఁబడును. దానివలనఁ గ్రూరకార్యములు రెండువిధములుగా నగును.

దృశ్యతేఽదృశ్యతే విద్యుదివ సంత్రోట్యతే మరుత్।
తదాపి స్ఖలితం జ్ఞేయ ముపఘాతం తదుచ్యతే॥

తా. స్వరము మెఱుపువలెఁ గనఁబడుచుఁ గనఁబడక మధ్య తెగిపోవునట్లు కనఁబడినచో నది స్ఖలితమనఁబడును; దానికుపఘాతమను నామాంతరము గలదు; దానివలనఁ గార్యములు దుష్ఫలకములగును.

తేజస్తత్త్వం పరిత్యజ్య దృశ్యతే ప్రజ్వలత్యపి।
కథ్యతే జ్వలితం తత్తు మహోఘాతం తదుచ్యతే॥

తా. తేజస్తత్త్వమును పరిత్యజించి, మిక్కిలి వడిగాఁ గనఁబడినచో నది జ్వలితమనఁబడును; దానికి మహోఘాతమను పేరు కూడఁ గలదు.

అత్యుష్ణం జ్వలితం తీవ్రం దృశ్యతే త్వగ్నిరుచ్యతే।
యుద్ధం చ క్రియతే భంగో భవేత్ మృత్యుసమం తథా॥

తా. అజ్వలితమే తేజస్తత్త్వమునందే, మిక్కిలి వేడిగను, వడిగాను పాఱినది అత్యగ్నియనఁబడును. యుద్ధసమయమున మరణముతో సమము నగు భంగము కలుగును.

నాసాద్వారం సమాపూర్య పూర్ణోఽప్యతోఽపి న దృశ్యతే।
ధ్వంసమాన మితి ఖ్యాతం కురుతే కార్యనాశనమ్॥ 62

తా. శ్వాసము ముక్కునిండ కదలక, కనఁబడక పోయినచో ధ్వంసమానమనఁబడును; దానివలన పనులన్నియుఁ బాడగును.

నాడీద్వయే తద్దినం తు మిళితా సూర్యనాడికా।
ఏక ద్వి త్రధికా వర్ణా వ్యస్తాస్తు రిక్తపూర్ణతా।

తా. రెండు నాడులును వానివాని దినములందుండఁగా, అక్షరములయందు సమవిషమాక్షరములనుబట్టి రిక్తపూర్ణములను దెలిసికొనవలెను.

అధికా పూర్ణరిక్తాభ్యాం శస్తౌ ప్రవేశనిర్గమౌ।
ప్రవేశ నిర్గమాభ్యాం తు తత్త్వ మేవాధికం స్మృతమ్।
ఉత్తరోత్తర మేతేషు శ్రేష్ఠం పూర్ణగుణైస్సహ।

తా. పూర్ణరిక్తములకంటెఁ బ్రవేశనిర్గమములు ప్రశస్తములు; ప్రవేశనిర్గమములకంటెఁ దత్త్వము అధికములు; అవి పూర్ణగుణసంగతిచే ఉత్తరోత్తరము శ్రేష్ఠములగును.

పృథివ్యాం దినసంఖ్యా చ సలిలే ఘటికా భవేత్।
తేజసి మాససంఖ్యా స్యాద్వాయౌ సంవత్సరం ఫలమ్।

తా. పృథ్వీతత్త్వమునందు ఫలము దినసంఖ్యయందును, జలతత్త్వమునందు ఫలము గడియలసంఖ్యయందును, తేజస్తత్త్వమునందు ఫలము మాససంఖ్యయందును, వాయుతత్త్వమునందు ఫలము సంవత్సరసంఖ్యయందుండును.

సంపూర్ణే ఘటికాసంఖ్యా పాదహీనే దినం తథా।
అర్ధే తు మాససంఖ్యా తు పాదే సంవత్సరం ఫలమ్।

తా. తత్త్వము సంపూర్ణముగా తాకి నడచిన నొకగడియ ఫలము; అది మూడుభాగములు తాకి నడచిన నొకదినము ఫలము; అది అర్ధభాగము తాకి నడచిన నొక నెలఫలము; అది పాతికపాలు నడచిన నొకసంవత్సరము ఫలము.

యత్తత్త్వం ప్రథమం స్పృష్ట్వా పశ్చాద్యద్యం ప్రకీర్తి-
మాత్
ఏతేషాం శాంతికర్మాణి సువిచార్యైవ కారయేత్। 67

తా. ప్రథమమందే తత్త్వమును స్పృశించి, పిమ్మట నేతత్త్వమును పొందునో, అందుల కనుగుణమగు ఫలము కల్గును; కనుక నాతత్త్వమునందుఁ జేయఁదగిన పనులను దెలిసికొని, వానినే చేయవలెను.

పృథ్వీతత్త్వే సుఖాసీన అప్తత్త్వేతు సమాగతః।
అగ్నౌ నిద్రా చరే ద్వాయౌ వాకాశే ధ్యానసంస్థితిః॥

తా. పృథ్వీతత్త్వమునందు సుఖాసీనుఁడయ్యెననియు, జలతత్త్వమునందు ఎదురుగా నేతెంచుననియు, తేజస్తత్త్వమునందు నిద్రించుననియు, వాయుతత్త్వమునందుఁ దిరుగుచున్నాఁడనియు ఆకాశతత్త్వమునందు ధ్యాననిమగ్నుఁడై యుండెననియుఁ జెప్పవలెను.

ఆగచ్ఛే జ్జలతత్త్వే తు స్థితో తత్రైవ సంస్థితః।
అన్యత్రాపి గతో వాయౌ రుజా వహ్నౌ మృతి ర్నభే।

తా. జలతత్త్వమునఁ బ్రశ్నించిన వారునుండి తిరిగివచ్చును; పృథ్వీతత్త్వమయినచో, అచ్చటనేయుండును; వాయుతత్త్వమయిన నటనుండి యొక్కెడికయినఁ బోవును; తేజస్తత్త్వమయిన వ్యాధికలుగును; ఆకాశతత్త్వమయిన నచట చనిపోవును.

లాభకార్యం జలే చైవ భుక్తౌ భోగే ధరా శుభా।
జయ స్తేజసి సంగ్రామే మారుతే చ పలాయనమ్। 70

తా. జలతత్త్వము లాభదాయకమగుపనికిని, పృథ్వీతత్త్వము భోజనమునకును భోగమునకునుఁ దేజస్తత్త్వము యుద్ధవిజయమునకును, వాయుతత్త్వము పలాయనమునకును మంచిది.

పార్థివే చ భవే ద్యుద్ధం సంధి ర్భవతి వారిణి।
విజయో వహ్ని తత్త్వే చ వాయౌ భంగో మృతి ర్నభః॥

తా. యుద్ధసంబంధమయిన ప్రశ్నయందు, పృథ్వీతత్త్వమయిన యుద్ధము నిశ్చయము; జలతత్త్వమయిన సంధిపొసఁగును; తేజోతత్త్వమయిన జయము లభించును; వాయుతత్త్వమయిన ఓటమిసంభవించును; ఆకాశతత్త్వమయిన మరణము గలుగును.

యాయినస్తు భయం భంగః పృథ్వీతత్త్వం వహేద్యది।
తస్మా త్సంగ్రామసమయే స్థాయీ జయతి నిశ్చయః॥

తా. పృథ్వీతత్త్వమునందు యుద్ధము చేయఁబోయిన ఓటమి భయము గలుగును; కాని స్థలమందున్నవానికి యుద్ధములో జయము గట నిశ్చయము.

యదా సంగ్రామకాలే తు అపాంతత్త్వం వహేద్యది।
యాయినస్తు జయం తత్ర స్థాయీ భంగం మహాభయమ్॥

తా. యుద్ధసమయమందు జలతత్త్వమయినయెడల యుద్ధము చేయఁబోవువానికి జయము లభించును; స్థలమందున్నవాని కోటమి మిక్కుటముగ భయమును గలుగును.

వ్యోమతత్త్వం దేవజాతి ర్వాగ్నిస్తు క్షత్రియో మతః।
అపాంతత్త్వం వైశ్యజాతి క్షితి శ్శూద్ర ఇతి స్మృతః॥

తా. ఆకాశము దేవజాతియు, తేజస్సు క్షత్రియజాతియు, జలము వైశ్యజాతియు, పృథ్వి శూద్రజాతియు నగును.

తత్త్వానాం జాతి రేవం స్యా త్సంకర స్తు ప్రభంజనః॥
యత్తత్త్వం వర్తతే యస్య తస్య తజ్జాతి రుచ్యతే।

తా. వాయువు సంకరజాతియగును; వాడి ప్రవేశించియుండు తత్త్వము నందరించునో, ఆజాతిని చెప్పవలెను.

ఏవం విలక్షయే ద్యోగీ హ్యేకచిత్త స్సమాహితః।
జ్ఞానాగమవిచారేణ ధ్యానాభ్యాసేన వా పునః॥ 76

తా. యోగి, ధ్యానాభ్యాసపరుఁడై, జ్ఞానదాయకములగు శాస్త్రములు పఠించుటవలన ఏకాగ్రచిత్తముతోఁ గూడినవాఁడై యీరీతిగాఁ జూచిన యెడల తత్త్వములు బోధపడును; అందువలన వాఁడు నిర్మలజ్ఞానసంపన్నుఁడగును.

వ ఇత్యుమామహేశ్వర సంవాదే, స్వరచింతామణౌ తత్త్వప్రకరణన్నామ దశమోధ్యాయః।

తా. ఇది ఉమామహేశ్వర సంవాదమయిన స్వరచింతామణియందలి తత్త్వప్రకరణమనఁబడు దశమాధ్యాయము.

ఏకాదశోఽధ్యాయః

ఏకాదశాధ్యాయము

ద్వారం వై మూత్రవిష్ఠానాం గుదం వా గోళకాన్క్ర మాత్।
ప్రోక్షేత స్వరతత్త్వేన స్థానే ష్వేతేషు సప్తసు। 1

తా. మలద్వారము, మూత్రద్వారము, ఆసనము, మున్నగు సప్తగోళకస్థానములను స్వరతత్త్వముచే గమనింపవలెను.

నాసికే నయనే శ్రోత్రే ముఖం మేఢ్రం గుదం తథా।
గోళకాన్యేతి విజ్ఞేయా స్థానా న్యేతాని సప్తవై। 2

తా. ముక్కు, కన్నులు, ముఖము, చెవులు, మేఢ్రము, గుద[illegible] ఇవి గోళస్థానములనబడును.

మూలస్వర విచారజ్ఞో గోళకాం శ్చ విలక్షయేత్।
అస్తే చాస్తమితా నాడీ లంబే నోదయ మాదిశేత్।

తా. మూలస్వరము తెలిసినవాడు తన బీజముల రెంటిని [illegible] నష్టము ప్రక్కయున్నతో నష్టమయమనియు, వ్రేలుచుండినతో [illegible] మనియు గ్రహింపవలెను.

సమ్యక్సంక్రమణం చైవ ఆకర్షంచ యథో త్తరే।
యదా ప్రత్యూషకాలే చ చింతయే త్స్వరితం బుధః।

తా. బీజములు రెండు నొక్కరీతి నెప్పుడుండునో, అప్పుడు [illegible] మనబడును; వానిలో నొకటికన్న యింకొకటి యెక్కుయున్న [illegible] గుఱుతింపవలెను. పండితుడు సర్వకార్యసిద్ధికొ అతివ్యతాప్యమును [illegible] కాలమునందును తెలిసికొనుట అవసరము.

రక్తే సూర్య స్సితే చంద్రో మూత్రధారే విలక్షయేత్।
రక్తేచ కార్యహాని స్స్యా త్సితే కార్యం చ సిధ్యతి।

తా. మూత్రధార రక్తమువలె యెఱ్ఱగానున్నయెడల సూర్య[illegible] తెల్లగానున్నయెడల చంద్రుఁడుగను. యెఱ్ఱగానున్నయెడల కా[illegible] నియు తెల్లగానున్నయెడల గార్యసిద్ధియుఁ గలుగును

ఏకాధారా భవే త్సిద్ధి ర్బహుధారా వినాశయేత్।
నిశ్శబ్దే కార్యసిద్ధి స్స్యా చ్ఛబ్దే కార్యం వినశ్యతి।

తా. మూత్రధార యేకధార అయినఁ గార్యసిద్ధియగును; మూ[illegible] లేక ధారలైపడినతోఁ గార్యములు నశించును; మూత్రవిసర్జనము [illegible] చప్పుడుగాకున్నఁ గార్యములు నెరవేరును; చప్పుడయినఁ గార్యనా[illegible] గును.

ఫూత్కారే చార్థసిద్ధి స్స్యా ద్ఝంకారే కార్యనాశనమ్।
శృంగనాదే భవే న్మృత్యుః శరశబ్దే చ రోగదః। 7

తా. మలమువిడుచునప్పుడు ఫూత్కారధ్వనివినఁబడినతో ద్రవ్యలాభమును ఝంకారధ్వని వినఁబడినతోఁ గార్యనష్టమును, శృంగారశబ్దము వినంబడినతో మృతియుఁ గలుగును; శరనాదము వినఁబడిన వ్యాధియుఁ గలుగును.

అథ మూత్రం పతే ద్యావా త్తదా చంద్రోదయో భవేత్।
యదా పురీషం పతితే తదా సూర్యోదయో భవేత్। 8

తా. తొలుత మూత్రము వెలువడినయెడలఁ జంద్రస్వరమనియు, మలము వెలువడిన సూర్యస్వరమనియుఁ దెలియఁదగును.

మూత్రం పురీషం వాయు శ్చ సమతో యాంతి భూతలే।
తద్దినం విమలతుల్యం స్యా త్సప్తాహా న్మ్రియతే ధ్రువమ్। 9

తా. మలమూత్ర మలవాయువులు మూఁడు నొకేమారుగనె వెలువడిన యెడల వానిదినము విమలతుల్యము. ఆ దినము మొదలుకొని ఏడవదినములలో వానికి మృతితప్పదు.

వామే చరే చ్ఛుభం విద్యా దశుభం దక్షిణస్థితా।
జయో లాభో భవే ద్వామే మృత్యు ర్హాని శ్చ దక్షిణే।

తా. మూత్రము ఎడమప్రక్కనుండి పడినయెడల శుభముగలుగును. జయము పొందవచ్చును; కుడిప్రక్కనుండి పడినయెడల నష్టమును, మృత్యువును గలుగును.

నోష్ణశీతం ప్రసరతి న స్పృశే దింద్రియం తదా।
మూలస్వరస్య అభ్యాసం యః కరోతి స బుద్ధిమాన్। 11

తా. ఉష్ణముస్పర్శము, అతిశైత్యముగాక పడినయెడలఁ జేతితో ముట్టకయే తెలిసికొనవలెను. ఈ మూలస్వరాభ్యాసము చేయువారు బుద్ధిమంతులు.

దినోదయే తు సంవీక్ష్య మూలస్వర దినస్వరమ్।
శుభం వా ప్యశుభం వాపి ఆరాత్రం చ ఫలం భవేత్॥

తా. ఉదయమున మూల వారస్వరములను చూడఁగా, శుభమయి[illegible] అశుభమయినను ఆరాత్రిలోపుగాఁ గలుగును; అనగా ఫల మొక దినము[illegible] ఉండును.

ఆరా చ కాలో విజ్ఞేయః పశ్చాద్దేహాబలం భవేత్।
అన్యత్ర త్వంస్ఫుటం వక్ష్యే దేహకాలస్య నిర్ణయమ్॥

తా. ప్రథమమున వాయువు వెడలఁగాఁ దరువరి శరీరబలము వెలు[illegible] దేహకాల నిర్ణయ మింకొకరీతిని స్పష్టమగును.

పృథివ్యాప స్తథా తేజ స్తత్త్వం త్రివిధం విదుః।
ఖండితే ఖండితో లాభ స్సంపూర్ణే పూర్ణలాభదః॥

తా. పృథివి, అప్పు, తేజము—ఇవి మూఁడువిధములుగానుం[illegible] తత్త్వము ఖండమయిన ఖండఫలమును, పూర్ణమయినఁ బూర్ణఫలము కలుగును.

ఆదౌ చ ప్రవహే త్తోయం పశ్చాత్పృథ్వీ వహేద్యదా।
యాత్రాసిద్ధి మవాప్నోతి సంగ్రామే చ జయో భవేత్॥

తా. పుత్రుని అభిలషించువానికి సంభోగకాలమునందు, చంద్రస్వరమును స్త్రీకి సూర్యస్వరమును అయినయెడల సంతానకోరిక ఫలించును.

పూర్ణాపూర్ణాది భావజ్ఞో జ్ఞానీ సంగ్రహనిర్గమే ।
గర్భాధానే భవేత్ జ్ఞానం కర్తుర్జ్ఞాత్వా చ సంగమమ్ ।

తా. పూర్ణాపూర్ణవిభేదము నెఱింగినవాఁడు సంగ్రహనిర్గమములు తెలిసికొనును. గర్భాధానమునందు వానికి జ్ఞానోదయమగును.

స్త్రియాః ప్రవేశే భానోశ్చ పుంసి చంద్రస్య నిర్గమే ।
పూర్ణాంగాగోఽథ పతేద్రేతః పుమాన్ గర్భేతు జాయతే ।

తా. సంభోగసమయమున సూర్యనాడియందు స్త్రీకి ప్రవేశమును పురుషునకు నిర్గమమును అయినచో పూర్ణాంగమగును. అపుడు వీర్యము స్ఖలించినచో పురుషుఁడు జనించును.

ప్రవేశ నిర్గమౌ ప్రాణాష్షట్ ప్రాణాః ఫలసంజ్ఞకః ।
ఫలానాం షష్టిరేవ స్యాత్ ఘటికేతి ప్రకీర్తితా ॥ 19

తా. ప్రవేశనిర్గమములు రెండును "ప్రాణ"మనఁబడును; అట్టివి యాఱు ప్రాణములచేత "ఫల"మనఁబడును; అట్టి ఫలము లఱువదిచే యొక గడియ యగుచున్నది.

ఘటీభిః పంచభిశ్చంద్రే శతవర్షాణి జీవతి ।
షడ్భిర్ఘటీభిర్నవతి జీవితం నిశ్చితం భవేత్ ॥ 20

తా. చంద్రస్వరమునందు ఐదుగడియలు నడిచినయెడల నూఱు సంవత్సరములు బ్రదుకును; ఆఱుగడియలు నడచినయెడల తొంబది సంవత్సరములు బ్రదుకును.

సప్తభిస్తు అశీతి స్యు రష్టభిస్సప్తతి స్స్మృతమ్ ।
నవభిష్షష్టి రేవస్యుః పంచాశద్దశభిః స్మృతమ్ ॥ 21

తా. ఏడుగడియలు నడిచినయెడల యెనుబదిసంవత్సరములును, ఎనిమిది గడియలు నడిచినయెడల నరువది సంవత్సరములును, పదిగడియలు నడిచినయెడల నేబది సంవత్సరములును జీవించును.

చత్వారింశచ్చ రుద్రైస్తు త్రింశద్ద్వాదశభిః స్మృతమ్।
త్రయోదశసు వింశతిశ్చ చతుర్దశసు దశకః ॥ 22

తా. పదునొకండుగడియలు నడిచిన నలుబదియేండ్లును, పండ్రెండు గడియలయిన ముప్పదియేండ్లును, పదమూఁడు గడియలయిన నిరువది యేండ్లును, పదునాల్గు గడియలయినఁ బదియేండ్లును జీవించును.

ఘటీభిః పంచదశభిర్వర్షమేకం తు జీవతి ।
ఘటీభిర్షోడశభిరాయుష్షాణ్మాస ముచ్యతే । 23

తా. పదునైదుగడియలు నడిచిన నొక్కయేఁడును, పదియాఱుగడియలు నడిచిన ఆఱునెలలును జీవించును.

పంచభ్యశ్చ ఘటీభ్యశ్చ అధికం సంచరేద్యది ।
యావద్ఘటోఽధికా జాతాస్తావ దాయుర్వినశ్యతి । 24

తా. చంద్రస్వరము ఐదుగడియలు దాఁటినపిమ్మట యెంతసేపు సంచరించిన నాయువంత క్షీణించును.

ఇ. ఇత్యుమామహేశ్వరసంవాదే స్వరచింతామణౌ గర్భజ్ఞాన ప్రకరణం నామ సప్తదశోఽధ్యాయః ॥

తా. ఇది ఉమామహేశ్వర సంవాదమయిన స్వరచింతామణియందలి "గర్భజ్ఞాన ప్రకరణ"మనఁబడు సప్తదశాధ్యాయము.

అష్టాదశోఽధ్యాయః

అష్టాదశాధ్యాయము

నష్టే భ్రష్టే హృతే బద్ధే మృతే వ్యా దేశాంతరే స్థితే।
వ్యాధ్యాదిషు కృతప్రశ్నే జీవనాడ్యాం ధ్రువం భవేత్॥

తా. పోయినది, చెడిపోయినది, దొంగిలించినది, అడ్డగించినది, [illegible] పోయినది, పరదేశమందున్నది, వ్యాధియందున్నది మొదలైనవాని విషయము ప్రశ్న జీవనాడియందు చేసిన, నిజము తెలియనగును.

వ్యాధితస్య మనుష్యస్య యో రోగో యస్య కస్య చ।
ఇతి చింతితవిజ్ఞానే తత్త్వచారవశాద్వదేత్॥

తా. వ్యాధియందున్న మనుష్యునకు, ఎవనికి ఏరోగము కలిగినది అను ప్రశ్న రెండు నాడులయందు, తత్త్వజ్ఞానమువలన విచారనిశ్చయము తెలుపవలయును.

పీయరోగో భవేచ్చైవ పృథ్వీతత్త్వం వహేద్యది।
శ్వాసకాసశ్లేష్మరోగా వారితత్త్వం వహేద్యది।

తా. ప్రశ్నను చేయునప్పుడు పృథ్వీతత్త్వమైనయెడల ... రోగమును జలతత్త్వమైనయెడల శ్వాసకాసశ్లేష్మరోగములనియు తెలుపవలెను.

శైత్యరోగో భవేదగ్నౌ వాతరోగశ్చ మారుతే।
వ్యోమతత్త్వే మృతిం విద్యాత్ త్రిదోషం సంక్రమే భవేత్॥

తా. అగ్నితేజస్తత్త్వమున, శైత్యరోగమును, వాయుతత్త్వమున వాతరోగమును, ఆకాశతత్త్వమున మృతియు, సుషుమ్నయందు త్రిదోషమును కలుగును.

యది పృథ్వీ చ తేజశ్చ భానౌ మాహేశ్వరో జ్వరః।
పృథ్వీ జలం చ వహ్నిశ్చ చంద్రే స్యాద్వైష్ణవజ్వరః॥

తా. సూర్యస్వరమునందు పృథ్వీతత్త్వము, తేజస్తత్త్వము వున్నయెడల, మాహేశ్వర జ్వరమును, చంద్రస్వరమునందు, పృథ్వీ, జలము, అగ్నితత్త్వములుండిన వైష్ణవజ్వరమును వచ్చును.

వాయురుష్ణో భవేద్యత్ర వాతజ్వరసముద్భవః।
తేజస్త్వతిముష్ణం చేత్పిత్తజ్వర ఉదాహృతః॥

తా. వాయుతత్త్వము వేడిగానున్న వాతజ్వరమగును. తేజస్తత్త్వము మిక్కిలి వేడిగానున్న పైత్యజ్వరమని తెలియదగును.

ఆపశ్చాత్యంతముష్ణాశ్చేత్ శ్లేష్మజ్వరసముద్భవః।
తత్త్వానాం చ సమాయోగే ద్వంద్వజో భవతి జ్వరః॥ 7

తా. జలతత్త్వము మిక్కిలి వేడిగానున్న శ్లేష్మజ్వరమును, వాయుతత్త్వముతో యే యితరతత్త్వము కలిసినను, ద్వంద్వజ్వరమును అగునని తెలియవలెను.

ఊర్ధ్వం వా సమ్ముఖే దూతః పృచ్ఛేద్వామస్వరే స్థితః।
పృష్ఠే దక్షే తథాధస్తం సూర్యే దూతః స్వధస్థితః॥ 8

తా. చంద్రస్వరమునందు దూత యెదురుగా నుండియు, పైనుగా నుండియు అడిగిన శుభము కలుగును. సూర్యస్వరమునందు వెనుక భాగమున క్రిందగానుండి అడిగిన మేలు చేకూరదు.

జలం ధరా చ సోమే చ రోగీ రోగాత్ప్రముచ్యతే।
వాయురగ్నిస్తథాకాశం సర్వే గచ్ఛేద్యమాలయమ్॥ 9

తా. చంద్రనాడియందు రోగిని గురించి ప్రశ్న అడిగినయెడల జలము, భూమి తత్త్వములుండిన, రోగి బ్రతుకును. వాయువు, అగ్ని, ఆకాశము తత్త్వములుండిన రోగి బ్రతుకదు.

అంతర్గతే నిరోగీ స్యాన్నిర్యాతే తు బహిర్గతే।
నారీ నరో వా తేనైవ జ్ఞాతవ్యం సర్వదా బుధైః॥

తా. రెండు నాడులయందును, ఆడదిగాని, పురుషుడుగాని, రోగమును గురించి ప్రశ్న చేసిన స్వరపూరకమైనయెడల రోగము కుదురును. స్వరము రేచకమైన, మరణించును.

సూర్యదక్షిణభాగకే హి పురుషం రోగేణ యుక్తం స్త్రీ
స్థిత్వా పృచ్ఛతి చేత్తదా స పురుషో జిత్వా చిరంజీవతి
రామా చైవ రుజాం గతా ఇతి యదా తిష్ఠేద్ధవః పృచ్ఛతి
చంద్రే తిష్ఠతి వామగ శ్చ నిరుజా రామా చిరం జీవతి।

తా. పురుషుడు రోగపీడితుడై యుండగా, వాని భార్య సూర్యస్వరమునందు, దక్షిణభాగమున నిలబడి యడిగినచో, ఆపురుషుడు బ్రతికిననియు, ఆయుది రోగపీడితయై యుండగా ఆమె భర్త చంద్రస్వరమున ఎడమభాగమునుండి యడిగిన నామె బ్రతుకుననియు తెలియవలెను.

రోగార్తే కామినీ చంద్రే భాస్కరే చ తథా పుమాన్।
తత్కాలే తు కృతే ప్రశ్నే న సందేహో న జీవతి॥

తా. పురుషుడు రోగార్తుడై యుండగా చంద్రస్వరమందు ప్రశ్నించినను, ఆయుది రోగార్తురాలై యుండగా సూర్యస్వరమందు ప్రశ్నించిన యిరువురును బ్రతుకరు. సందేహము లేదు.

ఊర్ధ్వస్థానే స్థితే జీవేఽధస్థానం చైవ గచ్ఛతి।
తదా జీవతి జీవోఽసౌ సదా రోగైస్తు ముచ్యతే।

తా. జీవుడు ఊర్ధ్వస్థానమందున్నప్పుడు, దూత, క్రిందభాగమునుండి ప్రశ్న చేసిన, ఎన్నిరోగములున్నను, రోగి బ్రతుకును మంచివాడగును.

జీవస్య జీవనే యశ్చ జీవారూఢశ్చ పృచ్ఛతి।
జీవే న్నర ఇతి జ్ఞేయో జీవః పూర్ణకళో యది॥

తా. జీవుడు పూర్ణకళతో నున్నయెడల, జీవుడు బ్రతుకవాడని ప్రశ్న జీవారూఢుడై ప్రశ్నించిన, ఆ నరుడు బ్రతుకును. శుభమగును.

జీవం కరే గృహీత్వా చ జీవం వా ప్యవలోక్య చ।
జీవస్తు జీవితం పృచ్ఛేత్తస్య సిద్ధిర్న సంశయః॥

తా. జీవమును చేతియందు గ్రహించిగాని, జీవమునవలోకించి జీవముయొక్క జీవితమును గురించి ప్రశ్న చేసిన, ఆరోగి తప్పక బ్రతుకును

ఆదౌ శూన్యగతో దూతః పశ్చా త్పూర్ణం విశేద్యది।
మూర్ఛితోఽపి ధ్రువం జీవే ద్యదర్థం పరిపృచ్ఛతి। 16

తా. దూత మొదట శూన్యస్థానమందు ప్రశ్నించి ఆపిమ్మట పూర్ణస్థానమును ప్రవేశించి, ప్రశ్న చేసిన, మూర్ఛాగతుడైనను, వెంటనే లేచి జీవించును.

పూర్ణస్థః పృచ్ఛతే దూతః పశ్చా చ్ఛూన్యం విశేద్యది।
మృతిస్తు తత్ర విజ్ఞేయో యదర్థం పరిపృచ్ఛతి। 17

తా. దూత, పూర్ణస్థానమందుండి ప్రశ్నించినపిమ్మట శూన్యస్థానమును ప్రవేశించిన యెడల, రోగి మరణించును.

స్థితః పృచ్ఛతి సంపూర్ణే పశ్చా చ్ఛూన్యం భవేద్యది।
నిష్ఫలం తద్విజానీయా త్సర్వకార్యేషు సర్వదా 18

తా. దూత ప్రశ్నించు సమయమున పూర్ణమైన నాడిగానుండి ఆపిమ్మట శూన్యనాడిగా పరిణమించినయెడల యెల్లప్పుడును, అన్నికార్యములను నిష్ఫలములగును.

అథ శూన్యగతః పృచ్ఛే త్పశ్చా త్పూర్ణం భవేద్యది
తదా సర్వార్థసిద్ధి స్స్యా త్కథితం తు వరాననే। 19

తా. పార్వతీ! దూత శూన్యస్థానమును జేరి ప్రశ్నించిన, ఆపిమ్మట పూర్ణస్థానమైన యెడల, సమస్త కార్యములు సిద్ధించును.

వ. ఇత్యుమామహేశ్వరసంవాదే, స్వరచింతామణౌ రుజాది
కాల లక్షణం నామాష్టాదశోఽధ్యాయః

తా. ఇది ఉమామహేశ్వర సంవాదమైన స్వరచింతామణియందలి "రుజాదికాల లక్షణ" మను అష్టాదశాధ్యాయము.

ఏకోనవింశోఽధ్యాయః

ఏకోనవింశాధ్యాయము

యుద్ధాధ్యాయం ప్రవక్ష్యామి పురావృత్రయసురేణ హై ।
కీదిశాస్స్వాస్సురా స్సర్వే తేనామార్గం కథయా మ్యహమ్ ।
తథా కోటి ద్వంద్వయుద్ధేచ తురంగ మహాహవే ।
జయస్యాపజయస్యాపి నిశ్చయం కథయా మ్యహమ్ ॥ 1

తా. పార్వతీ! యుద్ధాధ్యాయము చెప్పుచున్నాను. పూర్వము స్వ తెలసిన, వృత్రాసురునితోను యుద్ధముజరిగినపుడు దేవతలు సాధను పిరి. ఆ యుద్ధమందలి మార్గములను, ద్వంద్వయుద్ధము, చతురంగ మహాయుద్ధము, జయాపజయములు పొందఁదగువానిని చెప్పుచున్నాను.

పూర్వే ఉత్తర ఈశాన్యే సోమస్త్వైవ శుభప్రదః ।
దక్షిణే నిర్బతౌ చైవ పశ్చిమే భాస్కర స్స్మృతః ॥
అగ్రే వామస్థితి శ్చంద్రః పృష్ఠే దక్షే రవి స్థితః ।
సూర్యే యుద్ధం విజానీయా చ్చంద్రే చ సంధి ముచ్యతే ।
సూర్యేచ విషమా వర్ణాస్సమవర్ణా నిశాకరే ।
రహస్యే భాషతే దూతి స్సదా లాభోఽన్యథానహి ।
చంద్రస్థానే స్థితః పృచ్ఛే త్తస్మిన్నన విశే ద్యది ।
పృచ్ఛకః ప్రథమో భంగీ ద్వితీయో జయవాన్భవేత్ ।
సూర్యస్థానేస్థితః పృచ్ఛే త్తత్రైవ నిర్గమో భవేత్ ।
ప్రథమే జయచింతా చ ద్వితీయో భంగ మావిశేత్ ॥ 7
వామే వా యదివా దక్షే సంపూర్ణే పరిపృచ్ఛతి ।
ప్రశ్నయతే త్రతి ఘాత తత్కాన్యే ఘాతం న సిద్ధి శేత్ ।
శూన్య స్థానేస్థితః పృచ్ఛే త్తదా ద్వస్య మృతి ర్భవేత్ ।
ద్వితీయస్య జయంచాసు సత్యం సత్యం న చాన్యథా ॥ 9

యుద్ధస్యాయ కృతప్రశ్నః పూర్ణస్థః ప్రథమే జయః ।
రిక్తస్థేతు ద్వితీయస్తు జయా భవతి నాన్యథా ॥ 10

తా. తూర్పు, ఉత్తరము, ఈశాన్యము, దిక్కులందు చంద్రస్వరము శుభప్రదము దక్షిణము, నిర్బతి, పడమర దిక్కులందు సూర్యస్వరము శుభప్రదము. ఎదుట ఎడమవైపు చంద్రుడుండిన సంధి యగును. వెనుక, కుడివైపు సూర్యుడుండిన యుద్ధము కలుగును. సూర్యనాడియందు బేసి సంఖ్యగల అక్షరములతోను, చంద్రనాడియందు సమసంఖ్యగల అక్షరములతోను దూతి రహస్యమందు ప్రశ్నించిన లాభము కలుగును. అట్లు కాకున్న లాభించదు. చంద్రస్వరమందుండి దూత యుద్ధమున జయాపజయములనడిగిన మొదటివానికి నష్టమును, రెండవవానికి జయమును చెప్పవలయును. సూర్యస్థానమందుండి ప్రశ్నచేసిన, అదుమయమున స్వరము నడచిపోయిన, మొదటివానికి జయము, రెండవవానికి నష్టము కలుగును. రెండు నాడులు పూర్తిగా యున్నపుడు గాయము కలదా లేదా అని ప్రశ్నించిన గాయము సిద్ధముగా నుండును. రెండు నాడులు శూన్యమైనపుడు ప్రశ్నించిన గాయములేదని చెప్పవలెను. చంద్ర సూర్య నాడులు శూన్యమైనపుడు యుద్ధమున జయాపజయములు ప్రశ్నించిన మొదటివానికి మరణము, రెండవవానికి జయము నిశ్చయముగా కలుగును. రెండు నాడులు పూర్తిగా నుండగా ప్రశ్నించిన మొదటి వానికి జయము, శూన్యముగా నుండగా ప్రశ్నించిన రెండవవానికి జయము కలుగును.

పింగళాంతర్గతే ప్రాణే సమవర్ణే విషం ప్రకేత్ ।
ఇడాయాంవిషమే శూన్యే నిర్గమే చ విషం వ్రకేత్ ॥ 11
ఇడయా మాగమే కాలే పూర్ణనాడీగతే తదా ।
ప్రశ్నఃకృతో వా నశ్వతిస్తూర్ణం స్థితోఽపజయీ భవేత్ ।
భానౌ తదేస్థితే పృచ్ఛే ద్భాస్పృచ్ఛ విషసంగతే ।
ద్వితీయో జయ మాప్నోతి భంగ స్స్యా త్ప్రథమస్యచ ।
చంద్రే తుదస్థితే పృచ్ఛే త్తస్మిం శ్చ విషసంగతే ।
ద్వితీయస్య భవే ద్భంగో విజయః ప్రథమస్య చ ॥ 14

శూన్యే వహతి వామే చ నామ యస్య సమాక్షరమ్।
జయతే నాత్ర సందేహో నాడీమధ్యే చ లక్షయేత్॥ 17
దక్షనాడీ ప్రవాహే చ య శ్శూన్యే విషమాక్షరమ్।
తదా మహాబలో భూత్వా జయతే నాత్ర సంశయః॥ 18
యస్తు సంగే భవే ద్వాయు రావిశే త్తత్ర పృచ్ఛకః॥
తస్యఘాతో మృతి ర్నాస్తి బహిస్థో మ్రియతే స్ఫుటమ్।
చంద్రస్యామంత్రణే సూర్య స్సమాగచ్ఛే ద్దవర్ధకమ్।
తదా కార్యస్య హాని స్స్యాత్కాలేనామంత్రణం భవేత్।

తా. సూర్యనాడి ప్రవేశించునపుడు సమానఅక్షరములుగల ప్రశ్న చేసినను, చంద్రనాడి పోవునపుడు బేసి సంఖ్యగల అక్షరములుగల ప్రశ్న చేసినను విషతుల్యమగును. చంద్రనాడివచ్చునపుడు, పూర్ణస్థానమునందుండిన, ప్రశ్న చేసినను, చేయక పోయినను కూడ జయము కలుగును. సూర్యనాడి జీవమందుండగా ప్రశ్నించిన, రెండవవానికి జయమును మొదటి వానికి అపజయమును కలుగును. చంద్రనాడి జీవమందుండగా ప్రశ్నించిన మొదటివానికి జయమును, రెండవవాని కపజయమును కలుగును. చంద్రనాడి శూన్యముగా నున్నపుడు ప్రశ్న చేయగా, ఎవనిపేరు సమాక్షరములు కలిగియుండునో, వానికి జయము కలుగును. సూర్యనాడి శూన్యముగా నున్నపుడు, ఎవనిపేరు విషమాక్షరములు కలిగియుండునో వానికి మిక్కిలి బలము కలిగి జయమును పొందును. నాడి ప్రవేశించునపుడు ప్రశ్న యడిగిన గాయము కలుగును. గాని చావులేదు, స్వరము పోవునపుడు ప్రశ్నించిన మరణించునని గ్రహింపవలెను. చంద్రుని ధ్యానముచేయగా సూర్యస్వరము వచ్చిన నష్టము కలుగును, మరియు, కార్యహాని సంభవించును. యజమాని పిలువబడును. చంద్రస్వరమే వచ్చినయెడల శత్రుమధ్యమున సింహమువలె నిర్భీతిగా యుద్ధమందు సంచరించును.

యుద్ధే జలోదయే చంద్రే నాస్తి లోహాదిపాతనమ్।
యుద్ధం భవతి సూర్యే చ శూన్యస్థే త్వపలాయనే॥ 19

చంద్రే పృథివ్యాం యుద్ధం స్యా జ్జలే సంధిం సమాదిశేత్
తేజస్తత్వే భవే ద్ఘాతో వాతే భంగో మృతి ర్ఖగే। 20
భానౌ పృథివ్యాం ఘోర స్స్యా త్పాశయే స్యా త్పలాయనమ్
తేజసి జయ మాప్నోతి వాయౌ యుద్ధే పలాయనమ్॥ 21
వ్యోమతత్త్వే భవే ద్ఘాతో యద్వా యుధ్యతి వానరః।
గణభూమౌ మృతి ర్నాస్తి గృహాగమనతో మృతిః॥ 22
యదా నాడీ ద్వయం నాస్తి తదా నైరిమృతి ర్భవేత్।
జయం పరాజయం జ్ఞేయం కీర్తితా చ యథోచితమ్॥ 23

తా. ప్రశ్నసమయమున చంద్రునితో జలతత్త్వముండిన కత్తిదెబ్బలు దేహమున కంటవు. సూర్యస్వరమున యుద్ధము కలుగును. శూన్యమునందు పారిపోవును. చంద్రస్వరమున భూమియైన కలహమును, జలతత్త్వమైన సంధియు అగ్నితత్త్వమైన గాయపడుటయు, వాయుతత్త్వమైన పారిపోవుటయు ఆకాశతత్త్వమైన చావును సంభవించును. సూర్యనాడియందు భూమియైన గాయమును, జలమందు పారిపోవుటయు, తేజస్సుతో నుండిన విజయమును, వాయుతత్త్వమైన యెడల పారిపోవుటయు కలుగును. ఆకాశతత్త్వమైనయెడల గాయము కలిగి యుద్ధభూమియందు చనిపోక, గృహమందు మరణించును. రెండు నాడులు లేనియెడల శత్రువులు చత్తురు. జయము, పరాజయము సమయానుకూలముగ తెలియవలెను.

భానువారస్య రాత్రౌ తు భానునాడ్యాం సుఖం స్వపేత్।
ప్రాత శ్చంద్రే జలే జాతే తదా తస్య జయో భవేత్॥ 24
భానువారే చంద్రనాడ్యాం సుప్తో భానౌ ప్రబోధితః।
ఆకాశే తు గతో యుద్ధం న సద్యో మ్రియతే నరః॥ 25
వామే వా యది వా దక్షే యస్య వాయుః ప్రవర్తతే।
తదా తత్పాద ముద్ధృత్య నిర్గచ్ఛే న్నిజమందిరాత్॥ 26
గృహం చంద్రేణ సంప్రాప్య ప్రవిష్టో భానునాంగతే।
శూన్యాంగే యస్య వా వైరి కంఠస్థోఽపి జయో భవేత్॥ 27

స్థాయీ చేత్పూరకే గచ్ఛే ద్వారే ప్రచ్ఛేజ్జయో భవేత్
యాయీ చ నిర్గమే దేహం భాస్కరేణ జయో భవేత్।

తా. ఆదివారమున రాత్రి సూర్యనాడియందు సుఖముగా నిద్ర బొంది, మరునాడుదయమున చంద్రనాడియందులేచి జలతత్త్వమునందు బయలుదేరి యుద్ధమునకు పోయిన, వానికి జయము చేకూరును. ఆదివారమురాత్రి చంద్రనాడియందు నిద్రించి సూర్యనాడియందు మేల్కొని ఆకాశతత్త్వమున బయలుదేరి యుద్ధమునకు పోయిన, అతడు వెంటనే చచ్చిపోవును. సూర్యచంద్రులున్న నాడిగల పాదమును ముందుంచి యింటి నుండి బయలుదేరిన వానికి జయము తప్పక కలుగును. చంద్రస్వరమున యిల్లువిడచి సూర్యస్వరమునందు యుద్ధభూమిని జేరిన, సూర్యభాగమున శత్రువున్నను, తాను వానికి కట్టుబడినను కూడ జయమును పొందును. నిలచియున్నవాడు, చంద్రస్వరమున పూర్తిచేసుకొని యిల్లు బయలుదేరు జయము కలుగును. యుద్ధభూమికివచ్చినవాడు సూర్యస్వరమందు యిల్లు బయలుదేరిన జయము కలుగును. యుద్ధభూమికి వచ్చినవాడు సూర్యస్వరమందు యిల్లుబయలుదేరిన, తప్పక జయముకలుగును.

సింహే వృషే జయే త్సూర్యే ధ్వజే నాగే చ చంద్రమా।
యుద్ధం కుర్యాత్తు భేదం నై యాయీస్థాయీ విచార్యతే।
యస్యాం దిశి జయోఽస్యస్య ప్రభోరితి చ పృచ్ఛతి।
తదాత్మన స్తు యద్వాయు స్తస్యాం దిశి జయో భవేత్।

తా. సింహమందు, వృషభమందు, సూర్యనాడియుండిన జయము కలుగును. ధ్వజమందును, నాగమందును, చంద్రస్వరముండిన జయము కలుగును. యుద్ధమునకు పోవువారును, యుద్ధమందుండువారును యీభేదమును తెలుసుకొనవలయును. ఏదిక్కున జయము కలుగగలదని ప్రశ్నించిన తనకు ఏస్వరముండునో ఆ దిక్కున జయము కలుగునని తెలియును.

ఆధారస్థానకే జీవ శ్చాదిన మోక్ష జయో రణే।
ఆధారే నిర్గమే శూన్యే ప్రియతే ప్రథమో నలః॥ 31

ఆధారం నాస్తి చేత్ప్రశ్నే సంధిం తత్ర సమాదిశేత్।
ఆధారేణ భవే త్సిద్ధం ద్వయో ర్యుద్ధం న సంశయః॥ 32
శక్త్యా చ బలినో యోధా యే స్థితాః శక్తిమండలే।
శూన్యస్థ శ్శత్రుసంఘాతః పూరకే యది తేస్థితాః॥ 33
అన్యథా యే స్థితా స్తేషాం మరణం త్వవిదూరతః।
తైస్తు సార్థం న గంతవ్యం రణభూమే ర్మనీషిభిః॥ 34
రథం జయతి భూమ్యాం చ పదాతే ర్వ్యజయో జలే।
మతంగాంశ్చ జయేద్వహ్నౌ వాయౌ తు వాజినాం జయః॥

తా. ఆధారమునుండి స్వరము తీరముగానున్నపుడు ప్రశ్నించిన ఆదివామముగలవానికి జయముకలుగును. ఆధారమున స్వరము నిర్గమించునపుడు శూన్యముగానున్న, ప్రథముడు మరణించును. ఆధారరహితముగా జేసి ప్రశ్నచేసిన సంధి పొసగును. ఆధారము సిద్ధించినపుడు యిరువురకు యుద్ధము సిద్ధించును. బలవంతులగు సమస్తయోధులు శక్తిమండలమున ధరించుకొని యుద్ధము చేయుదురేని, వారు శత్రువులను సంహరించి జయమును పొందుదురు. శక్తిమండలమును చూడక యెవరు యుద్ధము చేయుదురో, వారికి చావు వెంటనే సంభవించును. బుద్ధిమంతులు యుద్ధభూమికి వారితో కూడ పోగూడదు. పృథ్వీతత్త్వమున రథములను, జలతత్త్వమున కాల్బలమును, తేజస్తత్త్వమున ఏనుగులను, వాయుతత్త్వమున గుర్రములను జయించగలుగును.

ద్వంద్వయుద్ధం ప్రవక్ష్యామి శృణు దేవి సమాహితా।
యస్య విజ్ఞానమాత్రేణ త్రైలోక్యే విజయో భవేత్ 36
వ్యాఘ్రబ్యం చే హరి ర్యద్వ న్మేసుల్యం చేఽనిలో యథా।
నగబ్యం చే యథా వజ్రం తాం వేళాం కథయామ్యహమ్॥
రవినాడ్యాం త్వగ్నితత్త్వే యథాసౌ కలహం గతః।
రిపుస్సైన్యం నిహం త్యాశు వాజివారణమస్తకే। 38

యుద్ధకాలే యదా చంద్ర స్థాయీ జయతి నిశ్చయః।
ఏవం తు భానువాహే చ యాయీ జయతి నాన్యథా।
భానౌ చాగ్రే వాహినీ స్యాత్సోమే స్యాత్పృష్ఠత స్థితా।
భానౌ చాగ్రే వాహినీ స్యాత్సోమే స్యాత్పృష్ఠత స్థితా।
ఏవంచే దమృతా సేనా వ్యత్యయే రక్తవాహినీ। 40

తా. దేవీ! నీకును ద్వంద్వయుద్ధ విధానమును జెప్పెదను. ఇరువురికి యుద్ధమునందు జయము లభించును. మృగయందును సింహమువలె, మేఘ సమూహమందు, గాలివలె పర్వత సంచయమందు వజ్రమువలె, జయప్రదమగు సమయమును తెల్పెదను. సూర్యనాడియందు శేషశత్రువుల యుద్ధమొనర్చిన, ఏనుగులమీద, గుర్రములమీదనున్న శత్రు సైన్యము లైనను పరాజితులగుదురు. రణమునందు చంద్రస్వరమందున్న స్థాయిగానుండువారు జయించును. సూర్యస్వరమందుండిన వచ్చినవారు జయించును. సూర్యస్వరమందున సైన్యమును ముందుభాగమున నుంచుకొనవలెను. విరుద్ధముగా నుండిన సేన మరణించును. శేషముగానుండిన సైన్యమునకు నెత్తురు కారును. బాధలు కలుగును.

అధోర్ధ్వపృష్ఠే వామభాగే ఛురికాం ధారయే ద్బుధః।
పూరకే సోమవాహే స్యాత్ స్థానా దూర్ధ్వం విధారయేత్।

ఊర్ధ్వాత్పృష్ఠే దక్షభాగే ఛురికాం ధారయే ద్బుధః।
రేచయిత్వా సూర్యవాహే ఘాతయేచ్ఛసినా హితాన్।
సంగ్రామార్గే ప్రాణే శస్త్రం మతా చ వర్జయేత్।
భంగం చ సూచయే చ్ఛ్వాసో నాడీం చైవ విలోకయేత్।
సంక్రమే తదిలో యుద్ధే వామోఽప్యంతిగతో భవేత్।
జయతే నాత్ర సందేహో యది నాడీ చ ఖండితా।

తా. చంద్రస్వరమున ఎడమభాగమున క్రిందివృష్ఠిలో పూరించి కత్తిపట్టి యుద్ధము చేయవలెను. కుడిభాగమున కత్తిపట్టి, సూర్యస్వ

రమున రేచకముచేసి కత్తిని ప్రయోగించిన జయము కలుగును. యుద్ధమున సూర్యస్వరము వచ్చిన, భంగము కలుగును. యుద్ధమందు సమయమున నాడిని నిశ్చయించనిచో శస్త్రమును ధరింపరాదు. యుద్ధకాలమున సూర్యస్వరము వచ్చి, పిమ్మట చంద్రస్వరము వచ్చిన జయము కలుగును. నాడిఖండిత మైనను జయము కలుగును.

అథ సంగ్రామమధ్యే తు యస్య నాడీ ప్రవాహతే।
తావ జ్జయ మవాప్నోతి శూన్యే భంగం సమాదిశేత్॥
ప్రాణాంతే తు రిపూణాం చ ఛాయాయాం ప్రవిశేన్నరః।
స్థాయినో దిశి చంద్రస్య సౌర్యాం వై యాయినో జయః॥
సంక్రాంతిం సంప్రవక్ష్యామి యుద్ధకాలే యథాస్థితమ్।
చంద్రసూర్యసమావాహ స్సంక్రాంతి రభిధీయతే। 47
పశ్యే దురిసి సంక్రాంతిం న్యస్య హస్తం పరీక్షయేత్।
న లగ్నే యదివా యుద్ధే జ్ఞేయ మస్తమనం బుధైః॥48
సా చ దావానలప్రఖ్యా యావద్దగ్ధా చ దృశ్యతే।
సంగ్రామాచ్ఛ సమాగత్య మ్రియతే గృహమధ్యతః॥
ద్వయో ర్వాహే తథా పృచ్ఛే తస్తినా స్తిష్ఠయతే యః
అతిచారే భవే ద్యుద్ధం భంగ స్స్యా దుపద్రుతేః॥ 50
విషువే వైరిణాం దృష్ట్వా యుద్ధే పశ్చా న్నివర్తతే।
రేఖాం కుర్యా ద్ద్వయో ర్మధ్యే లంఘిత స్త్రియతే౽రిః॥
యో యా పశ్యతి సంక్రాంతౌ సుభతత్త్వం యదా౽రిః॥
భటస్య తస్య తీవ్రాణ్యే సంగ్రామే విజయో భవేత్॥ 52
క్రూరతి ద్వే చ సంక్రాంతౌ స్థాపయే న్నిరతో భటమ్।
చంద్రస్థానం గతే సూర్యే చాగ్నేయాభిముఖో భవేత్॥

తా. యుద్ధమధ్యమందు, ఏ నాడి యుండునో ఆ నాడి యుండునంతవరకు జయము కలుగును. ఆ నాడి అంతమైన యెడల భంగము వాటి

లును. ప్రాణముపోయినను శత్రువులనీడకు పోయి యుద్ధముచేయకూడదు. చంద్రస్వరమున నిష్క్రమించి పోయినచో జయము. సూర్యస్వరము నిష్క్రమించి వచ్చినవానికి జయము. పార్వతీ! సంక్రాంతినిగురించి చెప్పెదను. యుద్ధసమయమున సూర్యనాడి, చంద్రనాడికూడ సమముగా సంభవించుచో దానిని సంక్రాంతి యందురు. గుండెపై చేయివైచిన కదలికలేక యుండిన వరి ప్రశ్నయుడు వదగును. అట్టి సంక్రాంతి గా న్నితో సమానమనిచెప్పితో సన్నంతవరకు పోనప్పుడు యుద్ధమా యింటికివచ్చి మరణించును సంక్రాంతికాలమందు శుభాశుభ ప్రశ్నలు రించుట లేదని చెప్పదగును. సంక్రాంతి అతిచారగతిని పొందిన యు భంగమును, యుద్ధమునందు గాయమును తగులును. యుద్ధము సరిగా పుడు శత్రువుతో యుద్ధముచేయక పనుకొదిన యోధుల, వారి కిలిచేత దాటినవాడు మరణించును. ఎవరైనను సంక్రాంతివేళ శత్రువు గ్రహించిన, అట్టివానికి ఈశాన్య ఈశాన్య భాగమున జయముకల్గును. సంక్రాంతియందు పూరతత్త్వము నడిచిన, నిర్ఋతిస్థానమున నిలువవలయును. చంద్రునిలో సూర్యుడుండిన ఆగ్నేయాభిముఖముగ నుండవలయును.

సూర్యస్థానంగతే చంద్రే వాయవ్యాభిముఖో భవేత్।
తత్రైవ వాయుర్వక్రశ్చ తత్కార్యశ్చ వక్రతాం వ్రజేత్।
ప్రథమే భంగ మాప్నోతి పశ్చా ద్విజయ మోచనే।
తేజో వాయూ వక్రగతీ సముతే తు భటస్య చ।
హా స్త్రీఘాతి మవాప్నోతి తతో నేత్రే క్షతం భవేత్। 5[illegible]
కాలదండం వహే ద్వాయుః క్షతం స్యా చ్చతురంగుళే
ఆప స్స్పృష్ట్వా చలే ద్వక్రం జయ స్స్యా చ్ఛంగమే వచ
వాయు శ్చ సలిలం స్పృష్ట్వా తేజ శ్చ పరిసంవహేత్।
హా స్త్రీక్షతం తతో భూశ్చ సంగ్రామే విజయో భవేత్।
ఆకాశేఽగ్ని! పృథివ్యాం చ యదా సంవహతే మరుత్।
భటశ్చ మృతి మాప్నోతి భార్యా వహాన్న పశ్చే దివా।

నవాలే స్పూర్తి మహాకాశే తేజ స్తత్త్వే చ వహసి।
జలే నష్టే క్షితౌ కుష్ఠే వాయూ పృష్ఠస్థలే క్షతః॥ 59
సంపూర్ణసంక్రమే పృచ్ఛే త్తత్కాలే చ్చంద్రోదయో భవేత్
తదా సర్వార్థసిద్ధి స్స్యా త్సూర్యే హానిం వినిర్దిశేత్। 60

తా. సూర్యనాడియందు చంద్రుడుండిన బంటును వాయువుదిక్కున కదలకుండవలెను. వాయువు వాసము వరుసన వక్రగతిని పొందిన కార్యము కూడ వక్రించును. మొదట భంగమునకులోనై పిమ్మట జయము సంభవించును. శత్రువుచేత పట్టుబడినను, విడుదలయగును. తేజస్సు, వాయువుకూడ వక్ర గతిని పొందిన బంటునకు చేతియందుగాని, కన్నులయందుగాని గాయము కలుగును. సూర్యనాడి కాలదండరీతిని నడిచిన ఆగాయము 4 అంగుళ ములు తగులును, సూర్యనాడి జలతత్త్వమునుబట్టి వక్రగతినిపొందిన మొదట జయమును పిమ్మట భంగమును కలుగును. సూర్యనాడి జలతత్త్వము,వాయు తత్త్వమునుకూడ తగిలిన, చేతియందు గాయము తగిలినను యుద్ధమందు జయము కలుగును. సూర్యనాడి ఆకాశతత్త్వమునందుండినప్పుడు, భూమి, అగ్నితత్త్వము తగిలిన, బంటు వెంటనే చనిపోవును. వాని భార్య అన్నం బడును. సూర్యనాడి ఆకాశతత్త్వమునందుండిన తలమీద గాయము తగు లును. తేజస్తత్త్వమునబోవుచున్న, జలతత్త్వమున దంకను, భూతత్త్వమున కడుపు నందును, వాయుతత్త్వమున వీపునందును, గాయము తగులును. పూర్తిగా సంక్రాంతియున్నపుడు ప్రశ్నకాలమున చంద్రస్వర మైనయెడల అప్పుడు సకల కార్యములు సిద్ధించును. సూర్యస్వర మైనయెడల అపాయము కలుగును.

దిశో కృష్ణా పుథో గారా పుథ యో ర్నామ చైకకమ్
ముష్టియుద్ధే జయో యస్య కథయస్వ మమ ప్రభో। 61
ముష్టియుద్ధం ప్రవక్ష్యామి వినా శ స్త్రేణ ముష్టికామ్।
సమాహితా శ్శృణు త్వం హి వయః కాలవివేకతః॥ 62
బాల్యే వయసి పూర్వాహ్నే మధ్యాహ్నే త్వవరో జయేత్
కామవాసీ ప్రవాహే చ గారో జయతి నాన్యథా। 63

అపరాహ్ణే వయః పూర్వే సాయాహ్నే వ్యవశే జయః॥
సోమనాడీ ప్రవాహే చ కృష్ణో జయతి న సర్వదా। 6
పూర్వోత్తరదిశం చంద్రే భానౌ పశ్చిమయామ్యతః॥
పశ్చాత్ కృత్వా ప్రకుర్వీత దూతో యుద్ధం వరాననే॥
పూర్వోత్తరదిశం చంద్రే కర్తవ్యం వామసమ్ముఖే।
సూర్యే పశ్చిమయామ్యే చ పృష్ఠే దక్షిణతో జయః॥
చంద్రస్సమస్తు విజ్ఞేయః సూర్యస్తు విషమో మతః॥
పూర్ణే చ సమ శ్చంద్రో రిక్తకే విషమో రవిః॥
అగ్రముష్టిర్ద్వయే సూర్యే చంద్రే చ తిథవంతరమ్॥ 67

తా. ఇద్దరు నల్లగా నుందురు. ఇద్దరు ఎర్రగా నుందురు. ఇద్దరి కెల్లు ఒకటిగా నున్నవి. ముష్టియుద్ధమందు ఎవరు గెలువగలరు? యుద్ధ యమును నాకు చెప్పుము ప్రభూ! అని పార్వతి శివుని యడుగగా శివుడిట్లు చెప్పెను. పార్వతీ! ముష్టియుద్ధ విధానమును చెప్పెదను వినుము. శస్త్ర రహితమైన ముష్టియుద్ధమున విజయమున్ చేతను, స్వరకాల విశేషములవలన జయాపజయములు తెలియగలవు. వయస్సు ఎక్కువగలవారు పూర్వా[illegible]మందును, వయస్సు తక్కువగలవారు, మధ్యాహ్నమునందును, సూర్యస్వ రమందు యొక్క బాయగలవారును, సూర్యవిజయమున చిన్న వయసుగల వారు, వార్ధక్యమున రోజువరును, చంద్రనాడి యందు నల్లని శరీరము గలవారును, జయమును పొందుదురు. తూర్పు దిక్కున, ఉత్తరదిక్కున చంద్రస్వరమందును, ఎదుట దక్షిణదిక్కునందు సూర్యస్వరమందును మాత్రము విమల యుద్ధము చేయుదురు. చంద్రస్వరమందు తూర్పుదిక్కున, ఉత్తరదిక్కున ఎదురుభాగమందు ఎడుమగాను జయము కలుగును. పడమటదిక్కునందు దక్షిణదిక్కునందు సూర్యనాడియందు దక్షిణమందు వెనుకభాగమున జయము కలుగును. ఈ ఆకారముగా యుద్ధము చేసిన చంద్రుడు సముసైనవారు, సూర్యుడు విషమమైనవారు. చంద్రుడు పూర్ణమందు సముడు, సూర్యుడు రిక్తమందు చేసినవానుండును. సూర్య స్వరమందు రెండు ముష్టిని ఏగించిన వాడు జయమును పొందగలడు.

ఉత్కృతం ఫలదం ధ్యాతం తద్ జ్ఞానాంతర భేదతః॥ 68
వసుంధరా చ చత్వారో బల ఇత్యభిధీయతే।
సలిలం చే ద్ద్వయం జ్ఞేయం జాగర శ్చేతి కీర్తితః॥ 69
హుతాశన శ్చ త్రితయం తిగ ఇత్యభిధీయతే।
వాయు శ్చైక మేవం స్యా త్తథా నందీతి కీర్తితః॥ 70
బలస్యైవ చతుర్భేదాః పృథ్వీతత్త్వ సముద్భవాః।
చత్వారోఽష్టౌ ద్వాదశ చ షోడశ ప్రతిపాదితాః॥ 71
జాగరస్య చతుర్భేదా అప్తత్త్వే చ సముద్భవాః।
ఏవం తిగస్య పరిజ్ఞేయం ద్వేచ ట్షోడశ్చైవహి॥ 72
తిగస్యాపి చతుర్భేదా స్త్రయ స్సప్త తతః పరమ్॥
ఏకాదశ పంచదశ తేజస్తత్త్వ సముద్భవాః। 73
నందిన స్తు చతుర్భేదా ఏకపంచనవం తతః॥
త్రయోదశ తు విజ్ఞేయా వాయుతత్త్వ సముద్భవాః॥ 74

ఇ. ఇత్యుమామహేశ్వర సంవాదే, స్వరచింతామణౌ యుద్ధ ద్యూత ప్రకరణం నామైకోనవింశోఽధ్యాయః।

తా. ఈ విధముగా చంద్రస్వరము, సూర్యస్వరము చూచి ముందు తెలిసికొనగా ముష్టినిబట్టి జూదమాడవలెయును. పృథ్వీతత్త్వమున నాల్గు ఆధారములుగా నున్నవిదు దానిని బల యందురు. జలతత్త్వమున రెండు ఆధారములు. అది జాగర మందురు. తేజస్తత్త్వమున మూడు ఆధారములు. అది తిగ యందురు. వాయుతత్త్వమునకు ఒకటి ఆధారమును దానిని నంది యందురు. బలమునకు ఆధారములు నాల్గురకములు. అవి పృథ్వీతత్త్వమున పుట్టినవి. 4, 8, 12, 16 జాగరము నాల్గురకములు, అభేదములు జల తత్త్వమున పుట్టినవి. 2, 2, 10, 16 తిగకు నాల్గు భేదములు కలవు. అవి

తేజస్తత్త్వమున బుట్టినవి. 3, 7, 11, 15 వంటి యనువని సొమ్ము శ్రేష్ఠము గలిగియున్నవి. వాయుతత్త్వమున బుట్టినవి 1, 5, 9, 13.

ఇతి ఉమామహేశ్వర సంవాదమగు స్వరచింతామణియందు [illegible] ప్రకరణమను పందొమ్మిదవ అధ్యాయము.

వింశోఽధ్యాయః

ఇరువదవ అధ్యాయము

అథాతః సంప్రవక్ష్యామి వృష్టిలక్షణ ముత్తమమ్।
చంద్రాదిస్వరవిచారేణ జ్ఞాయతే తత్త్వవేదిభిః॥ 1
చంద్రే చాస్తి జలం బ్రూయాత్ సూర్యే నాస్తీతి భాషయేత్
సంక్రమే చ స్వరే ప్రశ్నే చాల్పవృష్టిశ్చ జాయతే॥ 2
విలంబం పార్థివే మేఘం జలపూర్ణం మహీతలే।
సద్యోవృష్టిర్జలే జాతే నాస్తి వై హ్యనలే తథా॥ 3
భిద్యతే వాయునా మేఘ స్త్వనావృష్టిర్వ్యోమ్ని జాయతే।
వామనాడ్యా మిమే భేదా దక్షిణే ధాన్యసంభవః॥ 4
చంద్రస్య పూరకే చాల్పా రేచకే బహువృష్టిదా।
సూర్యస్య పూరకే హానిః రేచకే అల్పవృష్టికః॥ 5
ఆర్ద్రాద్యాదిక నక్షత్రే ప్రవిశే ద్భాస్కరస్థితాన్।
తత్కాలే తు భవే చ్చంద్రే స్థితే వృష్టిశ్చ సర్వదా॥ 6
సుప్తే చలితవాహేన తథాప్యేవ జలాగతిః।
స్ఖలితే ధ్వంసమాత్రే చ అగతోఽసౌ నివర్తతే॥ 7
బుధశుక్రోదయే చాస్తి నాస్తి సౌరికుజోదయే।
సస్యవృద్ధి స్సురాధ్యక్షే ద్వితీయం నాస్త్యథైవహి॥ 8

సస్యోత్పత్తిస్తు సోమేన నాశః సూర్యేణ కథ్యతే।
శీతలం వహతే చంద్రో హిమవాతి స్తథా భవేత్॥ 9
బహూని సంతి ధాన్యాని సంపూర్ణా నాడికా భవేత్।
అతిచారే తు తద్ధాన్యం తదా చోరేణ నీయతే॥ 10
జ్వలితం స్ఖలితం తోయ మల్పం ధాన్యం తతో భవేత్।
అథ స్వరే దసాంతత్త్వం స్ఫుటితం వలితం భవేత్॥ 11
ఉపక్షయం భవే ద్ధాన్యం చోరేణ బహు నీయతే।
చంద్రసూర్యవిచారేణ వివేకం జాయతే ఫలమ్॥ 12

వ. ఇత్యుమామహేశ్వర సంవాదే, స్వరచింతామణౌ వర్షా
లక్షణ సస్యోత్పత్తి ప్రకరణం నామ వింశోఽధ్యాయః

తా. ఇప్పుడు వర్షలక్షణమును చెప్పెదను. తత్త్వవేదులగువారు, చంద్ర సూర్య స్వరములవలన దీనిని తెలిసికొనగలరు. చంద్రనాడి యందు చేసినచో వర్షముండును. సంక్రమ మందు ప్రశ్నించిన కొంచెము వర్షముండును, అని చెప్పవలెను. వర్షమును గురించి ప్రశ్నించునపుడు పృథ్వీతత్త్వమైనయెడల ఆలస్యముగా వర్షము పూర్తిగా కురియును. జలతత్త్వమైనయెడల వెంటనే వర్షించును. తేజస్తత్త్వమైనయెడల వర్షము లేదు అని చెప్పవలెను. వాయుతత్త్వమున మేఘములు చెదరిపోవును. ఆకాశతత్త్వమైనయెడల అనావర్షముండును. చంద్రస్వరఫలిత విద్ధింబు. సూర్యనాడియందు దీనికి విపరీతమైన ఫలితముండును. చంద్రనాడి పూరకమందు స్వల్పవర్షమును, రేచకమందు చాలావర్షమును కలుగును. సూర్యనాడి పూరకమందు వర్షములేదు. రేచకమందు స్వల్పవర్షముండును. సూర్యుడున్న నక్షత్రమునుండి, 2వ నక్షత్రములో చంద్రుడున్నప్పుడు చంద్రస్వరమున ప్రశ్న అడిగిన యెడల అప్పుడు వర్షముకురియునని తెలియవలెను. నాడి సుప్తము, చలితములైయున్నయెడల, వర్షము లేదు. స్ఖలితము, ధ్వంసమైనను అయినయెడల వచ్చిన వర్షము పోవును. బుధుడు, శుక్రుడున్నప్పుడు వర్షించును, అంగారకుడు, శని యున్నప్పుడు వర్షముండదు. వర్షకాలమును తెలిసికొనుట కివిధానముగాక చేయుపద్ధతి

లేదు. ఈలాగుననే పంటల విషయములందే తెలియదగును. చంద్రస్వరమువలన పంటలు అభివృద్ధి కలుగును. సూర్య స్వరమువలన నశించును. చంద్రస్వరమున మిక్కిలి చలిగాలి కొట్టును. చంద్ర నాడి పూర్తిగా కొట్టిన అన్ని ధాన్యములు చక్కగా ఫలించును. అతిచారమైన పండి పంటపూర్తిగా దొంగలపాలగును. జలతత్త్వము జ్వలితములేక స్ఫుటితముగా అయినయెడల సుభిక్షముగా సస్యములు పండును. జలతత్త్వము క్రిందకు పడచి, స్ఫుటితము జ్వలితముగానున్న ధాన్యము నశించును. దొంగలు ధాన్యమును దొంగిలింతురు. చంద్రస్వరమువలన సూర్యస్వరమువలన యీ భేదము కలుగును. నాడి సంక్రమించిన ధాన్యమును దొంగలు అపహరింతురు.

ఇతి ఉమామహేశ్వర సంవాదమను స్వరచింతామణియందు ధాన్యలక్షణము, సస్యోత్పత్తి అను విరువదవ ప్రకరణము.

ఏకవింశోఽధ్యాయః

ఇరువదియొకటవ అధ్యాయము

అర్ఘవృద్ధి ర్భవే చ్ఛోన్యే సూర్యే హాని స్తు జాయతే।
ఉభయనాడీ ప్రవాహేన చోరై రానీయతే ధనమ్॥ 1
సమే చ జ్ఞాయతే చైవ ఫలం స్ఫుటిత మేవ హి।
స్ఫుటితేవాపి తచ్చైవ జ్వలితే చ గతం భవేత్॥ 2
సుప్తే స్వరూప మాయాతి నాశనం జ్వలితే భవేత్।
నాడీచాతుర్యంతి ముప్తా చే దగ్ని దాహో భవే ద్ధ్రువమ్।
వామే తనా యదా సూర్యే చార్ఘహాని స్తు జాయతే।
గుణా చ ద్విగుణం ప్రోక్తం త్రిగుణం చ తదా భవేత్।
గవాశ్వమహిషాదీనాం వస్త్రధాన్యాది వస్తునామ్। 6
సర్వేషాం రసధాన్యానాం విక్రయే భానునాడికా॥

తా. చంద్రనాడియందు ప్రశ్నించిన ధర అధికమగును. సూర్యనాడియందు ప్రశ్నించిన ధర తగ్గును. సంక్రమమందు ప్రశ్నించిన ధనమును దొంగలు అపహరింతురు. మరియు స్ఫుటితముగాని జ్వలితముగాని అయినయెడల ధాన్యము పోవును. సుప్తమైనయెడల ధాన్యము నాశనమగును. జ్వలితమై మిక్కిలి వేడిగానున్నయెడల, కాలిపోవును. సూర్యనాడియందు తేజస్తత్త్వముగాని జలతత్త్వముగాని అయినయెడల ధరపెరుగును. చంద్రనాడియందు వాయుతత్త్వమైనయెడల, ధర రెండింతలు మూడింతలు పెరుగును. ఆవులు, గుఱ్ఱములు, బఱ్ఱెలు, వస్త్రములు, ధాన్యములు, మొదలగువానిని, రసధాన్యములను సూర్యనాడియందు విక్రయింపవలెను.

వి. ఇత్యుమామహేశ్వరసంవాదే స్వరచింతామణౌ అర్ఘలక్షణం నామైకవింశోఽధ్యాయః.

ఇతి ఉమామహేశ్వర సంవాదరూపమైన స్వరచింతామణియందు అర్ఘలక్షణమను యిరువదియొకటవ అధ్యాయము

ద్వావింశోఽధ్యాయః

ఇరువదిరెండవ అధ్యాయము

ఇడాఖేటః కృతి శ్చంద్రే వనాఖేట స్తు భాస్కరే।
పూరకే నిర్గమే చైవ తదాఖేటో మనోహరః॥ 1
భానునాడ్యాం పూర్వదిశి కుర్యా దాఖేట ముత్తరే।
వామే చ పశ్చిమే చైవ తథాఖేటం చ దక్షిణే॥ 2
పృథివ్యాం చ ఖురీ దంతీ వారిణే మీనపన్నగాః।
తథా హుతాశనే వ్యాఘ్రాన్ విహంగాదీన్ ప్రభంజనే॥

తా. చంద్రస్వరమున పూరకముతో జలమందు వేటకు పోవలయును. సూర్యస్వరమున రేచకముతో వనమందు వేటకుపోవలయును. సూర్యనాడియందు తూర్పు ఉత్తరదిశలందు వేటాడవలయును. చంద్ర

శాదియందు, పడమర, దక్షిణ దిశలందు వేటాడవలయును. పృథ్వీతత్వమున, ఖురములు, దంతములుగల జంతువులను, జలతత్వమందు పాములు మొదలగువానిని, తేజస్తత్వమున పులులను, వాయుతత్వమున పక్షులు లోనగువానిని వేటాడవలయును.

వ. ఇత్యుమామహేశ్వర సంవాదే. స్వరచింతామణౌ జలాఖేట వనాఖేటలక్షణం నామ ద్వావింశోఽధ్యాయః

తా. ఇది ఉమామహేశ్వర సంవాద రూపమైన స్వరచింతామణియందు జలాఖేట, వనాఖేట లక్షణము నిరువదిరెండవ అధ్యాయము.

త్రయోవింశోఽధ్యాయః

ఇరువదిమూడవ అధ్యాయము

కః కాలః కిం స్వరూపశ్చ, కో దేశః కస్య కా దిశా!
ప్రార్థయిత్వా మహాదేవం దేవీ వచన మబ్రవీత్ ॥ 1
కాలః కృష్ణ స్సపింగాక్షో స కాలో మహిమస్థితః ॥
చంద్రాదిత్య విచారోఽయం కాలఇత్యభిధీయతే ॥ 2
సమస్తం భాను శ్చ జ్ఞానతత్వం చైవ చంద్రమాః ॥
ప్రత్యేకస్వరో యస్య వత్సరాయు స్తస్య జీవితమ్ ॥ 3
అత్యేవ కాలే ప్రహరం చైకం భాను ర్యదా వహేత్ ।
జీవే త్షోడశవర్షాంతం భద్రే దేవి! న సంశయః ॥ 4
యామద్వయం రవిః పూర్ణే కాలే యస్య ప్రవర్తతే ।
చతుర్దశాని స్యు ర్వర్షాణాం జీవితం తస్య వై భవేత్ ॥ 5
చతుష్టయం తు యామస్య యో వై పూర్ణే దివాకరే
తస్య ద్వాదశ వర్షాణి ఆయు రిత్యభిధీయతే ॥ 6

కాలే తు పూర్ణకే యస్య అహో రాత్రం సదాగతిః ।
వహతే దక్షిణో యస్య స జీవే ద్దశవత్సరమ్ ॥ 7
ద్వితీయే త్రిదినే చాపి పింగళాయాం సదాగతిః ।
అష్టవర్షం తదా ప్రోక్తం మదబం జీవితం స్మృతమ్ ॥ 8
చత్వారః పంచ పూర్ణే చ పింగళాయాం గతో మరుత్
చతుర్థే వత్సరే పూర్ణే తృతీయే మృత్యు మావిశేత్ ॥ 9
షష్ఠిం వహతే యస్య పూర్ణే యోగే దివాకరః ॥
చతుర్వింశత్యహోహీనం త్రివర్షం తస్య జీవితమ్ ॥ 10
రవి స్సప్తదినం యస్య పూర్ణయోగే ప్రవర్తతే ।
జీవే దష్టాదశాహాని నవమాసాశ్చ పార్వతి ॥ 11
వాయు రష్టదినం యస్య వహతే దక్షిణే రవేః ।
ద్వివర్షం సప్తమాసం చ షడ్దినాని స జీవతి ॥ 12
నవరాత్రిం దశాహం చ వహతే యస్య భాస్కరః ।
ద్వివర్షం చ చతుర్మాసా స్స జీవే ద్వ్యాత్రిరద్వయమ్ ॥ 13
ఏకాదశదినం వాయుః ప్రవిశే ద్యస్య దక్షిణే ।
చతుర్వింశత్యహోహీనం స జీవే ద్వత్సరద్వయమ్ ॥ 14
యదా వై ద్వాదశాహాని వహతే యస్య దక్షిణే ।
వర్ష మష్టాదశాహాని నవమాసాన్స జీవతి ॥ 15
వాయు స్త్రయోదశాహాని వహతే యస్య దక్షిణః ॥
వర్షం చ షడ్దినాని స్యు స్సప్తమాసాశ్చ జీవితే ॥ 16
వాయు శ్చతుర్దశాహాని పూర్ణయోగే యదా రవిః ।
చతుర్మాసాధికే వర్షే గచ్ఛే ద్వై యమమందిరమ్ ॥ 17
షష్ఠో యదా వహేత్పూర్ణే యోగే చైవ దినాధిపః ।
దినాధికే వత్సరాంతే నరో యాతి యమాలయమ్ ॥ 18

పవనో దక్షిణే మార్గే యస్య షోడశవాసరాః।
దినద్వాదశహీనే తు వత్సరాంతే మృతిర్భవేత్। 19
యస్య సప్తదశాహాని పింగళాయాం సమీరణః।
ఏకాదశసు మాసేషు షడ్దినేషు క్షయో భవేత్। 20
అష్టాదశదినం యస్య వహతే దక్షిణానిలః
స ద్వాదశదినన్యూన దశమాసాంశ్చ జీవతి॥ 21
ఏకోనవింశతిదినం వహతే పింగళా తథా।
ప్రాప్నోతి చాష్టమే మాసే నిశ్చితం మరణం నరః॥ 22
యస్య వింశత్యహోరాత్రం వహతే దక్షిణానిలః।
పౌషకాలం సమారభ్య షాణ్మాసం తస్య జీవితమ్॥ 23
ఏకవింశత్యహోరాత్రం వహతే యస్య భాస్కరః।
ఊనషడ్దినమాసాన్సా స్నహి జీవంతి మానవాః॥ 24
ద్వావింశతిదినం యస్య దక్షిణప్రభవోఽనిలః।
దినద్వాదశసంయుక్తం పంచమాసం చ జీవతి 25
త్రయోవింశతిరాత్రాణి వహతే పింగళా యది।
పౌషకాలంసమారభ్య పక్షాంతే మరణం ధ్రువమ్॥ 26
చతుర్వింశతిరాత్రాణి వహతే యస్య పింగళా।
దశాహం జీవితం తస్య భవేద్వా పౌషయోగతః॥ 27
త్రింశద్దినాని వహతే పౌషయోగే నిరంతరమ్।
పింగళా యస్య తస్యాయు రష్టపంచ చ రాత్రయః॥ 28
ద్వాత్రింశద్దివసా యస్య త్రయస్త్రింశద్దినాని చ।
సూర్యో వహతి తస్యాయు స్త్రిదినం ద్విదినం భవేత్।
ఏవం క్రమేణ చంద్రో వా యదా ప్రవర్తతే తదా। 30
రాత్రిస్త్ర భయం రోగ శోకహానిశ్చ భయతే॥

[31]

తా. పార్వతి శివునిగూర్చి యడిగెను. కాలుడెవ్వడు? వాని రూప మెట్లుండును? వాని దేహ మెట్టిది? ఏకర్మకు వ కంగుడు? అంతట శివుడిట్లు చెప్పెను. పార్వతీ! కాలుడు నల్లనిదేహము, పచ్చని కన్నులు, దున్నపోతును వాహనముగాగల యముడు కాడు. చంద్రుడు సూర్యుడు నడచు స్వరగతియే కాలుడందురు. సప్తకమున సూర్యుడును, జన్మనక్షత్రమున చంద్రుడును ఉండినపుడు, ఎవనికి స్వరముండునో వారి జీవిత ప్రమాణమును చెప్పెదను. సప్తకమున సూర్యుడును జన్మనక్షత్రమున చంద్రుడును ఉండినపుడు పౌషకాలమనబడును. అప్పుడు సూర్యస్వర మొకజాము గడచిన పదునారు సంవత్సరములు జీవించును. రెండు జాములుగడచిన 14 సంవత్సరములు జీవించును. నాల్గుజాములు గడచిన 12 సంవత్సరములును, రాత్రింబవళ్ళు గడచిన 10 సంవత్సరములును, రెండుదినములు గడచిన 8 సంవత్సరములును మూడుదినములు నడచిన 6 సంవత్సరములును నాల్గుదినములు గడచిన 4 సంవత్సరములును అయిదు దినములు నడచిన మూడు సంవత్సరములును ఆరుదినములు గడచిన 3 సంవత్సరములకు 24 దినములు తక్కువగా జీవించును. ఏడు రోజులు నడిచిన 9 నెలల 18 దినములకు చనిపోవును. ఎనిమిదిరోజులు నడచిన 2 సంవత్సరముల 7 మాసముల 6 దినములు జీవించును. తొమ్మిది రోజులు నడచిన 2 సంవత్సరముల 4 నెలలును, పది దినములు నడచిన 2 సంవత్సరములును జీవించును. పదునొకండు దినములుండిన 24 రోజులు తక్కువగా 2 సంవత్సరములును, పన్నెండు దినములకు 1 సంవత్సరము 9 నెలలు 18 రోజులు జీవించును. పదమూడు రోజులకు 1 సంవత్సరము 7 మాసముల 6 దినములు జీవించును. పదునాల్గుదినములకు 1 సంవత్సరము 4 నెలలకు పిమ్మట మరణించును. పదునేను దినములు గడచిన 1 సంవత్సరము 1 రోజు జీవించును. పదునారు రోజులు గడచిన 12 రోజులు తక్కువగా ఒక సంవత్సరము జీవించును. పదునేడు దినములు గడచిన 10 నెలల 6 రోజులకు మరణము నిశ్చయము. పదునెనిమిది దినములు గడచిన 12 రోజులు తక్కువగా 10 నెలలు జీవించును. పందొమ్మిదిరోజులు నడచిన 8 నెలలు జీవించును. ఇరువది రోజులు నడిచిన 6 నెలలు జీవించును. ఇరువదియొక్క దినము గడచిన 6 రోజులు తక్కువగా 6 నెలలకు చనిపోవును, ఇరువది రెండు దినములు నడచిన 5 నెలల 12 రోజులకు చనిపోవును, ఇరువదిమూడు దినములు గడచిన 15 రోజు

లకు మరణించును. ఇరవైతొమ్మిది రోజులు పాపకాలమున సూర్యస్వ-
మున్నయెడల 10 రోజులు జీవించును. ముప్పది రోజులున్నయెడల 18
రోజులు బ్రతుకును. ముప్పదిరెండు దినములున్న 2 రోజులును, ముప్ప-
మూడు రోజులున్న 3 రోజులును జీవించును. ఈ ప్రకారంగా పాపకా-
మందు చంద్రస్వరమున్నయెడల రాజులవల్ల ఆయుధములవల్ల భయమును,
రోగములవలన బాధ, విచారము, అపాయములు కల్గునని తెలియవలెను.

అథ వక్ష్యే విశేషేణ కాలజ్ఞానం సురేశ్వరి।
సూర్యచంద్రవిచారేణ కాలమానం సునిశ్చయమ్॥ 31
మాసాద్వా వత్సరాద్వా వ పక్షాద్వా వా యథా తథా।
జయకాలం పరీక్షేత వాయుచారవశాద్బుధః॥ 32
చతుర్యామం చ మాసాద్వా వహత్యేవ సురేశ్వరి।
అఖండో భాస్కరో యస్య తస్య మృత్యుర్విశేధ్రువమ్।
చతుర్యామం వహేత్సూర్యో వత్సరాణాం చతుష్టయమ్।
దిన మేకం వహేద్భాను స్త్రీణి వర్షాణి జీవితమ్॥ 34
ద్విదినం వహతే భాను ర్ద్వివర్షం చ స జీవతి।
త్రిదినం వహతే భాను ష్షణ్మాసం జీవితం భవేత్॥ 35
చతుర్దినం వహేద్భాను శ్చతుర్మాసం స జీవతి।
పంచరాత్రం వహేద్భాను స్త్రమాస్యాయుర్వ్యం త్రిమాసకమ్।
దశాహం వహతే భాను ర్మాస మేకం స జీవతి।
చతుర్దశదినం భాను ర్వహే త్పక్షం స జీవతి॥ 37
మాస మేకం యదా యాతి పింగళాయాం ప్రభంజనః।
దిన మేకం విజానీయా త్తతో యాతి యమాలయమ్॥
అతిచారగతే చంద్రే దినాని పంచసంఖ్యయా। 39
తిష్ఠా జీవతి వర్షేణ వ్యాధిరూపేణ జాయతే॥

వహే త్తహస్నం పంచదశ వర్షాన్నాసా రోగసంభవః।
అథ వింశదహోరాత్రం రూపేన వ్యాధిపీడనమ్॥ 40
అథ వింశదహోరాత్రం రూపేన వ్యాధిపీడనమ్॥

తా. నెలమొదట సూర్యస్వరము నాల్గుజాములు అఖండమైయుండి-
తే వానికి చావు తప్పదు. నాల్గు జాములును అతిచారమైన 4 సంవత్సర-
ములు జీవించును. ఒకరోజు నడిచిన 3 సంవత్సరములు, రెండు రోజులు
నడిచిన 2 సంవత్సరములు మూడురోజులుగ నడిచిన 6 నెలలు జీవించును.
నాల్గురోజులు గడచిన 4 నెలలు, అయిదు రోజులు గడచిన 3 నెలలు పది
రోజులు గడచిన ఒకనెల, పదునాల్గు రోజులు గడచిన 15 రోజులు, ఒక
నెల గడచిన 1 రోజు జీవించును. చంద్రస్వరము అతిచారముగా అయిదు
రోజులు గడచిన 1 సంవత్సరము రోగియై జీవించును. పదునైదు రోజులు
చంద్రస్వరము విడువకయున్నయెడల 6 నెలలును, ఇరువదిదినములున్న
1 నెలవరకును రోగబాధ యుండును.

వహే దేకదినం చంద్ర స్సద్విసే మరణం భవేత్।
ఏవం విజ్ఞాయ మేధావీ కాలం జయతి లీలయా॥ 41
ఏవం రవి శ్చ చంద్ర శ్చ భవేతా మతిచారిగా।
అర్ధే భాస్కరే మృత్యు శ్చంద్రే స్యా ద్వ్యాధిపీడితః॥
ఆగతం తు యథాకాలం విఘ్నరూపేణ భామిని।
తచ్ఛాంతి రామధర్మాసై ర్జపహోమ సురార్చనైః॥ 43
అథాత స్సంప్రవక్ష్యామి జాగ్రతోఽనిష్టదర్శనమ్।
జిహ్వాకృష్ణా భవే ద్యస్య ముఖం చ కుంకుమారుణమ్।
ఈదృశం లక్షణం యస్య తస్య మృత్యుర్న సంశయః॥
యాతే వృక్షస్య శాఖాయాం స్ఫులింగా వహ్నిసంభవాః।
ప్రభాంతి యస్మి న్నాశాసైస్స మానవో మ్రియతే ధ్రువమ్।
యస్య రేతో మలం మూత్రం కఫయుక్తం ఫలం తు వా
నిహైరాదా భవే ద్యస్య అబ్దం తస్యాయు రిష్యతే। 45

యస్య నై భుక్తమాత్రస్య హృదయే వర్ధతే క్షుధా।
జానీయా త్స్వర్గాంతే చ స గతాయు ర్న సంశయః॥ 47

తా. ఒక రోజంతా విడువక చంద్రస్వరమున్న యెడల అకాలముగ రోగి మరణించును. ఈక్రమమంతా తెలిసికొని బుద్ధిమంతుడు తనకాలమును జయించును. ఈరీతిగా సూర్యుడు, చంద్రుడు అతిచారులైన యెడల సూర్యునివలన చావును, చంద్రునివలన రోగబాధయును కల్గును. పార్వతీ! ఇట్లు విఘ్నమును కలిగించుకాలమును ఔషధసేవ, దానము, జపములు హోమములు దేవపూజలోనగువానిచే జయింపవలెను. ఈ మృత్యువు జరుగదు. ఇక మరణపు గుర్తులను చెప్పెదను. నాలుక నల్లగాను, ముఖము కుంకుమవలె యెర్రగాను, వున్నయెడల ఒక సంవత్సరములోపల మరణించును. చెట్టునకు మొదటను, కొమ్మలయందును, నిప్పుకెరుసులు రాలుచున్నట్లు కనుపించిన, అతడు 6 నెలలు మాత్రమే జీవించును. రేతస్సు, మలము, మూత్రము, శ్లేష్మముతో గూడిన మలము, స్వాభావికముగానుండక విపరీతముగానున్నను, అన్నము తినినవెంటనే కడుపు ఆకలి కల్గినను, అతడొక సంవత్సరములోగా మరణించుటకు సందేహము లేదు అని తెలియవలెను.

ఇంద్రనీలనిభం వ్యోమ్ని నాగబృందం యదీక్షతే।
ఇతి స్తతః ప్రసరణం షాణ్మాసం న తు జీవతి॥ 48
సదా చోత్తరపూర్ణ స్తు వారిచ్ఛా చ దివానిశమ్।
ప్రత్యేకేత శ్చేతః పంచ మాసా సే తు న జీవతి॥
నేత్రే నీలాదివర్ణస్య కట్వామ్లలవణస్య చ।
అకస్మా ద్విపర్యాభావం మాసేన హి మృత్యుభాక్॥ 50
నిజాస్య ప్రతిబింబం హి నీరదాంబుషు దర్పణే।
ఉత్తమాంగం యో న పశ్యే త్తన్మాసేన వినశ్యతి॥ 51
ప్రలాపేన వినిర్ముక్తః క్రుద్ధభాషీ నిరుద్యమః।
మాసేన స న సందేహః స్వగచ్ఛేత యమాలయమ్॥ 52

సప్తర్షే వా నిధువనే ధ్యానాంతే క్షోభితే స్వనః।
నిశ్చితం పంచమే మాసి ధర్మరాజాతిథి ర్భవేత్॥ 53
కాకవిష్ఠానదో యస్య పాంసువర్ణ సమో మలః।
స్వచ్ఛాయా సర్వథా పశ్యే త్స న జీవతి పంచమాన్॥

తా. ఆకాశమున ఇంద్రనీలములలో సమానమగు పాములు వరుసగా తిరుగుచున్నట్లు కనుపడిన 6 నెలలు జీవించును. సదా పొట్ట నిండియుండుటయు, రాత్రింబగళ్లు నీళ్ళు త్రాగవలెనను కోరిక కల్గియున్నను 4 లేక 5 లేక 6 నెలలు జీవించును. నలుపు మొదలగు రంగులను, కారము, పులుపు, ఉప్పుగల వస్తువులను ఆకస్మాత్తుగా విపరీతభావముతో చూచిన, వానికి 6 నెలల లోపల మరణము కలుగును. తన ముఖము యొక్క ప్రతిబింబము లేక దేహమును నానీటియందును, అద్దమునందును చూడజాలక పోయినయెడల 6 నెలలలో మరణించును. శక్తి లేకుండ నుండుటయు, కోపములో సదా మాట్లాడుటయు, కార్యముల యందును శక్తి, ప్రయత్నించుట లేకుండుటయు, సంభవించిన, 6 నెలలకు మరణించును. సంపదకలిగినప్పుడు చీకటిలో స్త్రీతో రమించుట యందాసక్తి … యెడల 5 నెలలలో మరణించును. మలము కాకి విష్టవలెను, ధూళి రంగు రీతిగాను కనుపించినయెడలను, తన నీడ వేరురీతిగా కనుపించినను 5 నెలలలో మరణించును.

అసత్రాం విద్యుతం దృష్ట్వా దక్షిణాం దిశ మాస్థితామ్।
త్రైకోపి ధనుర్వాపి జీవితం చ త్రిమాసికమ్॥ 55
వర్ణహీనశ్చ కామేన స్వాదు నైవ తథైవ చ।
రహితశ్చ త్రిధి ర్మాసై స్స గచ్ఛే ద్యమశాసనమ్॥ 56
స్థూలాంకృశం కృశస్థూలం లిదా మాస్యనువర్తతే।
ఘృతే తైలే దర్పణే చ తోయే వా వారీం తమామ్॥ 57
యః పశ్యే దశిరస్కంధ మాపా దూర్ధ్వం న జీవతి।
అశక్తిః పాండువర్ణశ్చ బహునిశ్వాససంయుగః॥ 58

మలం చ పతతే నిత్యం మాస మేకం స జీవతి।
శక్రాయుధం చార్ధరాత్రే దివా గ్రహణం తథా।
దృష్టమాత్రేణ సంక్షీణ మాయుర్జీవిత మాత్మవిత్।
నాసికా వక్రతా మేతి కర్ణయోరపి చోన్నతిః। 60
నేత్రే వామ్యం స్రవే ద్యస్య తథా శవం సమున్నతిః।
అరక్తమేతి వక్త్రంచ జిహ్వా భ్రాష్యాయతే యదా। 61
తదా ప్రాజ్ఞో విజానీయా న్మృత్యుం మాసిక మాప్ను
యాత్।
దీపనిర్వాణగంధంచ సుహృద్వాక్య మరుంధతీమ్। 62
న జిఘ్రంతి న శృణ్వంతి న పశ్యంతి గతాయుషః।
సూర్యోదయే దివా యస్య క్రోశ న్నాయాతి సమ్ముఖమ్।
విపరీతం పురీషం వా సద్యో మృత్యుం స గచ్ఛతి। 63

మేఘములేకుండా మెఱపున, దక్షిణదిక్కున ఇంద్రధనుస్సును కనుపించిన యెడల మాసములు మాత్రము జీవించును. శరీరమున కాంతి లేకుండినను కామము లేకుండ నుండినను, రుచి తెలియక యుండినను, ౩ నెలలో మరణించును. శరీరము అకస్మాత్తుగా లావుగానైనను, సన్నగిల్లినను, ఒకనెలలోపల మరణించును. నెయ్యి, నూనె, అద్దము, నీళ్ళు, వీనియందు తన శరీరము జోతి శరీరమువలె కనుపించినను, శిరస్సు లేకుండ కనుపించినను, ఒక నెలకు మించి జీవింపడు. అకస్మాత్తుగ శరీరమందు శక్తి లేకుండుట, పాండువర్ణము కలిగియుండుట వికృతి ఒగర్పు వచ్చుట, మల విసర్జనము చేయుట, కలిగినయెడల ఒకనెల మాత్రమే జీవించును. అర్ధరాత్రియందు ఇంద్రధనుస్సును, పగలు చంద్రగ్రహణమును, చూచిన యెడల, ఆయుర్దాయము క్షీణించును. ముక్కు వంకరై చెవులు పొడవై కన్నులయందు నీరు స్రవించుచు కన్ను లెఱ్ఱుచు, ముఖము మెఱ్ఱగానున్న నాలుక నల్లబడియున్నను ఒకనెలలో చనిపోవును. దీపమారి పోయినప్పుడు వాసన తెలియక పోయినను, స్నేహితుల వాక్యములు విన నిచ్చ లేకుండినను, అరుంధతీ నక్షత్రము కనుపించ

కున్నను, వాసనలు తెలియకున్నను, వినుటకు శబ్దము గ్రహింప లేకున్నను, ఆయుర్దాయము క్షీణించును. సూర్యుడుదయించునప్పుడు నక్కలు అరచుచు యెదురుగా పరుగులెత్తుచు వచ్చినను, మలము అధికముగా విసర్జించినను, వెంటనే మరణము సంభవించును.

స. ఇత్యుమామహేశ్వరసంవాదే స్వరచింతామణౌ ఆయుః
ప్రమాణ ప్రకరణం నామ త్రయోవింశోఽధ్యాయః

తా. ఇది శ్రీ ఉమామహేశ్వర సంవాద రూపకమైన ఆయుర్దాయ ప్రమాణ ప్రకరణమను యిరువది మూడవ అధ్యాయము.

చతుర్వింశోఽధ్యాయః

ఇరువదినాల్గవ అధ్యాయము

అథాతి సంప్రవక్ష్యామి స్వప్నాధ్యాయ మనుత్తమమ్।
సర్వేంద్రియాణ్యుపరతౌ మనో హ్యుపరతం యదా। 1
విషయేభ్య స్తదా స్వప్నం నానారూపం ప్రపశ్యతి।
స స్వప్నో ద్వివిధః ప్రోక్త ఇష్టా నిష్టఫల స్తథా। 2
నదీ సముద్రతరణ మాకాశగమనం తథా।
భాస్కరోదయనం చైవ ప్రజ్వలంతం హుతాశనమ్। 3
గ్రహ నక్షత్ర తారాణాం చంద్రమండల దర్శనమ్।
హర్మ్యస్యారోహణంచైవ ప్రాసాదశిఖరేఽపివా। 4
ఏవమాదీని సందృష్ట్వా నర స్సిద్ధి మవాప్నుయాత్।
స్వప్నే తు మదిరాపానం వచామాంసస్య భక్షణమ్। 5
క్రిమి విష్ఠానులేపం చ రుధిరేణాభిషేచనమ్।
భోజనం దధిభక్తస్య శ్వేతవస్త్రానులేపనమ్। 6

రత్నాన్యాభరణాదీని స్వప్నే దృష్ట్వా ప్రసిధ్యతి।
దేవ విప్ర ద్విజ చ్ఛత్ర తురగ పంకజ పార్థివాన్। 7
శుక్ల పుష్పాంబరధరాం ప్రశస్తాభరణాంగనామ్।
వృషభం పర్వతం క్షీరం ఫలివృక్షాధిరోహణమ్। 8
దర్పణామిషమాల్యాప్తి స్తరణం చ మహాంభసామ్।
దృష్ట్వా స్వప్నే ఽర్థలాభస్స్యాద్వ్యాధిముక్తిశ్చ జాయతే।
యస్తు పశ్యతి వై స్వప్నే రాజానం కుంజరం హయమ్।
సువర్ణం వృషభం గాం చ కుటుంబం తస్య వర్ధతే। 10

తా. పార్వతీ! స్వప్న ఫలములను చెప్పెదను. సమస్త ఇంద్రియములను తమ వ్యాపారములను నడుపక మనస్సుకూడా తన స్థితిని చాలించి నిద్రావస్థను చెందునో అప్పుడు జీవుడు వస్తురూపముగా అనేకవిధములైన స్వప్నములను కనుచున్నాడు. అవి రెండు విధములు. ఇష్టఫలము, అనిష్టఫలము. నదులను, సముద్రములను దాటుట, ఆకాశమున పోవుట, సూర్యుడు ఉదయించుట, మంటలోనున్నవిశ్వ నవగ్రహములు, నక్షత్రములు, చంద్రమండలము, లోనగునవి చూచుట, మేడలు, రాజభవనములు, దేవాలయములు మొదలగునవి ఎక్కుట యీ మొదలైనవి కలలో కని మేల్కొనిన కార్యసిద్ధి యగును. కల్లు త్రాగుట, కసు, మాంసము తినుట, పురుగులు, పురీషము శరీరమునపూసికొనుట, రక్తముతో స్నానమాడుట, పెరుగుతో కలిపిన అన్నమును తినుట, తెల్లని గంధము పూసికొనుట, తెల్లనివస్త్రములు ధరించుట, రత్నములు అలంకారములు ధరించుట యీ మొదలగునవి స్వప్నమందు కనిన, కార్యసిద్ధి యగును. రాజులు, బ్రాహ్మణులు, ద్విజులు, గోవులు, పాట్లు, విద్యలు, రాజులు, తెల్లని పుష్పములు, వస్త్రములు, మంచి యలంకారములను ధరించినవారిని, ఎద్దు, కొండ, పాలు, ఫలములతోనున్న చెట్టును ఎక్కుట, అద్దము, మాంసము, పుష్పములదండలు, వానిని ధరించుట, పెద్దయేరు, నదులు, సముద్రమును దాటుట, యీ మొదలైనవి స్వప్నమందు చూచిన, ధనలాభమును, రోగనివృత్తియు సిద్ధించును. స్వప్నమందు రాజు, ఏనుగు, గుఱ్ఱము, బంగారము, ఎద్దు, ఆవు, యీ మొదలైనవి చూచిన, వారి కుటుంబము వృద్ధి యగును.

ఆరోహణం గోవృషకుంజరాణాం ప్రాసాదశైలాగ్రవనస్పతీనాం
విష్ఠానులేపో రుదితం మృతం చ స్వప్నేష్వగమ్యాగమనం చ ధన్యం।
క్షీరిణం ఫలితం వృక్షమేకాకీ యః ప్రరోహతి।
తత్రస్థస్స విబుధ్యేత ధనం శీఘ్రమవాప్నుయాత్। 12
యస్య శ్వేతేన సర్పేణ దశ్యతే దక్షిణః కరః।
సహస్రలాభస్తస్య స్యాదపూర్ణే దశమే దినే। 13
శుకో వృశ్చికో వాపి జలే గ్రసతి యం నరమ్।
విజయం చార్థసిద్ధిం చ పుత్రం తస్య వినిర్దిశేత్। 14
ప్రాసాదం శైలమారుహ్య సముద్రం తరతే నరః।
అపి దాసకులే జాతో రాజా భవతి వై ధ్రువమ్। 15
యస్తు మధ్యే తటాకస్య భుంక్తే చ ఘృతపాయసమ్।
అభాండే పుష్కరే పత్రే తం విద్యాత్పృథివీపతిమ్। 16
బలాకాం కుక్కుటీం క్రౌంచీం దృష్ట్వా యః ప్రతిబుధ్యతి
కులజాం లభతే అన్యాం భార్యాం చ ప్రియవాదినీమ్। 17
నిగడైర్బధ్యతే యస్తు బాహుపాశేన వా పునః।
పుత్రో వా జాయతే తస్య ధనం శీఘ్రమవాప్నుయాత్।
ఆసనే శయనే యానే శరీరే వాహనే గృహే।
జ్వలమానే విబుధ్యేత తస్య శ్రీస్సర్వతోముఖీ। 19
ఆదిత్యమండలం స్వప్నే చంద్రం వా యది పశ్యతి।
వ్యాధితో ముచ్యతే రోగాదరోగీ శ్రియమాప్నుయాత్
రుధిరం పిబతి స్వప్నే సురాం వాపి తథా నరః।
బ్రాహ్మణో లభతే విద్యామితరో లభతే ధనమ్। 21

శుక్లాంబరధరా నారీ శుక్లగంధానులేపనా।
ఉపగూహతి యం స్వప్నే శ్రియం తస్య వినిర్దిశేత్॥ 22

తా. ఆవు, ఎద్దు, ఏనుగు, దేవతాగృహములు, రాజభవనములు కొండశిఖరములు, చెట్లు యివి మొదలైనవి ఎక్కుట, పాలమును భుజించుట, ఏడ్చుట, చచ్చుట, దరువు పాపులులేని స్త్రీలను పొందుట, కలలో కనుపించిన మేలు చేకూరును. పాలుగల, పండ్లతోనున్న చెట్టును ఒక్కటే యెక్కినట్లు కలగని యచ్చటనే మేల్కొనిన, వెంటనే వానికి ధనలాభము కలుగును. తెల్లనిపాము కుడిచేయి కఱచిన 10 దినములలో వేలాది లాభము కలుగును. పాముగాని తేలుగాని పీటియందు కఱచిన జయము ధనలాభము, పుత్రప్రాప్తి కలుగును. దేవతాలయము రాజభవనము కొండలు యివి మొదలైనవి ఎక్కి సముద్రమును దాటినట్లు కలగనిన యెంతటి నీచుడైనను రాజగుట నిశ్చయము. చెరువుకు నడుమగా చేయి లేక పరమాన్నము తామరాకునందు భుజించినట్లు కలగనినవాడు రాజగును. తెల్లగొంగ, ఆవుకోడె ఆవుగొంగ వీనిని చూచిన మేల్కొనగాంచిన స్వాతియందు ప్రియభాషిణియగు చక్కని భార్యను పొందగలుగును. గొలుసులతో కట్టుబడి చేతులు శత్రువుచే బంధింపబడినట్లు కలగనిన కుమారుడు పుట్టును. లేదా వెంటనే ధనమైనను లభించును. తనయొక్క ఆసనము శయ్య వాహనము దేహము ఇల్లు యివి మండుచుండగా స్వప్నమున మెలకువగాంచిన వానికి మిక్కిలి గొప్పదైన సంపద కలుగును. చంద్రమండలముగాని సూర్యమండలముగాని స్వప్నమందు చూచిన రోగముగలవాడు రోగమునుండి ముక్తుడగును. రోగములేనివాడు సిరి సంపదలు పొందును. కలలో పుస్తకముగాని కల్లుగాని వ్రాసిన ఆతడు గొప్ప విద్వాంసుడు కాగలడు. లుకొర తెల్లనైన ధనమును పొందును.

పాదుకోపానహౌ ఛత్రం లబ్ధ్వా యః ప్రతిబుధ్యతే। 23
అసిం వా విమలం తీక్ష్ణం సాధ్వన్నం తస్య నిర్దిశేత్॥
రథం గోవృషసంయుక్తం మేకాకీ యః ప్రరోహతి।
తత్ర స్థస్సు విబుధ్యేత ధనం శీఘ్రమవాప్నుయాత్॥ 24

దధిలాభే భవేదర్థో ఘృతలాభే ధ్రువం యశః।
ఘృతభక్షే ధ్రువం క్లేశో యశస్తు దధిభక్షణే॥ 25
అగ్నినా వేష్టితో యో వై నగరేఽపి గృహేఽపి వా।
గృహే మాండలికో రాజా నగరే పార్థివో భవేత్॥ 26
మానుషాణి చ మాంసాని స్వప్నాంతే యస్తు పశ్యతి।
